# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - ఆదివారం 8 ఫిబ్రవరి 2026 ‖ సంపుటి: 10 ‖ సంచిక: 35 ‖ పేజీలు:12 ‖ వెల రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


## పగలే దర్శనమీయనున్న తోకచుక్క



2

## సురక్ష ఆన్‌లైన్ డైలీ @ 100



2



బీజేపీకి ఓటేస్తే

# మోడీ వచ్చి సమస్యలు పరిష్కరిస్తడా?

## పెండ్లి పెద్దను చూసి పిల్లనియ్యం కదా!

### కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు

### బీఆర్ఎస్‌కు ఓట్లే తప్ప.. ప్రజల సమస్యలు పట్టవు

పాలమూరు ప్రాజెక్టు కదతమని.. భూ సేకరణ కూడా చేయలే

పరిగి, చేవెళ్లకు గోదావరి, తాండూరుకు కాగ్నా నది నీళ్లిస్తం

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఓటెయ్యాలె

పరిగి ప్రజాపాలన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (మనం బ్యూరో): మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాని మోడీని చూసి ఓట్లేయమని బీజేపీ నేతలు అంటున్నరు...బీజేపీకి ఓటేస్తే ఢిల్లీ నుంచి మోడీ వచ్చి ఇక్కడి సమస్యలు తీరుస్తడా ? అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎక్కడైనా పెళ్లి పెద్దను చూసి పిల్లను ఇస్తామా అనీ, మోడీని చూసి ఓటేస్తే ఇక్కడి బోడీలు పని చేయరని బీజేపీ నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. శనివారం ప్రజా పాలన-ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా పరిగి

...మిగతా 2లో

## తెలుగునాట సరికొత్త
# సాంకేతిక విప్లవం

అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు శ్రీకారం

దేశ సాంకేతిక రంగాన్ని కీలక మలుపు తిప్పనున్న ప్రాజెక్టు ఇది



అమరావతి, ఫిబ్రవరి 7: దేశ సాంకేతిక రంగాన్ని మలుపు తిప్పే 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శనివారం పునాదిరాయి పడింది. దీని ద్వారా దేశంలో క్వాంటమ్ విప్లవానికి నాయకత్వం వహించే అవకాశం ఏపీకి దక్కుతుంది. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెం గ్రామంలో 'క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. భారతదేశపు మొదటి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్ను అమరావతికి తీసుకురావడానికి ఐబీఎం, టీసీఎస్, ఎల్అండ్ టీ సంస్థలు కీలకంగా వ్యవహరిస్తున్నాయి. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సర్స్, కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్కేర్, ఫైనాన్స్ లాంటి కీలక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధికి ఇక్కడ చోటు దక్కనుంది. క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుతో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, గ్లోబల్ టెక్నాలజీ సంస్థల పెట్టుబడులు, స్టార్టప్ ఎకో సిస్టం విస్తరణ, లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఆగస్టు నాటికి క్వాంటమ్ వ్యాలీ

...మిగతా 2లో

## భారత సంతతి ఉన్న రెండో అతిపెద్ద దేశం మలేషియా

ప్రధాని నరేంద్ర మోడీ

## ఇది గ్రేట్ న్యూస్.. ట్రంప్‌నకు థాంక్స్



9

## 51 మంది మావోయిస్టుల లొంగుబాటు

వీరిపై రూ.1.61 కోట్ల రివార్డు

రాష్ట్రపతి జగదల్‌పూర్ విచ్చేసిన రోజునే ఈ లొంగుబాటు జరగడం విశేషం



2

# ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం







తొలి అంతస్థులో అంటుకున్న మంటలు

ల్యాబ్‌లో 50 కంప్యూటర్లు దగ్ధం

కాలి బూడిదైన సీజ్డ్ ప్రాపర్టీ

కీలక కేసుల డిజిటల్ సాక్ష్యాలు అగ్నికి ఆహుతి

5 ఫైర్ ఇంజన్లతో మంటలు అదుపులోకి

షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం: డీసీపీ శిల్పవల్లి

ఘటనపై నాంపల్లి పీఎస్‌లో కేసు నమోదు

ప్రమాదంపై కుట్ర కోణంలోనూ దర్యాప్తు

హైదరాబాద్,ఫిబ్రవరి 7(మనం,ప్రత్యేక ప్రతినిధి): హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో సంభవించిన అగ్నిప్రమాదం రాజకీయంగా సంచలనం రేపుతోంది. ఈక్రమంలో శనివారం ఉదయం 10 గంటల సమయంలో ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ భవనంలోని మొదటి అంతస్తులోని కంప్యూటర్ ల్యాబ్‌లో మంటలు చెలరేగాయి. అనంతరం

...మిగతా 2లో

## షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం

ఫైర్ డీజీ విక్రమ్ సింగ్ వెల్లడి



2

## బీఆర్ఎస్‌ను నిరుద్యోగులే..
# ఓడించారు

బీఆర్ఎస్‌కు ఓటేయొద్దని ప్రచారం చేశారు

గులాబీని ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించారు

కవిత సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,ఫిబ్రవరి 7(మనం,ప్రత్యేక ప్రతినిధి): రాష్ట్రంలో ఏ పార్టీనైనా ఓడించే శక్తి, యువత, నిరుద్యోగులకు ఉంటుందని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలోనే కల్వకుంట్ల కవిత శనివారం ఎక్స్ వేదికగా ఒక వీడియో విడుదల చేశారు. బీఆర్ఎస్ హయంలో నిరుద్యోగులను నిండా ముంచిందని, దీంతో కాంగ్రెస్ వస్తే న్యాయం జరుగుతదని బీఆర్ఎస్‌ను ఓడించారని వివరించారు. ముఖ్యంగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో యువత

...మిగతా 2లో

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ పిలుపు



3

## హెచ్‌పీఎం ఆయుధాన్ని రూపొందించిన చైనా

ఇది ఆకాశంలోని శాటిలైట్లను సైతం మాడ్చి మసి చేసేస్తుంది

వెల్లడించిన సౌత్ చైనా మార్నింగ్ మీడియా



బీజింగ్, ఫిబ్రవరి 7: ఆయుధాలు తయారు చేయడంలో ఏ దేశం సమర్థత దానిదే. ఈ రేసులో చైనా ముందు వరుసలోనే ఉందని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే అది ఒక

...మిగతా 2లో

## కుదిరిన భారత్-అమెరికా
# మధ్యంతర వాణిజ్య ఒప్పందం

నిన్నటి నుంచే అమలు • మోడీ సర్కారు సాధించిన చారిత్రాత్మక విజయంగా దీన్ని అభివర్ణించిన కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్

ఢిల్లీ, ఫిబ్రవరి 7: భారత్-అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీనికి సంబంధించి ఇరుదేశాలు ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. భారత ఉత్పత్తులపై ఉన్న 50 శాతం సుంకాన్ని 18 శాతానికి తగ్గిస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. ఇరుదేశాలకు ప్రయోజనకరమైన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం ఫ్రేమ్ వర్క్ ఏర్పాటు చేసినట్లు ఆ ఉమ్మడి ప్రకటనలో పేర్కొన్నాయి.



కీలక పాత్ర పోషించిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తాజా మధ్యంతర ఒప్పందాన్ని చారిత్రాత్మక విజయంగా అభివర్ణించారు. ఇది భారతీయ ఎగుమతిదారులకు 30 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ తెరుస్తుందని.. ముఖ్యంగా ఎంఎస్ఎంఈలు, రైతులు, మత్స్యకారులకు ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. ఎగుమతులు పెరగడంతో దేశవ్యాప్తంగా మహిళలు, యువతకు లక్షలాది కొత్త ఉద్యోగావకాశాలు వస్తాయన్నారు. దుస్తులు, తోలు, పాదరక్షలు, ప్లాస్టిక్, రబ్బరు ఉత్పత్తులు, సేంద్రియ రసాయనాలు, గృహాలంకరణ, చేతివృత్తుల ఉత్పత్తులు, ఎంపిక చేసిన యంత్రాలు వంటి కీలక రంగాలకు లాభదాయకమన్నారు. ఇక, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేసేందుకు భారత్ అంగీకరించిందని అమెరికా తెలిపింది. తమ దేశం నుంచి భారీగా ఇంధనం, గ్యాసు దిగుమతి చేసుకునేందుకు

...మిగతా 2లో

భారత వ్యాక్సిన్‌లు అందక పోవడం

## మాపై ఆర్థిక భారాన్ని పెంచింది

పాకిస్తాన్ ఆరోగ్య మంత్రి ముస్తఫా కమాల్ వెల్లడి



ఇస్లామాబాద్, ఫిబ్రవరి 7: అప్పుల కోసం తిప్పలు పడుతున్న పాకిస్తాన్ భారత్ నుంచి అందుబాటు ధరల్లో లభించే వ్యాక్సిన్లు గతేడాది నుంచి లభించడం లేదని, తద్వారా తన దేశ ఆర్థిక వ్యవస్థపై అదనపు భారం పడుతోందని పాక్ ప్రభుత్వం పేర్కొంది. టీకాల దిగుమతుల కోసం ఏటా వందల మిలియన్ డాలర్లు ఖర్చవుతోందని, ఇది ఆర్థిక వ్యవస్థకు భారంగా

...మిగతా 2లో

## కుదిరిన భారత్-అమెరికా మధ్యంతర
# వాణిజ్య ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

అంగీకరించినట్లు వెల్లడించింది. తమ దేశం నుంచి 500 బిలియన్ డాలర్ల విలువైన దిగుమతులకు భారత్ అంగీకరించిందని తెలిపారు.

**వీటిపై ఎలాంటి రాయితీలు లేవు..**

తాజా ఒప్పందంలో భాగంగా మొక్కజొన్న, గోధుమ, బియ్యం, సోయా, సుగంధ ద్రవ్యాలు, ధాన్యాలు, నూనెగింజలు, పౌల్ట్రీ, పాలు, జున్ను, ఇథనాల్, పొగాకుతో పాటు కొన్నిరకాల కూరగాయలు, మాంసం వంటి వ్యవసాయ, పాల ఉత్పత్తులపై సుంకాల విషయంలో అమెరికాకు ఎలాంటి రాయితీలు ఇవ్వలేదని గోయల్ తెలిపారు. అన్ని వాణిజ్య చర్చల్లో రైతుల ప్రయోజనాలకే తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు.

**అదనపు సుంకాల తొలగింపు**

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో గతేడాది భారత వస్తువులపై 25 శాతం అదనపు సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. తాజా ఒప్పందం నేపథ్యంలో వాటిని తొలగిస్తున్నట్లు యూఎస్ పేర్కొంది. ఈమేరకు ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారని శ్వేత సౌధం పేర్కొంది. ఇది ఫిబ్రవరి 7 నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే రానున్న 10 ఏళ్లలో రక్షణ సహకారం విస్తరించుకునేందుకు ఇరుదేశాలు ఓ ఫ్రేమ్ వర్క్ కు కట్టుబడి ఉన్నట్లు ఆ సంయుక్త ప్రకటన తెలియజేసింది.

# మోడీ వచ్చి సమస్యలు పరిష్కరిస్తడా?

(మొదటి పేజీ తరువాయి)

మండలం నారాయణపూర్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నాయని విమర్శించారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఏనాడూ ప్రజల సమస్యలు పరిష్కరించలేదన్నారు. నిజంగా కేసీఆర్ ప్రజల పక్షాన పని చేసి ఉంటే ఇవాళ ఓట్లు అడుక్కునే పరిస్థితి వచ్చి ఉండేది కాదన్నారు. బీఆర్ఎస్‌కు ఎప్పుడూ ఓట్లే కావాలి కానీ, ప్రజల సమస్యలు వద్దని పేర్కొన్నారు. పదేండ్లు అధికారంలో ఉండి రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలు ఇవ్వలేదని విమర్శించారు. రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలు అందించేందుకు నాటి సీఎం వైఎస్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. గోదావరిలో ఏటా 3 వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తాయని స్వయంగా కేసీఆర్ అసెంబ్లీలో చెప్పారు, ఆ నీళ్లన్నీ సముద్రంలో కలుస్తుంటే కళ్లప్పగించి చూశారని దుయ్యబట్టారు. ప్రాణహిత ద్వారా 300 టీఎంసీలు ఇచ్చి ఉంటే రంగారెడ్డి జిల్లాకు తాగునీరు వచ్చేదనీ, రంగారెడ్డికి గోదావరి జిల్లాలను అడ్డుకున్నారనీ, జిల్లా అభివృద్ధి కోసమని కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరానని చెప్పుకున్న సబితా ఇంద్రారెడ్డి ఇందుకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సబిత పార్టీ మారిన తరువాత రంగారెడ్డి జిల్లాలో ఏం అభివృద్ధి జరిగిందో చెప్పాలనీ, పాలమూరు ప్రాజెక్ట్ కడితే కనీసం భూ సేకరణ కూడా చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే లక్ష్మీదేవిపల్లి వద్ద ప్రాజెక్ట్ కడతామనీ, బీఆర్ఎస్ హయాంలో రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లలోనే కూలేశ్వరం అయిందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఒకాయనకు జన్వాడలో ఫాం హౌస్ వచ్చింది. అధికారంలో ఉన్న పదేండ్లలో పేదలకు కనీసం రేషన్ కార్డు ఇవ్వాలనే ఆలోచన కూడా చేయలేదని మండిపడ్డారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, చేవెళ్లకు నీళ్లు ఇస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి తాండూరుకు కాగ్నా నది నీళ్లు ఇస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో దళితుల ఆత్మగౌరవం నిలబెట్టామనీ, మొఖం చెల్లక కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చాం. గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళుతున్నామనీ, మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా ఆలోచించి ఓటు వేయాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పగలే దర్శనమీయనున్న తోకచుక్క

**హైదరాబాద్, ఫిబ్రవరి 7:** ఈ జనవరి నెలలోనే శాస్త్రవేత్తలు కనుగొన్న ఒక తోకచుక్క సూర్యుడి దిశగా దూసుకు పోతూ ఏప్రిల్లో ప్రకాశవంతంగా కనిపించే అవకాశం ఉంది. సి/2026 ఏ1 (మ్యాప్స్) అనే ఈ తోకచుక్క క్రాయిజ్ తోకచుక్కల తరగతికి చెందింది. ఆ తరగతిలో దేదీప్యమానమైన అనేక తోకచుక్కలుంటాయి. తాజాగా గుర్తించిన మ్యాప్స్ తోకచుక్క.. సూర్యుడి చుట్టూ అత్యంత దీర్ఘవృత్తాకార కక్ష్యలో పరిభ్రమిస్తోంది. భానుడి దిశగా వేగంగా ముందుకు సాగుతోంది. ఈ ఏడాది ఏప్రిల్లో.. సూర్యుడి ఉపరితలానికి కేవలం 1.2 లక్షల కిలోమీటర్ల దూరంలోకి వెళుతుంది. సూర్యుడి వేడికి విచ్ఛిన్నం కాకుంటే.. ఏప్రిల్ ఆరంభంలో అది సాయం సంధ్యవేళ ఆకాశంలో వెలుగులీనుతూ కనిపిస్తుంది. దక్షిణార్ధగోళ దేశాలవారు దాన్ని సులువుగా వీక్షించొచ్చు.

# బీఆర్ఎస్‌ను నిరుద్యోగులే.. ఓడించారు

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాల్లో తిరిగి ఓటర్ల కాళ్లు పట్టుకొని బీఆర్ఎస్‌ను ఓడించేందుకు కాంగ్రెస్ కు ఓటు వేయించారన్నారు. బీఆర్ఎస్ పాలనలో స్టేట్ లెవల్ పోస్టులను కూడా ప్రొవిజన్ అనే చిన్నపదాన్ని పట్టుకొని పరీక్షలు లేకుండానే ఉద్యోగం ఇచ్చారన్నారు. లక్షన్నర జీతం ఉన్న ఉద్యోగాలను బీఆర్ఎస్ నేతలు అమ్ముకున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో నిర్మల్ లో కూడా జిల్లా స్థాయిలో ఉన్న 44 పోస్టులను పది నుంచి 15 లక్షలకు అమ్ముకున్నారని, దీనిపై యువత ఫైట్ చేస్తే ఆ రిక్రూట్ మెంట్లను ఆపేశారన్నారు. ఇటీవల రాష్ట్రంలో నిరుద్యోగ రేటు పెరుగుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆవేదన చెందారు. నిరుద్యోగులు ఉద్యోగాల నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. చాలా మంది గ్రామీణ స్థాయి యువత హైదరాబాద్‌లో ఉంటూ కోచింగ్ తీసుకున్నారని అన్నారు. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చిన్న చిన్న ఉద్యోగాలు తప్పితే వారి పరిస్థితి మారలేదన్నారు.గతంలో బీఆర్ఎస్‌లో ఉండి అన్యాయం చేసిన నాయకులంతా కాంగ్రెస్‌లో చేరారన్నారు. ఈ పాలిటిక్స్‌ను యూత్ గమనించాలని కవిత సూచించారు.

**బ్యాక్ డోర్‌లో:**

బ్యాక్ డోర్‌లో బ్యాక్ లాగ్ పోస్టుల రిక్రూట్మెంట్ జరుగుతోందని కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ నెల 9, 10 తేదీల్లో పెద్ద ఎత్తున మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్ తదితర శాఖల్లో ఉద్యోగాల భర్తీకి సర్కార్ ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. ఒక్కో ఉద్యోగానికి రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారని నిరుద్యోగుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. జిల్లా స్థాయిలో దొడ్డిదారిన అక్రమ నియామకాలు.. లక్షలాది మంది నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని ఆరోపించారు.



## 51 మంది మావోయిస్టుల
# లొంగుబాటు

**బస్తర్, ఫిబ్రవరి 7:** మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్ గఢ్ జిల్లా బస్తర్ డివిజన్లో 51మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిపై రూ.1.61 కోట్ల రివార్డు ఉంది. వీరంతా బస్తర్ ఎస్పీ జితేందర్ యాదవ్ సమక్షంలో శనివారం లొంగిపోయారు. బస్తర్ జిల్లా ప్రధాన కార్యాలయమైన జగదల్పూర్లో బస్తర్ పాండుమ్ 2026 ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర మంత్రి అమిత్ షా రాయపూర్ వచ్చిన రోజునే ఇంత పెద్దసంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కాగా, బీజాపూర్ జిల్లాలో 20 మంది మహిళా క్యాడర్తో సహా 30 మంది మావోయిస్టులు లొంగిపోయారని, మరో 21 మంది సుక్మా జిల్లాలో లొంగిపోయారని ఎస్పీ సుందరరాజ్ తెలిపారు. వీరిలో 14 మంది మహిళా క్యాడర్ ఉన్నారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి కార్డెక్స్ వైర్లు, జెలటిన్ స్టిక్లో స్వాధీనం చేసుకున్నామన్నారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు రూ.50వేల తక్షణ సాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పునరావాస చర్యలతో స్వచ్ఛందంగా వీరంతా లొంగిపోయినట్టు చెప్పారు.

## హెచ్‌పీఎం ఆయుధాన్ని
# రూపొందించిన చైనా

(మొదటి పేజీ తరువాయి)

శక్తిమంతమైన ఆయుధాన్ని అభివద్ధి చేసింది. భూమి నుంచే శాటిలైట్లను ధ్వంసం చేయగల హై-పవర్ మైక్రోవేవ్ వెపన్ సిస్టమ్ తయారుచేసింది. ఈ మేరకు సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ పేర్కొంది. క్షిపణులు, తుపాకులను మించిన అధునాతన ఆయుధాలపై దష్టి సారించిన పలు దేశాల సైన్యాలు తక్కువ ఖర్చుతో కూడిన శక్తిమంతమైన ఆయుధాల వైపు దష్టిసారించాయి. ఈ నేపథ్యంలో హై-పవర్ మైక్రోవేవ్ వెపన్స్ సిద్ధం అవుతున్నాయి. ఈ కాన్సెప్ట్ లో చైనాలోని నార్త్ వెస్ట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూక్లియర్ టెక్నాలజీలోని వాంగ్ గ్యాంగ్ బృందం టీపీజీ1000సీ వ్యవస్థను అభివద్ధి చేసింది. ఈ డివైజ్ నుంచి సుదీర్ఘంగా మైక్రోవేవ్ పల్స్ జనరేట్ అవుతుంటాయి.

నాలుగు మీటర్ల పొడవు, ఐదు టన్నుల వరకు బరువు ఉండే ఈ పరికరం.. ఒక నిమిషం పాటు 20 గిగావాట్ల శక్తిని ఎలాంటి ఆటంకం లేకుండా అందించగలదు. ప్రస్తుతం ఉన్న ఈ తరహా వ్యవస్థలు భారీ పరిమాణంతో.. కొన్ని సెకన్ల వరకు మాత్రమే శక్తిని ఉత్పత్తిచేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఇదిలా ఉంటే.. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ చెందిన స్టార్లింక్ శాటిలైట్లపై చైనాలో ఎప్పటినుంచో ఆందోళన వ్యక్తం అవుతోంది. అవి దేశభద్రతకు ముప్పుగా మారాయని ఆ దేశ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

దాంతో స్టార్ లింక్ కిల్లర్ను తయారు చేసుకోవాలనే వాదన ఎప్పటినుంచో ఉంది. ఈ నేపథ్యంలోనే ఈ ఆయుధం గురించి కథనం రావడం గమనార్హం.

భూ దిగువ కక్ష్యలో ఉండే ఉపగ్రహాలకు ఈ మైక్రోవేవ్ వెపన్ అంతరాయం కలిగించగలదు. ధ్వంసం కూడా చేయగలదని మీడియా కథనం పేర్కొంది. ట్రక్కులు, నౌకలు, అంతరిక్షం నుంచి కూడా ఈ వ్యవస్థను మోహరించవచ్చుని తెలుస్తోంది. టీపీజీ1000సీ కన్నా ముందు చైనా వద్ద హరికేన్ సిరీస్ హై పవర్ మైక్రోవేవ్ (హెచ్‌పీఎం) ఆయుధాలున్నాయి. స్వల్పశ్రేణి గగనతల రక్షణ కోసం వాటిని రూపొందించారు. అవి రెండు నుంచి మూడు కిలోమీటర్ల పరిమిత దూరంలో డ్రోన్లను లక్ష్యంగా చేసుకోగలవు. ఈ క్రమంలో దీర్ఘశ్రేణి లక్ష్యాలను ఎదుర్కోగల వ్యవస్థను చైనా రూపొందించినట్లు పరిశోధకులు వెల్లడించడం ఈ సందర్భంగా గమనార్హం.

# నాడు మహాత్మాగాంధీ చంపిండ్రు?
## నేడు ఆయన పేరు లేకుండా చేస్తుండ్రు?: డా. పిడమర్తి రవి

**హైదరాబాద్, మనం ప్రతినిధి:** దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మాగాంధీని మతోన్మాది నాథురం గాడ్సే.. నాడు ఆర్ఎస్ఎస్ ప్రోత్సాహంతో మహాత్మాగాంధీని హత్య చేస్తే... దేశంలో పేదలకు ఉపయోగపడే ఉపాధి పథకంలో నేడు మహాత్మా గాంధీ పేరు తీసేయడం అత్యంత దుర్మార్గం అని ఎస్సీ కార్పొరేషన్ కమిషన్ మాజీ చైర్మన్ డా. పిడమర్తి రవి అన్నారు. మహాత్మా గాంధీ పేరు తీసేసినంత మాత్రాన ఆయనను ఈ దేశ ప్రజలు మర్చిపోలేరన్నారు. ఈ మేరకు.. శనివారంనాడు బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకాన్ని పేరుని మహాత్మా గాంధీ పేరును కోనసాగించాలని ధర్నా చేపట్టారు. అయితే, ఈ ధర్నా ప్రధాన ఉద్దేశం బీజేపీ పార్టీ దేశవ్యాప్తంగా మహనీయుల పేరు తీసేయడం స్కాలర్‌షిప్పులు తీసేయడం ఆ వర్గాలకు అన్యాయం చేయడమేనన్నారు. బీజేపీ చేసిన ఈ దుశ్చర్య ఖండిస్తూ ధర్నా చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో దేశవ్యాప్తంగా జరిగే ఎన్నికల్లో ఆ పార్టీని ఓడియాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంతో పాటు ఎస్సీలకు ఉన్నత విద్యతో ఉన్నత విద్యలు ఇచ్చే రాజీవ్‌గాంధీ ఫెలోషిప్ ని యూజీసీలో నూతన విధానాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.

**రాహుల్‌గాంధీని మాట్లాడానీయకపోవడం హేయమైన చర్య: పిడమర్తి రవి**

పార్లమెంటులో ప్రతిపక్ష నేతను మాట్లాడనీయకపోవడం వారి నియంత విధానానికి ప్రత్యక్ష నిదర్శమన్నారు. రాహుల్‌ని పార్లమెంట్‌లో మాట్లాడినీయకపోతే ప్రజాస్వామ్యంలో ప్రజల యొక్క ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నోరునొక్కడమేనన్నారు. ఇది ప్రజాస్వానికి మాయని మచ్చ అని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు బొమ్మర సమ్మయ్య, తెలంగాణ ఉద్యమకారుల ఉద్యమకారుల సంఘం కోఆర్డినేటర్ ఎండి రహీం, మాదిగ చేసి యూత్ ప్రెసిడెంట్ నక్క మహేష్, బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బొరెల్లి సురేష్ సీనియర్ నాయకులు బోయినలేష్ బోయినలేష్ మాడుగుల శివ గాదే వెంకట్ ,జోగు గణేష్, ధనరాజ్ జోగు గణేష్,అంజి, దేవరకొండ నరేష్ పాల్గొన్నారు.

## తెలుగు నాడులో సరికొత్త సాంకేతిక విప్లవం

(మొదటి పేజీ తరువాయి)

భవనం సిద్ధం చేసి, డిసెంబరు కల్లా క్వాంటమ్ కంప్యూటర్ ను ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ప్రపంచంలో బోస్టన్, సింగపూర్, షాంఘై లాంటి క్వాంటం కేంద్రాలతో సమానంగా ఇది నిలవనుంది.

# రెండేండ్ల తర్వాత కేసీఆర్ ప్రభుత్వమే వస్తది.. ఏ పని ఉన్నా చేసి పెడతా
## ఎన్నికల ప్రచారంలో హరీశ్‌రావు

**హైదరాబాద్, మనం ప్రతినిధి:** తూప్రాన్‌లో కాంగ్రెస్ నాయకుల మధ్య ఆధిపత్య పోరు నడుస్తోందని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు అన్నారు. నర్సారెడ్డి, మైనంపల్లి మధ్య ఆధిపత్యం కోసం ప్రజలను బలి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మీకు ఆధిపత్య రాజకీయాలు కావాలా? లేక అభివృద్ధి కావాలా? ఆలోచించండని ప్రజలకు సూచించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తూప్రాన్లో హరీశ్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా అల్లాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో హరీశ్ అక్కడి నుంచి తూప్రాన్ బస్టాండ్ వరకు భారీ రోడ్ షో నిర్వహించారు. అనంతరం బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. తూప్రాన్ అభివృద్ధిని గుర్తుచేస్తూ, కాంగ్రెస్ పాలనను ఎండగట్టారు. ఒకప్పుడు తూప్రాన్‌లో మంచినీళ్లు కావాలంటే మూడు రోజులకోసారి వచ్చేవని.. గీతారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బిందెలతో అడ్డం పడి నిరసన తెలిపేవాళ్లు అని హరీశ్‌రావు గుర్తుచేశారు. కానీ, కేసీఆర్ వచ్చాక ప్రతి ఇంటికి నలాలువెట్టి ఆడబిడ్డలకు నీటి కష్టాలను తీర్చారని తెలిపారు. తూప్రాన్‌ను మున్సిపాలిటీ చేసింది, ఆర్‌డీవో ఆఫీస్ తెచ్చింది, ఫోర్ లైన్ రోడ్లు వేసి హైవేలా మార్చింది కారు గుర్తు కాదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ రాకముందు తూప్రాన్‌కు పిల్లనియ్యాలంటే నీళ్లు మోపిస్తారని భయపడేవాళ్లని.. కానీ, ఇప్పుడు తూప్రాన్‌కే పిల్లనియ్యాలన్నట్టు పరిస్థితి మారిందన్నారు. పది లక్షలు లేని భూమిని కోటి రూపాయలు చేసింది కేసీఆర్‌యేనని గుర్తుచేశారు. కానీ, రేవంత్‌రెడ్డి వచ్చాక భూముల ధరలు పాతాళానికి, బంగారం ధరలు ఆకాశానికి చేరాయని హరీశ్‌రావు అన్నారు. రెండేళ్ల నుంచి రోడ్లకు గుంతలువడితే ఈ ప్రభుత్వానికి డాంబర్ వేసే దిక్కులేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి రెండు రైతుబంధులు, బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్, గొర్రెల పంపిణీ, చేప పిల్లలు, దళిత బంధులు బంద్ పెట్టి ప్రజలను గోస పెడుతున్నాడని ఆయన దుయ్యబట్టారు. మనకు అన్నం పెట్టిన కేసీఆర్‌ను ఎన్నటికి మర్చిపోవద్దన్నారు.

# సురక్ష ఆన్‌లైన్ డైలీ @ 100

**హైదరాబాద్, ఫిబ్రవరి 7:** తెలంగాణ పోలీస్ శాఖ అధికారిక గొంతుకగా, సిబ్బందికి సమాచార వారధిగా సేవలందిస్తున్న 'సురక్ష' ఆన్లైన్ డైలీ సరికొత్త మైలురాయిని అధిగమించిందని డీజీపీ బి.శివధర్ రెడ్డి తెలిపారు. దశాబ్దాల అనుభవం ఉన్న రిటైర్డ్ పోలీస్ అధికారుల , సిబ్బంది సలహాలను ప్రచురించడం ద్వారా, విధుల్లోకి కొత్తగా వస్తున్న యువ పోలీసులకు ఇది ఒక దిక్సూచిలా ఉపయోగపడాలని ఆకాంక్షించారు. విజయవంతంగా వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం డీజీపీ కార్యాలయంలో శతదినోత్సవ వేడుకల కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ వంద రోజుల ప్రయాణంలో కృషి చేసిన సురక్ష ఎడిటర్ సైబరబాద్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా 'సురక్ష' ప్రత్యేక సంచికను డీజీపీ ఆవిష్కరించాఈ సందర్భంగా 'సురక్ష' పత్రిక చీఫ్ ఎడిటర్ గా ఉన్న డీజీపీ బి.శివధర్ రెడ్డి మాట్లాడుతూ తాను స్వయంగా ప్రారంభించిన సురక్ష ఆన్లైన్ డైలీ, వంద రోజుల వేడుకలోనూ పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు.

## ఎఫ్ఎస్ఎల్ అగ్ని ప్రమాదంపై అనుమానాలు
### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్, మనం ప్రతినిధి:** నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ అగ్ని ప్రమాదం.. ఓటుకు నోటు ఆధారాలను ధ్వంసం చేయడానికేనా అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ట్వీట్‌ను... ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రీట్వీట్ చేశారు. గట్టి భద్రత ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్ని ప్రమాదం జరగడం పలు అనుమానాలకు తావిస్తోందని, అనేక సున్నితమైన కేసులకు సంబంధించిన ఆధారాలు(2015 నాటి ఓటుకు నోటు కేసుతో సహా) ఇందులో భద్రపరచి ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ప్రమాదంపై ఉన్నత స్థాయి విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఆధారాల నిర్మూలనకు ప్రస్తుత పాలకులు ఎంతకైనా తెగిస్తారని మండిపడ్డారు.

## భారత వ్యాక్సిన్లు అందక పోవడం
# మాపై ఆర్థిక భారాన్ని పెంచింది

(మొదటి పేజీ తరువాయి)

మారిందని వ్యాఖ్యానించింది. 'ప్రస్తుతం ఏటా దాదాపు 400 మిలియన్ డాలర్లతో వ్యాక్సిన్లను దిగుమతి చేసుకుంటున్నాం. వీటిలో 49 శాతం ఖర్చులను గావీ(గ్లోబల్ అలయన్స్ ఫర్ వ్యాక్సిన్స్ అండ్ ఇమ్యూనైజేషన్) ద్వారా పనిచేసే అంతర్జాతీయ సంస్థలు, మిగతా 51శాతం వాటా ప్రభుత్వం భరిస్తోంది. స్థానికంగా టీకా ఉత్పత్తి ప్రారంభించకపోతే.. 2031 నాటికి దిగుమతి కోసం దాదాపు రూ.10వేల కోట్లు (1.2 బిలియన్) ఖర్చు పెట్టాల్సి ఉంటుంది' అని పాక్ ఆరోగ్య మంత్రి ముస్తఫా కమాల్ వెల్లడించారు. ప్రపంచంలోని అత్యంత పేద దేశాల్లోని పిల్లలకు టీకాలు అందించేందుకు పనిచేసే గ్లోబల్ అలయన్స్ ఫర్ వ్యాక్సిన్స్ అండ్ ఇమ్యూనైజేషన్ (గావీ) సాయంతో పాకిస్థాన్ టీకాలను సేకరించేది. వీటిలో ఎక్కువగా భారత్ నుంచే వస్తాయని, అవి అందుబాటు ధరల్లో ఉంటాయని పాక్ మంత్రి పేర్కొన్నారు. కరోనా సమయంలో లక్షలాది కొవిడ్ టీకాలను భారత్ నుంచి సేకరించడంలో గావీ సహాయం చేసిందన్నారు. దాతల మద్దతుపై ఆధారపడకుండా స్థానికంగా టీకాల తయారీకి సన్నాహాలు ముమ్మరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాకిస్థాన్ ప్రభుత్వం తమ పౌరులకు 13 రకాల టీకాలు ఉచితంగా అందిస్తోంది. వీటిలో ఒక్కటి కూడా స్థానికంగా తయారు కావడం లేదు.

# ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

మంటలు తొలి అంతస్థులోని కంప్యూటర్ గది అంతటా వ్యాపించాయి. ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది 5 ఫైరింజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. అయితే ఈ ప్రమాదంలో 40 నుంచి 50 కంప్యూటర్ల దగ్ధం అయినట్లు పోలీసులు ప్రాథమికంగా చెబుతున్నారు. ప్రమాదానికి గురైన మొదటి అంతస్తులోనే వివిధ కేసులకు సంబంధించిన చాలా విలువైన హార్డ్ డిస్కులు, డాక్యుమెంట్లు ఉన్నాయని ఇవన్నీ ఇప్పుడు అగ్నికి ఆహుతయినట్లు తెలుస్తోంది. ఇటీవల మిస్టరీగా మారిన విజయారెడ్డి ఆత్మహత్య కేసుకు సంబంధించిన కీలక ఆధారలు సైతం ఇదే ల్యాబ్‌లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. కాగా పలు కేసులకు సంబంధించి డిజిటల్ సాక్షాలు అగ్ని ప్రమాదంలో ఆహుతి అయినట్లు సమాచారం. కాగా ఈ అగ్నిప్రమాద ఘటన యాదృచ్ఛికమా? లేక కుట్రకోణం దాగి ఉందా అన్న కోణంలోనూ విచారణాధికారులు దర్యాప్తు సాగిస్తున్నారు.

**కీలక కేసుల డేటా:**

ఫోరెన్సిక్ ల్యాబ్‌లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో పలు కీలక కేసులకు సంబంధించిన డిజిటల్ ఆధారాలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

ముఖ్యంగా ఫోన్ ట్యాపింగ్ కేసు, ఓటుకు నోటు ఆడియో, వీడియో ఫైల్స్, ఇదే ల్యాబ్‌లో ఉన్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. అదేవిధంగా ఎమ్మెల్యేల కొనుగోలు కేసుకు సంబంధించిన కీలక ఫైల్స్ ఈ ల్యాబ్ లోనే ఉండటంతో ఈ అగ్నిప్రమాదంపై పలు అనుమానాలు తెరపైకి వస్తున్నాయి. ఈ ఘటన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓటుకు నోటు కేసు వాయిస్ రికార్డింగ్ సాక్ష్యాలు లేకుండా చేస్తున్నారేమోనని అనుమానం వ్యక్తం చేశారు. ముఖ్యంగా సీజ్డ్ ప్రాపర్టీ భద్రపరిచే గదిలోనే ప్రమాదం జరగడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**షార్ట్ సర్క్యూట్ వల్లే: డీసీపీ శిల్పవల్లి**

ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదానికి షార్ట్ సర్క్యూటే కారణం అని ప్రాథమికంగా భావిస్తున్నట్లు సెంట్రల్ జోన్ డీసీపీ కె.శిల్పవల్లి తెలిపారు. ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదంపై సమాచారం అందిన వెంటనే ఘటన స్థలాన్ని పరిశీలించామన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. నేర పరిశోధనకు సంబంధించిన ఫైల్ ఎవిడెన్స్ లాబరేటరీ మొత్తం ఇక్కడ నుండే ఆపరేషన్ జరుగుతుందని చెప్పారు. ఈ అగ్ని ప్రమాదంలో ఎంతమేరకు నష్టం వాటిల్లిందో ఇంకా స్పష్టత లేదని తెలిపారు. ఫోరెన్సిక్ ల్యాబ్లో పని చేస్తున్న వార్డు బాయ్ కృష్ణ మంటలను ఆర్పేందుకు ప్రయత్నించగా.. అపస్మారక స్థితిలోకి వెళ్లాడని, అతడిని చికిత్స నిమిత్తం 108లో హాస్పిటల్‌కు తరలించామని తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడు నలుగురు ఉద్యోగులు లోపల ఉన్నారని, వారు మంటలు గమనించి సురక్షితంగా బయటి వచ్చేశారని డీసీపీ శిల్పవల్లి వివరించారు.

**సాక్షా ్యలు దగ్ధం:**

ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్‌లో పలు కేసులలోని సాక్షాలకు సంబంధించి సీజ్డ్ ప్రాపర్టీ అగ్నికి ఆహుతి అయినట్లు పోలీసులు చెబుతున్నారు. ముఖ్యంగా ల్యాబ్‌లో ఉన్న రసాయనాల కారణంగా మంటలు వేగంగా ఇతర విభాగాలకు వ్యాపించాయని, దీంతో దట్టమైన పొగ కమ్ముకోవడంతో లోపల ఉన్న సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారని తెలిపారు. ఈ ప్రమాదంలో 'సీజ్డ్ ప్రాపర్టీస్' (స్వాధీనం చేసుకున్న వస్తువులు) భద్రపరిచే గది పూర్తిగా కాలిపోయిందని, దీంతో వివిధ నేరాలకు సంబంధించి సేకరించిన భౌతిక సాక్ష్యాధారాలు కాలి కాడిదయ్యాయని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు ఆధారాలు. ఏళ్ల తరబడి విచారణలో ఉన్న ఓటుకు నోటు కేసు ఆడియో, వీడియో ఫైల్స్. ఎమ్మెల్యేల కొనుగోలు కేసుకు సంబంధించిన కీలక డేటా కూడా ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

**విజయరెడ్డి కేసులో:**

ఇటీవల చర్లపల్లి రైల్వే ట్రాక్ వద్ద తొమ్మిది రోజుల క్రితం తన ఇద్దరు చిన్నారులతో కలిసి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ విజయరెడ్డి సూసైడ్‌కు సంబంధించిన కీలక డేటా సైతం అగ్నికి ఆహుతి అయినట్లు తెలుస్తోంది. విజయారెడ్డి కేసులో ఆమె మొబైల్ ఫోన్ కాల్ లిస్ట్, వాట్సాప్ చాట్స్, ల్యాప్‌ట్యాప్‌లోని డాక్యుమెంట్స్ ఆధారంగా పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. మృతురాలు వినియోగించిన వస్తు సామాగ్రి ద్వారా కీలక ఆధారాలు సేకరించే సమయంలో ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడం చర్చనీయాంశమైంది.

**కేసు నమోదు ..దర్యాప్తు..!**

ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ అగ్నిప్రమాదంపై ఎఫ్.ఎస్.ఎల్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ మంటలు చెలరేగి ఉండవచ్చని జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీదాస్ ప్రాథమికంగా వెల్లడించారని, ఈ కేసుపై అన్ని కోణాలలో విచారణ చేపడతామని దర్యాప్తు అధికారులు తెలిపారు. ఎఫ్ఎస్ఎల్‌లో కీలక కేసులకు సంబంధించిన సాక్షాలు ఉన్న గదిలో ప్రమాదం జరగడంపై ఈ కేసులో లోతుగా విచారణ చేపట్టనున్నట్లు పోలీసు బాసులు తెలిపారు. పలు కేసులలోని కీలక సాక్ష్యాలను రూపుమాపేందుకు ఎవరైనా ఈ పని చేశారా? లేక ప్రమాదవశాత్తు జరిగిందా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.కాగా ఈ ప్రమాదంలో జరిగిన ఆస్తి నష్టం, సాక్ష్యాధారాల నష్టంపై అధికారులు పూర్తిస్థాయి నివేదిక సిద్ధం చేస్తున్నామని డీసీపీ శిల్పవల్లి మీడియాకు తెలిపారు.

# షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం
## ఫైర్ డీజీ విక్రమ్ సింగ్ వెల్లడి

నాంపల్లి ఎఫ్ఎస్ఎల్ కార్యాలయంలో అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూటే కారణమని ప్రాథమికంగా నిర్ధారించినట్లు ఫైర్ డీజీ విక్రమ్సింగ్ మాన్ తెలిపారు. ప్రమాద స్థలిని డైరెక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ నారాయణతో కలిసి ఘటన స్థలాన్ని విక్రమ్ సింగ్ మాన్ పరిశీలించారు.ఈ సందర్భంగా విక్రమ్ సింగ్ మాన్ మాట్లాడుతూ.. శనివారం ఉదయం 10.20 గంటల సమయంలో ఎఫ్ఎస్ఎల్‌లో అగ్నిప్రమాదం సంభవించినట్లు కాల్ వచ్చిందని తెలిపారు. వెంటనే అసెంబ్లీ దగ్గర ఉన్న ఫైర్ ఇంజన్లతో మంటలు అదుపులోకి తీసుకొచ్చామన్నారు. ఎఫ్ఎస్ఎల్ కార్యాలయం ఫస్ట్ ఫ్లోర్‌లో ఎంసీబీ దగ్గర ఉన్న స్విచ్ బోర్డులో ఫైర్ సంభవించినట్లు అనుమానిస్తున్నామని.. ప్రమాదానికి షార్ట్ సర్క్యూటే కారణమని ప్రాథమికంగా నిర్ధారిస్తున్నామని చెప్పారు. ల్యాబ్‌లో ఉన్న కంప్యూటర్స్, హార్డ్ డిస్క్‌లు కాలిపోయాయని తెలిపారు. ఈ ఘటనతో ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలో ఫైర్ సేఫ్టీ తనిఖీలు చేస్తామన్నారు. ఎండాకాలం వస్తుండటంతో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుందని, దీంతో తాము అప్రమత్తంగా ఉన్నామన్నారు.

# ప్రియాంకా కార్మెల్‌కు కీలక బాధ్యత



**రంగారెడ్డి, ఫిబ్రవరి 7(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆమోదంతో 2026 మున్సిపల్ ఎన్నికల పర్యవేక్షణ కమిటీని నియమిస్తూ పార్టీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ (ఎంఎల్సీ) ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీలో పలువురు సీనియర్ నాయకులతో పాటు ప్రియాంకా కార్మెల్ ను సభ్యురాలిగా నియమించడం రాజకీయ వర్గాల్లో విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వస్తున్న ప్రియాంకా కార్మెల్కు ఈ బాధ్యత దక్కడం ఆమె సేవలకు గుర్తింపుగా భావిస్తున్నారు.

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పార్టీ వ్యూహాలు, స్థానిక నాయకులతో సమన్వయం, ఎన్నికల నిర్వహణపై పర్యవేక్షణ వంటి కీలక అంశాల్లో ఈ కమిటీ ముఖ్య పాత్ర పోషించనుంది. ఇందులో భాగంగా శ్రీమతి ప్రియాంకా కార్మెల్ తమ అనుభవం, నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని పార్టీ నాయకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

మహిళా నాయకురాలిగా, సామాజిక సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న ప్రియాంకా కార్మెల్ నియామకం వల్ల పార్టీకి మరింత బలం చేకూరుతుందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు పెంచే దిశగా ఈ కమిటీ కీలకంగా పనిచేస్తుందని వారు చెబుతున్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ పిలుపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 7(మనంన్యూస్):** రామచంద్రపురం పట్టణంలోని బిహెచ్ఎల్ ఏఐటియుసి ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో సార్వత్రిక సమ్మె సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బిహెచ్ఎల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎస్డివి కృష్ణంరాజు అధ్యక్షత వహించగా ఈ సమావేశానికి ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ హాజరై మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మికుల శ్రమ దోపిడి చేయడానికి కార్పొరేట్ల కు వరం లా తెచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని విద్యుత్ సవరణ బిల్లు చట్టం,2005 మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి విబిజి రాంజిగా నామకరణం చేసి పథకానికి నిధుల కోత విధించిది ఎల్ఐసి లో వందశాతం విదేశీ పెట్టుబడును అనుమతించడం లాంటి ప్రమాదకరమైన నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా ఏఐటీయూసీ మరియు మిగతా జాతీయ స్థాయి కార్మిక సంఘాలన్నీ ఏకతాటి పైకొచ్చి సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని అందులో భాగంగానే సదస్సు నిర్వహించారు. దేశవ్యాప్తంగా 40 కోట్లకు పైగా అసంఘటిత కార్మికులు ఉన్నారని వారి కుటుంబలు చితికి పోయేలా కార్పొరేట్ కంపెనీలు బాగుపడేలా కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా ఈ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్లను తీసుకువచ్చి బలవంతంగా అమలు పరచాలని చూస్తున్న నరేంద్ర మోది ప్రభుత్వమని ఆయన విమర్శించారు కనీస వేతనం 26000 ఇవ్వాలని ఉన్నా దాని అమలు పరచడం లేదు కార్మికులకు ఇప్పటికీ పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ లాంటి




సౌకర్యాలు ఏవి కూడా లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక కర్షక రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు అన్ని రంగాల ప్రజలందరూ కూడా ఈ సమ్మెలో భాగస్వామ్యం అయి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎం ఏ. రెహమాన్, జిల్లా కార్యదర్శి బి.వెంకటరాజ్యం, బిహెచ్ఎల్ వర్కర్స్ యూనియన్ చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్వర్ బాబు, సతీష్,యాదిరెడ్డి, చంద్రపాల్ రెడ్డి,రాజ్ కుమార్, సురేష్ కుమార్,విజయ్, ఎమ్మెల్యేన్ శ్రీనివాస్,సి ప్రవీణ్, రమణారెడ్డి,మూర్తి, ఆర్ లక్ష్మి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

**రంగారెడ్డి, ఫిబ్రవరి 7 (మనం న్యూస్):** నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సరూర్ నగర్ సర్కిల్ సిఐటియు మల్లెపాక వీరయ్య పిలుపునిచ్చారు. శనివారం సమ్మె కు సంబంధించిన కరపత్రాలను మున్సిపల్ కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ మోడీ ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను ప్రతిఘటిద్దాం అని అన్నారు.

**4 లేబర్ కోడ్ అమలుకు వ్యతిరేకంగా పోరాడుదాం.**

భారత కార్మిక వర్గం ఎన్నో ప్రాణ త్యాగాలు చేసి



పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలోని 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ (2019, 2020 సంవత్సరాలలో) మోడీ ప్రభుత్వం తెచ్చింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నలభై ఏళ్ల నమ్మకానికి దక్కిన 'నిరాశ' ప్రసాదం

- **మామిండ్ల పూజరాహుల్ యాదవ్**

**మేడ్చల్, ఫిబ్రవరి 7 (మనంప్రతినిధి):** రాజకీయాల్లో విశ్వాసానికి విలువేది ? పదవులు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ సిద్ధాంతాన్ని నమ్మి, జెండాను భుజాన వేసుకుని నలభై ఏళ్ల పాటు నడిచిన అడుగులకు నేడు అడ్రస్ లేకుండా పోయింది. కాంగ్రెస్ పార్టీ కోసం తన జీవితాన్ని ధారపోసిన ఒక సీనియర్ కార్యకర్త కుటుంబానికి ఈ ఎన్నికల్లో 'బీ-ఫారం' దక్కకపోవడం ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశమైంది.

**కష్టకాలంలో తోడు.. అధికారంలో దూరం**

పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా, ఎండనక వాననక కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించిన సదరు కార్యకర్త ప్రయాణం స్ఫూర్తిదాయకం. ఇందిరమ్మ కాలం నుండి రాహుల్ గాంధీ వరకు పార్టీ పిలుపునిచ్చిన ప్రతి పోరాటంలో



ముందున్నారు. తన వ్యక్తిగత ఆస్తులను సైతం పార్టీ కార్యక్రమాల కోసం ఖర్చు చేసి, కార్యకర్తలను ఏకోన్ముఖం చేసిన చరిత్ర ఆయన కుటుంబానిది. అలాంటి కుటుంబానికి టికెట్ కేటాయింపు సమయంలో 'విధేయత', 'విజయావకాశాల కంటే 'ఆర్థిక బలం' అనే సమీకరణాలకే అధిష్టానం ప్రాముఖ్యత ఇవ్వడం ఆ కార్యకర్తను కోలుకోలేని దెబ్బ తీసింది.

**అధిష్టానం తీరుపై పెల్లుబుకుతున్న ఆగ్రహం**

పారాచూట్ నాయకులకు పట్టం కడతారా? పార్టీని నమ్ముకున్న మమ్మల్ని నడిరోడ్డుపై వదిలేస్తారా? అని సదరు కార్యకర్త అనుచరులు ప్రశ్నిస్తున్నారు. బీ-ఫారం నిరాకరించడం అంటే కేవలం ఒక వ్యక్తికి టికెట్ ఇవ్వకపోవడం కాదు, నలభై ఏళ్ల త్యాగాన్ని అవమానించడమేనని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేము జెండా మోసింది పదవుల కోసం కాదు, పార్టీ సిద్ధాంతం కోసం. కానీ కష్టకాలంలో పార్టీని కాపాడిన మాకు గుర్తింపు లేనప్పుడు, కొత్తగా వచ్చే వారికి పార్టీ విలువలపై నమ్మకం ఎలా ఉంటుందని పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యకర్తలే పార్టీకి ప్రాణం నాయకులు మారుతుంటారు. కార్యకర్తలు శాశ్వతం. క్షేత్రస్థాయిలో పార్టీని బతికించేది వీరే. ఇలాంటి నిజాయితీ గల కార్యకర్తలను విస్మరిస్తే, భవిష్యత్తులో పార్టీ పునాదులు బలహీనపడే ప్రమాదం ఉంది. అధిష్టానం ఇప్పటికైనా పార్టీని నమ్ముకున్న వారికి సముచిత గౌరవం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# ప్రత్యంగిరా అమ్మవారిని దర్శించుకున్న చిలుక

**రంగారెడ్డి, ఫిబ్రవరి 7 (మనం న్యూస్)** మహేశ్వరం నియోజకవర్గం ఆర్కె పురం డివిజన్ పరిధిలోని శ్రీ రామకృష్ణా పురం కాలనీలోని కుర్తాళం పీఠానికి చెందిన ఆదిపరాశక్తి ప్రత్యంగిరా పరమేశ్వరి మందిర వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి. అనంతరం దత్తేశ్వరానంద భారతీ స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యదర్శి మునిపల్లి శ్రీనివాస్, ఆర్కె పురం డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనురాధ, రాజేశ్వరి, సీతాకుమారి, విప్లవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేలా సమన్వయం చేసుకోవాలి

- **అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**
- **ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి7(మనం న్యూస్):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13వ తేదీన మున్సిపల్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు సమన్వయం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ విధులపై ఆర్ఓలు, ఏఆర్ఓలు, కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు.

కౌంటింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సిరిసిల్ల, వేములవాడలోని సీ నారాయణ రెడ్డి కళామందిరంలో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. కౌంటింగ్ రోజున ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కించాలని సూచించారు. అనంతరం వార్డుల వారీగా ఓట్లు లెక్కించాలని, రౌండ్ల వారీగా పూర్తి అయిన తర్వాత ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అనుమతి ఉన్న అధికారులకు మినహా ఎవరికీ మొబైల్ ఫోన్లు కౌంటింగ్ కేంద్రాల్లోకి తీసుకువెళ్ళ కూడదని స్పష్టం చేశారు. పోలీస్ అధికారులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకా లను తూచా తప్పకుండా పాటిస్తూ లెక్కింపు జరిగేలా చూడాలని సూచించారు. సంబంధిత రిపోర్ట్ లు ఎప్పటికప్పుడు పంపాలన్నారు. ఎన్నికల కౌంటింగ్ అధికారులు, సిబ్బంది తమకు నిర్దేశించిన విధుల పై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపై ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసాచారి, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ట్రైనర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను మొబైల్ ఫోన్లకు దూరం చెయ్యాలె

## ఎక్స్‌పో గెలాక్సియా ఫౌండర్ డైరెక్టర్ రాఖీ ముఖరీ



**హైదరాబాద్, ఫిబ్రవరి 7(మనం బ్యూరో):** మొబైల్ ఫోన్ల నుంచి చిన్నారుల దృష్టి మరల్చేందుకు డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలను నిర్వహించాల్సిన అవసరం ఉందని ఎక్స్‌పో గెలాక్సియా ఫౌండర్ డైరెక్టర్ రాఖీ ముఖర్జీ అన్నారు. శనివారం స్కూల్ అండ్ ఆఫీస్ ఎక్స్‌పో సందర్భంగా పాఠశాలల విద్యార్థులకు డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా రాఖీ ముఖర్జీ మాట్లాడుతూ విద్యార్థులకు ఫోన్లు ఇచ్చి తల్లిదండ్రులు తమ పనుల్లో నిమగ్నమవుతున్నారనీ, ఫలితంగా రెండు మూడేళ్ల నుంచి చిన్నారుల్లో మొబైల్ మానియా పెరిగిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులకు కలర్ పెన్సిల్స్, పెయింటింగ్ వంటి స్టేషనరీ అందించి వారిలో చిత్రకళల పట్ల అభిరుచిని పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ స్కూళ్లకు చెందిన విద్యార్థులు పెయింటింగ్ కాంపిటీషన్‌లో పాల్గొని కాన్వాస్ పేపర్లపై ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దాం




**రంగారెడ్డి ఫిబ్రవరి 7 (మనం న్యూస్)** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా,రాష్ట్రంలోని అఖిలపక్ష యూనియన్లు ఈ నెల 12న జరుగుతున్న సమ్మెను విజయవంతం చేయాలని

ఏఐటీయూసీ అనుబంధ సంఘం మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాగోల్ చౌరస్తాలో మున్సిపల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎల్బీనగర్ నియోజకవర్గం జోన్ కార్యదర్శి మద్దిలేటి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి కృష్ణ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాయడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుందని అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. విద్యుత్ సవరణ చట్టం,విబిజి రాంజీ చట్టం,విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసి లో 100 శాతం విదేశీ పెట్టుబడులు కోవాలని అనువర్తించడం లాంటి ప్రమాదకరమైన చట్టాలను తీసుకొచ్చి దేశ ఆర్థిక పరిస్థితిని దిగజార్చాలని చూస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అరుణ, జ్యోతి, యశోద ,సురేషు, వజరమ్మ ,క్రిస్టమ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల పోస్టర్ల ఆవిష్కరించిన టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు

**హైదరాబాద్/తిరుపతి, ఫిబ్రవరి 7 మనం న్యూస్:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 17 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న నేపథ్యంలో టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు గోడ పత్రికలను మరియు ఆహ్వాన పత్రికలను శనివారం జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మెన్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాల నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ముందస్తుగా అంచనా వేసి ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్, పుష్పాలంకరణలు చేపట్టాలని కోరారు. చలువ పందిళ్లు, క్యూ లైన్లు, తాగునీరు, అన్నప్రసాదాలు, పటిష్ట సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎస్వీ ఆలయ ఎల్.ఏ.సి ప్రెసిడెంట్ ఏ. వి. రెడ్డి, ఏఈవో రమేశ్, టెంపుల్ ఇన్స్పెక్టర్స్ నిరంజన్, హరికృష్ణ, పలువురు అధికారులు, భక్తులు పాల్గొన్నారు.




**ఫిబ్రవరి 10న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం**

ఈ సందర్భంగా తెల్లవారుజామున వేకువ జామున స్వామివారిని మేల్కొలిపి, అనంతరం ఆగమోక్తంగా కార్యక్రమాలు చేపడుతారు. ఉదయం 07.00 గం.ల నుండి 10.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడుతారు.

అనంతరం సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. ఉదయం 11 గం.ల నుండి సాయంత్రం 05.00 గం.ల వరకు సర్వదర్శనానికి భక్తులను అనుమతిస్తారు. ఉదయం 8 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 8 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు. ఉత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ వాహనసేవల ముందు కోలాటాలు, భజన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించనున్నారు.



# బాక్స్ డ్రైన్ పనుల నాణ్యతలో రాజీ పడొద్దు

- **ప్రధాన కార్యదర్శి అరవింద శర్మ**

**రంగారెడ్డి, ఫిబ్రవరి 7 (మనం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం ఎన్టీఆర్ నగర్ డివిజన్ విజయవాడ జాతీయ రహదారీ పై నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనుల నాణ్యత లో రాజీ పడొద్దు అని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. శనివారము స్థానిక నాయకులతో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అరవింద శర్మ మాట్లాడుతూ వర్షపు, మురుగు నీరు జాతీయ రహదారిపై నిలుస్తుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి రావడం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని మాజీమంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా జిహెచ్ఎంసి అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే వెంటనే ఆ సమస్యను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. గత నెలల్లో జిహెచ్ఎంసి అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించగా, బాక్స్ డ్రైనే లైన్ పునర్నిర్మాణ పనులకు దాదాపు రూ. 45 లక్షలతో మంజూరు చేశారు. గత నెలలో ఆ పనులు ప్రారంభమయ్యాయి. ఎన్టీఆర్ నగర్ మెయిన్ రోడ్డు వద్ద రోడ్ వద్ద సమస్య ఏర్పడితే కాంట్రాక్టర్ తో చర్చించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడడం జరిగిందని అరవింద శర్మ తెలిపారు. త్వరలో పనులు పూర్తిచేసుకొని అందుబాటులోకి వస్తుందని తెలిపారు.సమస్య పరిష్కారం అవుతుండడంతో కాలనీ, బస్తీ వాసులు సబితా ఇంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, రామాచారి, సాజిద్, గొడుగు శ్రీనివాస్ ,రామ్ నర్సింహ గౌడ్,కొండ్ర శ్రీనివాస్ కంచర్ల శేఖర్, పెంబర్తి శ్రీనివాస్, అబ్దుల్ రహీం, వాజిద్ పటేల్, రమేష్ కురుమ పాల్గొన్నారు.

# గెలుపు దిశగా మామిండ్ల బాలమణి ప్రచారం

- **గెలుపు దిశగా1వ వార్డ్ సభ్యులు మామిండ్ల బాలమణి**

మేడ్చల్, ఫిబ్రవరి 6( మనం ప్రతినిధి): మేడ్చల్ జిల్లా ఎల్లంపేట మున్సిపల్ పరిధి రావల్ కోల్ గ్రామంలోని 1వ వార్డు అభ్యర్థి మామిండ్ల బాలమణి గెలుపు దిశగా ప్రచారంలో దూసుకెళ్తున్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు దాదాపు నెరవేర్చారని, ఈ సంక్షేమ కార్యక్రమాలు తమ గెలుపునకు పునాది అని అభ్యర్థి మామిండ్ల బాలమణి తెలిపారు. గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ తరపున 1వ వార్డులో పోటీ చేస్తున్న తనకు ఓటే వేసి





గెలిపించాలని కోరుతున్నారు. తనను గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈనెల 11న జరుగు పోలింగ్ లో ప్రజలు పెద్ద ఎత్తున హాజరై

తనను గెలిపించాలని కోరారు. ప్రజల నాడీ ప్రకారం తన గెలుపు ఖాయమని మామిండ్ల బాలమణి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున తనను గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కావలసిన నిధులను సునాయాసంగా తీసుకొస్తానని, గ్రామాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అనుకూలంగా ఉన్నారని పేర్కొన్నారు.

ఇదేవిధంగా డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ తో పాటు, సీనియర్ నేతలు హరి వర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకుల నక్క ప్రభాకర్ రావల్ కోల్ అభివృద్ధికి సిద్ధంగా ఉన్నారని, కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తన ను గెలిపించాలని మామిండ్ల బాలమణి కోరారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి కదిలిన అధికారులు

**షాద్ నగర్, ఫిబ్రవరి 7(మనం న్యూస్):** ఫరూక్ నగర్ మండలం వెలి జర్ల గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి విద్యుత్ శాఖ అధికారులు (డి ఈ )శ్యాంసుందర్ రెడ్డి, (ఏఈ) షణ్ముఖ రెడ్డి, శనివారం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో పాతబడిన విద్యుత్ పోల్స్, రోడ్డుకు అడ్డుగా ఉన్న ఇనుప స్తంభాలు, ప్రమాదకరంగా వేలాడుతున్న కరెంట్ తీగలు, నాణ్యతలేని వైర్లు వంటి సమస్యలను అధికారులకు సర్పంచ్ ఆర్ బాబు నాయక్ క్షుణ్ణంగా వివరించారు. గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలు,ఇళ్ళ పరిసరాలు, పాఠశాల ప్రాంతాల్లో కరెంట్ తీగలు కిందికి వంగిపోవడం, తక్కువ ఎత్తులో ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశముందని అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ...పాత ఇనుపపోల్స్ను తొలగించి కొత్త సిమెంట్ లేదా ఆర్సీసీ స్తంభాలు



ఏర్పాటు చేస్తామని దీని ద్వారా వర్షాకాలంలో షార్ట్ సర్క్యూట్ సమస్య తలెత్తకుండా ఉంటుందని, నాణ్యతలేని తీగలను మార్చి కొత్త కేబుల్స్ వేస్తామని, రోడ్డుకు అడ్డుగా ఉన్న లైన్లను సరిచేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామానికి వ్యవసాయ రైతులకు లో వోల్టేజ్ సమస్య తీరేందుకు ట్రాన్స్ఫార్మర్లను మారుస్తామన్నారు. సమస్యలను ప్రణాళిక బద్ధంగా రూపొందించి, పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ పర్యటనలో గ్రామ ఉప సర్పంచ్ దొడల వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు విద్యుత్ లైన్మెన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో తెలుగు లిటరరీ కాంగ్రెస్-2026

9,10ఫిబ్రవరి, 2026న రూమ్ నెంబర్ 133, ఆర్ట్స్ కళాశాల, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రెండు రోజులపాటు రెండవ తెలుగు లిటరరీ కాంగ్రెస్ జరగబోతోంది. డిజిటల్‌యుగంలో యువరచయితల సాహిత్యసృజన కేంద్రంగా జరగబోతున్న ఈ కాంగ్రెస్‌లో మొత్తం పది సెషన్‌లు ఉంటాయి. ఆర్ట్స్ కళాశాల ముందు బహిరంగ ఆవరణలో కవితా దునియా, కవిత జిందగీ పేర్లతో కవితా పఠనం, గాన/కళా ప్రదర్శనలు జరుగుతాయి. దీంట్లో దాదాపు 40 మంది యువ కవిగాయకులు, జానపద వృత్తికళా ప్రదర్శకులు పాల్గొంటారు. ఈ కాంగ్రెస్‌కు డైరెక్టర్‌గా ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్,ప్రొ.చింతకింది కాశీం కన్వీనర్‌గా తెలుగు శాఖ అధ్యక్షులు, ఆచార్య సాగి కమలాకర శర్మగారు వ్యవహరిస్తారు.

అధ్యక్షులు
**- ప్రొఫెసర్ చింతకింది కాశీం**
తెలుగు లిటరరీ కాంగ్రెస్

## ముందుకు వెళ్తేనే భవిష్యత్తు

ఇంకా ఎన్నాళ్లు చీకటి జ్ఞాపకాలతో జీవిస్తావు?
ముందుకెళ్లే భవిష్యత్తులో పూలబాటను చూడు
ఇకనైనా చీకటి కోణాన్ని వదిలి నడువు
ఈ వర్తమానపు స్వర్ణమయ దారి కనిపిస్తుంది..

కళ్ల వెనుకకు జారిపోయిన కథలు వద్దు
కళ్ల ముందు కదలాడే కావ్యాన్ని సృష్టించు
మబ్బుల్లో సూర్యుడిలా బయటకు వచ్చి
గతాలను పాతాళంలోకి నెట్టేసి చూడు..

కాలం గొలుసుతో నిన్ను ఎవరూ కట్టలేదు
నీ తనువు రెక్కలను ఎవరూ తొలగించలేదు
చీకటి లోకంలో భ్రమల పండుగ ఉంటుంది
నల్లటి వలయాల్లో చిక్కుకుంటే చరిత్ర ఉండదు..

రాత్రి కళ్లు మూస్తే స్వప్న సుందర దృశ్యం
వాస్తవానికి కిరణాల వెలుగు అదృశ్యం
నింగిలో మెరుపులే నిశ్చలంగా ఉండలేవు
కాలం గొంతులో చీకటి వెలుగులు దాగున్నాయి..
పోయిన కాలాన్ని నిందిస్తూ కూర్చోకు
ముత్యాల కోసం కాలంలో మునిగి తేలుతూ
పచ్చని బతుకు పంటకు సంకేతం ఇస్తూ
ప్రతి శ్వాసలో విశ్వాసం నింపి ప్రయాణించు..

**- కొప్పుల ప్రసాద్**
9885066235

# చరిత్రలో ఆదివాసీ తిరుగుబాట్లు



స్వాతంత్రానికి పూర్వం భారతదేశం అంతటా బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా నిరసనలు, ఉద్యమాలు, తిరుగుబాట్లు జరిగాయి. ఈ తిరుగుబాట్లు ప్రధానంగా అస్తిత్వం కోసం, భూమి కోసం, నీళ్ల కోసం, అడవి కోసం, స్వేచ్ఛ కోసం, స్వయంపాలన కోసం, దేశ స్వతంత్రం కోసం జరిగాయి. ఈ పోరాటాలే స్వాతంత్రోద్యమానికి నాంది పలికాయి. విదేశీ పాలకులకు వ్యతిరేకంగా మొట్టమొదట తిరుగుబాట్లు చేసింది ఆదివాసీలు. వారు బ్రిటిష్ వారి కాలంలో దాదాపు 200 పైగా పోరాటాలు చేశారు. సంతాల్ తిరుగుబాట్లు, ముండా తిరుగుబాట్లు, నాగా తిరుగుబాట్లు, మిజోరా తిరుగుబాట్లు, గోండు తిరుగుబాట్లు, కోయ తిరుగుబాటు, మురియా తిరుగుబాట్లు, కొండరెడ్డి తిరుగుబాట్లు, మన్యం తిరుగుబాట్లు, కోల్ తిరుగుబాట్లు, ఖాసీ తిరుగుబాట్లు మొదలైనవి పేర్కొనదగినవి. వీరు చేసిన పోరాటాలను, అపార త్యాగాలను స్మరించుకోవలసిన ఆవశ్యకత ఉంది.

మధ్య భారత దేశంలో కూడా బ్రిటీష్ పాలనుకు వ్యతిరేకంగా ఆదివాసీ ప్రజలు అనేక తిరుగుబాట్లు జరిపారు. ఇక్కడి ప్రజలు బ్రిటిష్ వారు రాకముందు నుండే కాకతీయులు, గంగ వంశీయులు, రెడ్డి రాజులు, కలచూరులు, కుతుబ్ షాహీలు, మరాఠీలు మొదలైన వారితో స్వయం పాలన కోసం అలుపెరుగని పోరాటాలు చేశారు. ముఖ్యంగా బస్తర్ ప్రాంతమంతా మరాఠాలకు, బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా అనేక తిరుగుబాట్లు జరిగాయి.

ఉద్యమాలకు, పోరాటాలకు ఆయువుపట్టు బస్తర్. బస్తర్ సువిశాలమైన దండకారణ్యం. ఈ దండకారణ్యం సహజ సంపదలకు, ప్రకృతి అందాలకు నిలయం. ఇక్కడ కల్లా కపటం ఎరుగని స్వచ్ఛమైన దుర్వా, పార్జా, గోండు, మురియా గోండు, కోయ, మురియా, రాజ్ మారియా, దండమి, భాత్ర, అబుజ్ మారియా, మహ్రా, ధాకర్, పనరా, సింది, కలార్, గోండు, కోయ, దొర్ల, బతర్ మొదలైన ఆదివాసీ తెగలు ఉన్నాయి. వారు భౌగోళికంగా ఇతర ప్రాంతాలతో సంబంధం లేకుండా ఆదిమానవుడి కాలంనాటి అటవీక జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారు.

సరిగ్గా 105 ఏళ్ల క్రితం బస్తర్ చరిత్ర గతినే మార్చిన పోరాటం భుంకాల్ పోరాటం. 1910 ఫిబ్రవరి నెలలో బస్తర్ నేల మీద మునుపెన్నడు జరగని తీవ్రమైన గొప్ప చారిత్రాత్మక పోరాటం ఇది. బస్తర ప్రాంతం నుండి బ్రిటీష్ వారిని తరిమికొట్టాలని లక్ష్యంతో సాయుధంగా ప్రతిఘటించిన పోరాటం భుంకాల్ పోరాటం. భూంకాల్ అంటే గొప్ప ఉపద్రవం, విప్లవం అని అర్థం.

బస్తర్ ప్రాంతంలో బ్రిటిష్ వారు ప్రవేశ పెట్టిన నూతన పాఠశాల విధానం, అవినీతి, కొత్త ఫారెస్ట్ చట్టాలు, టేక్ పద్ధతి, బిసాహ పద్ధతి, వెట్టి చాకిరి, మద్యం లీజు మొదలైన వాటితో ప్రజలు విసుగెత్తిపోయారు. ఈ కారణాలు ఆదివాసి ప్రజల మనోభావాల్ని పూర్తిగా దెబ్బతీశాయి. ఇవే భుంకాల్ పోరాటానికి దారితీసాయి. దానితో పాటు 1908 సంవత్సరంలో పార్జాల పై ప్రభుత్వ అధికారులు సృష్టించిన భయానిక కిరాతక చర్యలు ప్రజలను ఊచకోత కోయడం, పోలీసులు లూటీలు చేయడం, స్త్రీల పైన అత్యాచారాలు, మానభంగాలు చేయడం అనేక సంఘటనలు ప్రజలపైన తీవ్ర ప్రభావం చూపాయి. వీటన్నింటిని భరించలేని ప్రజలు భూంకాల్ పోరాటంలో వేలాదిమంది ఆదివాసీలు పాల్గొన్నారు.

భూంకల్ పోరాటానికి నాయకత్వం వహించింది గుండాధూర్. ఇతడు బయటి ప్రపంచంతో సంబంధంలేని నిరక్షరాస్యుడు అయినా గొప్ప పోరాటాన్ని నడిపిన శక్తివంతమైన వీరుడు. ఇతడు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా నేతనార్ అనే గ్రామం నుండి పోరాటం మొదలు పెట్టాడు. ఊరూరా తిరుగుతూ, ప్రజల్ని చైతన్య చేస్తూ పదివేల మంది సైనికులను తయారు చేశాడు. ఈ ఉద్యమంలో గుండాధూర్ ప్రజలకు ఎండుమిరపకాయలు, మట్టి గడ్డలు, విల్లంబులు, ఈటెలు, బల్లేలు, మామిడి కొమ్మలు పంపిణీ చేయబడుతున్నాయి వాటిని ధరించి రాబోయే భూకంపంలో పాల్గొనాలని సందేశం ఇచ్చాడు. అలాగే ముఖ్యమైన పట్టణాలమీద, కోటలమీద, ప్రభుత్వ కార్యాల మీద పోలీస్ స్టేషన్ మీద దాడులు చేయాలని పిలుపునిచ్చాడు. వారు బస్తర్ ను విదేశీ దాస్య శృంఖలాల నుండి విముక్తి చేయాలని ప్రతిజ్ఞ పూనారు.

బస్తర్ ప్రాంతాన్ని రుద్ర ప్రతాప్ దేవ్ అనే రాజు 84 పరగణాలు కింద పరిపాలన సాగించాడు. ఇతడు 1878లో బ్రిటిష్ ప్రభుత్వం రిజర్వ్ ఫారెస్ట్ చట్టాన్ని అమలులోకి తెచ్చాడు. దీనితో బస్తర్ అడవుల్లో 66% భూములపైన ఆదివాసులు హక్కులు కోల్పోయారు. రిజర్వు ఫారెస్ట్ గా ప్రకటించిన ప్రదేశాల్లో పుల్లలు తీసుకురావలన్న, పశువులు మేపాలన్న ప్రభుత్వం అనుమతి తీసుకోవాలి. ఇలాంటి విషపరిస్థితుల్లో బ్రిటిష్ వారిపై మొదట పార్జాలు తిరుగుబాటు చేశారు. పార్జాల నుండి ప్రారంభమైన భుంకాల్ పోరాట జ్వాలలు బస్తర్ భౌగోళిక ప్రాంతాన్ని విస్తరించింది. ఈ పోరాటానికి దక్షిణ ప్రాంతంలో ఉన్న పార్జాల శక్తి కీలక పాత్ర పోషిస్తే, ఉత్తర ప్రాంతాన ఉన్న మురియాలు శక్తివంతమైన సైన్యంగా మారారు.

ఈ ఉద్యమంలో 46 పరగణాల ప్రజలు చురుకుగా పాల్గొన్నారు. మిగిలిన పరగణాల ప్రజలు పోరాటానికి మద్దతు తెలిపారు. ఈ ఉద్యమం ఇంద్రావతి నది నుండి గోదావరి నది మధ్యలో ఉన్న బస్తరు ప్రాంతం వరకు, జగదల్పూర్ నుండి కోంటా వరకు విప్లవ కెరటం మొత్తం ప్రాంతాన్నంతా కబలించింది. ఈ పోరాటంలో సరిహద్దులో ఉన్న జయపూర్, హైదరాబాద్‌స్టేట్, అహిరీ ప్రాంతాలు కూడా పాలుపంచుకున్నాయి. 910 ఫిబ్రవరి 6 న ప్రారంభమైన భూంకాల పోరాటం ఈ ప్రాంతాన్నంత భూకంప కేంద్రంగా చేసింది. మార్చి 29 వరకు తిరుగుబాటులతో అట్టుడికి పోయింది బస్తర్ ప్రాంతం.



విప్లవకారులు కొద్దిరోజుల పాటు పూర్తి స్వేచ్ఛ అనుభవించారు. బస్తర్ ప్రాంతాన్ని అంతా మకుటం లేని మహారాజులుగా ఏలారు.

ఈ పోరాటంలో గుండాధర్ తో పాటు ప్రచ్ఛన్న నాయకులు కలీంద్రసింగ్, రాణి సువర్ణ కుమారి, బీర్ సింగ్, లాల్ సాహెబ్, బుచ్చ ప్రసాద్ పండిట్ మొదలైన వారు క్రియాశీలక పాత్ర పోషించారు. కలింద్రసింగ్ బ్రిటిష్ పోలీస్ కదలికలను బట్టి యుద్ధ ప్రణాళికలను రచించేవారు. వీరు ప్రభుత్వాన్ని కూలగొట్టడానికి ఉద్యమాన్ని వెనుక నుండి నడిపించారు. ఈ పోరాటంలో గుండాదూర్ సహచరులు డిబ్రిదూర్, కొరియా మరి, జక్రాపెద్ద, రోడా పేడా, హిర్మా పేడా, అయితు మహ్రా, సుకూ మొదలైన వారు వీరోచితంగా పోరాడి జాతి కోసం ప్రాణాలు అర్పించారు. ఈ పోరాటంలో పది వేలు మంది వీరమరణం పొందారు.

ఫిబ్రవరి 6 బస్తర్ ఆదివాసీల విప్లవం విస్పోటనం చెందిన రోజు. అది సంపూర్ణ విప్లవం. అదే రోజు రాత్రి 10 గంటలకు దివాన్ ను పట్టుకోవాలని పథకం వేయగా అతను తప్పించుకొని బస్తర్ విడిసి పారిపోతాడు. విప్లవకారులు ప్రభుత్వ కార్యాలయాల పైన, గోదాముల పైన, మార్కెట్ పైన, భూస్వాముల ఇండ్ల పైన మెరుపు దాడులు చేశారు.

ఫిబ్రవరి 7 నాడు జరిగిన విప్లవకారుల సమావేశంలో గుండాధర్ కీలక పాత్ర వహించి ప్రజలను చైతన్యపరిచాడు. విప్లవకారులు పురాతనమైన గిడం పట్నంను, కుత్రూ పట్టణమును దంతేవాడలో ముఖ్యపట్నాలను స్వాధీనం చేసుకున్నారు.

దండకారణ్యంలో భూకంపం లాంటి తిరుగుబాటు వచ్చిందని తక్షణమే సాయం అవసరం అంటూ బ్రిటిష్ ప్రభుత్వానికి అప్పటి మహారాజు రుద్ర ప్రతాప్ దేవ్ టెలిగ్రామ్ పంపాడు. ఈ విప్లవాన్ని వెంటనే అణచివేయమని కెప్టెన్ గేయర్‌కు బ్రిటిష్ ప్రభుత్వం అప్పగించింది. గేయర్ బెంగాల్, జైపూర్ ప్రాంతాల నుంచి అదనపు బలగాలను రప్పించాడు. వారి ఆధునిక ఆయుధాల ముందు సాంప్రదాయ ఆయుధాలతో పోరాడే విప్లవకారులు నిలవలేకపోయారు. దృఢమైన రాజకీయ నిర్మాణం లేకపోవనందువల్ల, బలమైన రక్షణ స్థావరాలు ఏర్పాటు చేసుకోలేకపోయినందువల్ల భుంకాల్ పోరాటాన్ని బ్రిటిష్ సైన్యం అణచివేచింది.

గుండాధర్ ఆదిమ సంతకు చెందిన వాడు. భారత్ స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదిం చుకున్న మహర్షి. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా గుండదూర్ చేసిన పోరాటాలు ఇప్పటికి బస్తర్ ప్రజలను ఉత్తేజం చేస్తూనే ఉన్నాయి. ఆయనకు మరణం లేదు. ఇంకా ప్రజల హృదయాల్లో జీవిస్తూనే ఉన్నాడు. ఇప్పటికీ భుంకాల్ గీతం పేరుతో విప్లవ గీతం బస్తర్ అడవుల్లో ప్రతిధ్వనిస్తూ ఉంటుంది.

**- డాక్టర్ అరుణ్ కుమార్ అరెం**
9676530496

# తెలంగాణపై కేంద్రం సవతి ప్రేమ...?



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తయ్యాయి. ఒక ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన సందర్భంలో ఈ ప్రాంత ప్రజలు కలలుగన్న అభివృద్ధి, ఆశించిన ఆర్థిక న్యాయం, కోరుకున్న మౌలిక వసతుల విస్తరణ, కేంద్ర ప్రభుత్వంతో సమాన భాగస్వామ్యం ఇవన్నీ ఈ పదేళ్ల ప్రయాణంలో నిజంగా ఎంతవరకు నెరవేరాయి అన్న ప్రశ్న ప్రతి బడ్జెట్ సమయంలో మళ్లీ మళ్లీ ముందుకొస్తోంది. ముఖ్యంగా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రతిసారి తెలంగాణ ప్రజల మనసుల్లో ఉప్పొంగే ఆశలు, బడ్జెట్ ప్రసంగం పూర్తయ్యేసరికి నిరాశగా మారిపోయింది. ఈసారి కూడా అదే జరిగింది. ఆదివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను గమనిస్తే, ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి పదేళ్లు దాటినా తెలంగాణకు దక్కిందేమిటన్న ప్రశ్న మరింత బలపడుతున్నది.

పదేళ్లు గడిచినా తెలంగాణకు రావాల్సిన అనేక కీలక ప్రాజెక్టులు, మౌలిక వసతులు, విద్యా సంస్థలు, పరిశ్రమలు ఇంకా ఫైళ్లలోనే నలుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వివిధ దశల్లో కేంద్రానికి సమర్పించిన ప్రతిపాదనల సంఖ్యను చూస్తే, తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం నుంచి ఆశించిన సహకారం ఎంత కీలకమో అర్థమవుతుంది. దాదాపు 12 విభాగాలకు సంబంధించిన 47 అంశాలు ఇప్పటికీ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఇవేవీ కొత్తగా అడిగినవి కావు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా, తర్వాతి కాలంలో రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ప్రతిపాదనలే ఇవి. హైదరాబాద్ నగరాన్ని కేంద్రంగా చేసుకొని ప్రతిపాదించిన రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టు తెలంగాణ భవిష్యత్ అభివృద్ధికి కీలకమైనది. సుమారు 350 కిలోమీటర్ల పొడవునా చేపట్టాల్సిన ఈ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి రూ.34 వేల కోట్లకు పైగా ఆర్థిక సహాయం కోరబడింది. అలాగే ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్‌ను కలుపుతూ ప్రతిపాదించిన రేడియల్ రోడ్ల అభివృద్ధి ప్రాజెక్టులకు సుమారు రూ.45 వేల కోట్లు అవసరమవుతుందని అంచనా. ఈ ప్రతిపాదనలు ఏళ్లుగా కేంద్రం వద్ద ఉన్నాయి. కానీ బడ్జెట్లో వీటిపై స్పష్టమైన ప్రకటన లేదు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణకు రూ.44 వేల కోట్లకు పైగా కేంద్ర సహాయం కోరినా, ఆ ప్రతిపాదన కూడా పెండింగ్‌లోనే ఉంది. ఇవి కేవలం హైదరాబాద్‌కే పరిమితమైన అభివృద్ధి ప్రాజెక్టులు కాదు. వరంగల్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, హైదరాబాద్ సమగ్ర మురుగు నీటి మాస్టర్ ప్లాన్, మూసీ నది పునరుజ్జీవనానికి సంబంధించిన లింక్ ప్రాజెక్టులు, డ్రై పోర్ట్-గ్రీన్ ఫీల్ ఎక్స్‌ప్రెస్ హైవే వంటి ప్రతిపాదనలు రాష్ట్రవ్యాప్తంగా జీవన ప్రమాణాలు మెరుగుపడేలా రూపొందించినవి. అదేవిధంగా ఆదిలాబాద్, కొత్తగూడెం, వంటి ప్రాంతాల్లో విమానాశ్రయాల అభివృద్ధి, వరంగల్ మామునూర్ ఎయిర్‌పోర్టు పూర్తి స్థాయి కార్యకలాపాలు, కొత్త రైల్వే లైన్లు వంటి అంశాలు తెలంగాణలో ప్రాంతీయ అసమానతలను తగ్గించేందుకు ఎంతో కీలకం. కానీ ఇవన్నీ కేంద్రం నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ఈసారి బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌కు సంబంధించిన హామీలపై కనీస ప్రస్తావన కూడా లేకపోవడం తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరిని మరోసారి బహిర్గతం చేసింది. కేంద్ర బడ్జెట్ మొత్తం ధోరణిని గమనిస్తే, ఇది రాష్ట్రాలకు, ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలకు అనుకూలంగా లేదన్న విమర్శలు బలపడుతున్నాయి. ఆదాయ పన్నులు, జీఎస్టీ ద్వారా వచ్చే ఆదాయాలు తగ్గుతున్నప్పటికీ, కార్పొరేట్ రంగానికి, సంపన్న వర్గాలకు ఇచ్చే పన్ను రాయితీల విషయంలో కేంద్రం వెనకడుగు వేయడం లేదు.గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం వంటి రంగాల్లో కోతలు పడుతున్నాయి. లింగసమానత్వం కోసం కేటాయించే బడ్జెట్లో కూడా వేల కోట్ల రూపాయల కోత విధించ బడింది.

ఈ కోతల ప్రభావం నేరుగా రాష్ట్రాలపై పడుతోంది. కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా రాష్ట్రాలకు వచ్చే నిధులు తగ్గిపోతున్నాయి. జీఎస్టీ పరిహారం, ఆర్థిక సంఘం నిధులు, ఇతర బదలాయింపుల్లో కోతల వల్ల రాష్ట్రాల ఆర్థిక సామర్థ్యం తీవ్రంగా దెబ్బతింటోంది. తెలంగాణ లాంటి రాష్ట్రాలు తమ ప్రజల అవసరాలను తీర్చుకోవాలంటే కేంద్రంపై మరింతగా ఆధారపడాల్సి వస్తోంది. కానీ అదే సమయంలో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు తగ్గిపోవడం రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టే ప్రమాదం ఉంది.

ఇలాంటి పరిస్థితుల్లో ఈసారి తెలంగాణ ప్రజలు బడ్జెట్‌పై ఎక్కువ ఆశలు పెట్టుకోవడానికి ఒక ప్రధాన కారణం ఉంది. కేంద్ర మంత్రివర్గంలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు కీలక నేతలు. ఒకరు కేంద్ర క్యాబినెట్ మంత్రి, మరొకరు కేంద్ర సహాయ మంత్రి. రాష్ట్రం నుంచి ఇంత బలమైన ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ, తెలంగాణకు బడ్జెట్లో ప్రత్యేకంగా చెప్పుకోదగ్గ ప్రయోజనం లేకపోవడం రాజకీయంగా తీవ్రమైన చర్చకు దారి తీస్తోంది. పక్క రాష్ట్రాలకు వేల కోట్ల రూపాయల నిధులు, ప్రత్యేక ప్యాకేజీలు వస్తుంటే, తెలంగాణ మాత్రం సాధారణ పథకాలకే పరిమితమవడం రాష్ట్ర ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. ఇది కేవలం కేంద్ర ప్రభుత్వ వైఫల్యమేనా? లేక రాష్ట్ర నాయకత్వం కూడా తన బాధ్యతను పూర్తిగా నిర్వర్తించలేకపోయిందా? ఈ ప్రశ్నకు సమాధానం వెతకాల్సిన సమయం వచ్చింది. కేంద్రంపై ఒత్తిడి తెచ్చే విషయంలో రాజకీయ భేదాలను పక్కనపెట్టి, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రజలు ఇంతకాలం సహనంతో ఎదురుచూశారు. కానీ ఆ నిరీక్షణకు కూడా ఒక హద్దు ఉంటుంది. కేంద్రం నుంచి హక్కుగా రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు దక్కకపోతే, ఇది కేవలం రాజకీయ అంశంగా కాకుండా ప్రజల ఉద్యమంగా మారే అవకాశం ఉంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, జీహెచ్ఎంసి ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ప్రజలు కేంద్ర ప్రభుత్వ వైఖరిని గమనిస్తారు. ఓట్లు అడిగే సమయంలో అభివృద్ధి, నిధులు, హామీల అమలు అనే ప్రశ్నలు తప్పకుండా ముందుకొస్తాయి.

ఇప్పటికైనా కేంద్రం తెలంగాణను ఒక సాధారణ రాష్ట్రంగా కాకుండా, ప్రత్యేక చారిత్రక నేపథ్యం కలిగిన రాష్ట్రంగా చూడాలి. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం కేంద్రానికి ఉన్న రాజ్యాంగబద్ధమైన బాధ్యత. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా రాజకీయాలకు అతీతంగా, నిరంతరంగా, దృఢంగా తెలంగాణ ప్రయోజనాలను కేంద్రం ముందు నిలబెట్టాలి. తెలంగాణ అభివృద్ధి కోసం పోరాటం కేవలం ప్రభుత్వాల మధ్య లేఖల వరకే పరిమితం కాకుండా, ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది.

ఈ బడ్జెట్ మరోసారి ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పింది. తెలంగాణకు న్యాయం జరగాలంటే, ఆశలతో కాదు, ఒత్తిడితోనే సాధ్యం. హామీలతో కాదు, అమలుతోనే విశ్వాసం ఏర్పడుతుంది. పదేళ్ల తర్వాత కూడా అదే ప్రశ్న మిగిలితే, అది ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా కేంద్రం, తెలంగాణకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రజలు ఆశిస్తున్నారు. ఆ ఆశ నెరవేరుతుందా? లేక మరో బడ్జెట్ వరకు అదే నిరాశ మిగిలిపోతుందా? అన్నది కాలమే తేల్చాలి.

**- మన్నారం నాగరాజు**

# మున్సిపోల్స్‌లో బీఆర్ఎస్ దూకుడు

ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న వేళ అన్ని పార్టీలు ప్రచారంలో నువ్వా నేనా అన్నట్లు జోరు మీద గడప గడప తిరుగుతున్నారు ప్రజల ఆధారణ మాత్రం బీఆర్ఎస్‌కే ఉందని సర్వేలు తెలుపుతున్నాయి. గత ఏడాది, ప్రస్తుతం ప్రవేశ పెట్టిన పార్లమెంట్ బడ్జెట్‌లో తెలంగాణకు తెచ్చిన నిధులు మాత్రం గుండుసున్న, ఏనాడు తెలంగాణ రావాల్సిన నిధులపై నీటి వాటాలపై సమావేశాలలో మాట్లాడింది లేదు కానీ కేంద్ర మంత్రులు, ఎంపీలు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ ప్రగల్భాలు పలుకుచున్నారు. గత పదేళ్లలో మున్సిపాలిటీల అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ పెద్ద పీట వేసింది. మున్సిపాలిటీలను వేల కోట్లతో అభివృద్ధి చేస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరములు గడిచిపోయిన తట్ట మట్టి తీసింది లేదు. ఇప్పుడు జరిగే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ బీజేపీకి డిపాజిట్ గల్లంతు అయితే అభివృద్ధి పైన దృష్టి సారిస్తాయి. కేంద్రం నుండి రాష్ట్రం నుండి రావలసిన నిధులు కేంద్రీయ విద్యాలయాలు వంటివి వచ్చే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ఫలితాలు వన్‌సైడ్ వస్తే ఎన్నికైన ప్రజా ప్రతినిధులు తమ గళంతో కాంగ్రెస్ బీజేపీతో కొట్లాడి మున్సిపాల్టీలను అభివృద్ధి చేస్తారు. మూడేండ్ల తర్వాత వచ్చే సాధరణ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ప్రభంజనంతో అధికారంలోకి వస్తుంది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే నిత్యము ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్ట, నష్టాలలో అండగా ఉంటూ ధైర్యము నింపేవారు కావునా ఏ ఇంటికి వెళ్లిన ఓటర్లు నీరాజనాలు పలుకుచున్నారు. రోజురోజుకు ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో కాంగ్రెస్, బీజేపీ భయపడుతూ సాధ్యపడని హామీలు ఇచ్చి నోటుతో ఓటు కొనాలి అని చూస్తున్నారు. జనాలు మాత్రం విద్యా వంతులు, మేధావులు అభివృద్ధి, సంక్షేమంపై అవగాహన ఉన్నారు. గత పదేళ్లలో జరిగిన అభివృద్ధికి ఈ రెండేండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసినా విధ్వంసాన్ని భేరీజు వేసుకుంటారని ఆశిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు, నాలుగు వందల ఇరవై హామీలు అమలు కాలేదని ఇంటికి ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను నిలదీస్తున్నారు. బీజేపీ నాయకులు అయితే పేరు గొప్ప ఊరు దిబ్బా అన్నట్లు ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎంపీలు ఉన్న రాష్ట్రానికి మాత్రం ఒక్క రూపాయి తెచ్చింది లేదు. ప్రజలు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచికి అభివృద్ధికి ఓటు వేస్తారని కోరుకుంటూ బీఆర్ఎస్ పార్టీ అఖండ మెజార్టీతో విజయ ఢంకా మోగిస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ మున్సిపల్ ఎన్నికలలో ఏలాగైనా గెలవాలని కాంగ్రెస్ పార్టీ అధికారం అడ్డుపెట్టుకొని ముందుకు పోతున్న కాంగ్రెస్‌కు మాత్రం బూతు స్థాయిలో ఓటు బ్యాంక్ మందగిస్తుందనే చెప్పాలి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్ర నాయకులు తెలంగాణకు వచ్చి అనేక హమీలు, గ్యారంటీలు, డిక్లరేషన్‌లతో ప్రజలను నమ్మించి ఓట్లు రాబట్టు కొని ఇప్పుడు ముఖం చాటుతున్నారు. తెలంగాణలో సంబడ జాతులకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకి దక్కుతుంది. కాంగ్రెస్, బీజేపీకి బాస్ లు ఢిల్లీలో ఉంటారు బీఆర్ఎస్‌కు మాత్రం తెలంగాణ ప్రజలే బాస్‌లు కాబట్టి బీఆర్ఎస్ పార్టీ ఉన్నంత కాలం తెలంగాణ మేలు కోసమే పని చేస్తుంది. అదే నమ్మకం ప్రజలకు కూడా ఉంది. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గులాబీ జెండా ఎగురుతుందని ఆశిస్తున్నాము.

**- మిద్దె సురేష్**
బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు
9701209355

# వైభవంగా శ్రీశైల బ్రహ్మోత్సవాలు

తెలుగు నేలపై కొలువైన దివ్యక్షేత్రం శ్రీశైలం. జ్యోతిర్లింగం, శక్తి పీఠం ఒకే గిరి శృంగం మీద వెలసిన పరమ పవిత్ర స్థలంగా భాసిల్లుతున్న క్షేత్రం. పన్నెండు జ్యోతిర్లింగాలలో రెండవది, శ్రీభ్రమరాంబా దేవికి నెలవైన శక్తిపీఠం. శైవక్షేత్రాల్లో తలమానికం. మల్లికార్జున మహాలింగ చక్రవర్తి కొలువై ఉండి, సకల లోకారాధ్యంగా, త్రైలోక్య పూజితంగా విరాజిల్లు తున్నది. బ్రహ్మగిరి, విష్ణుగిరి, రుద్రగిరి అనే మూడు పర్వతాలకు పాదాభివందనం చేస్తూ వేదఘోషను ప్రతిధ్వనింప చేస్తూ, పాతాళగంగ నామాంకిత అయిన కృష్ణవేణీనది ఈ ప్రదేశంలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్నది. అష్టాదశ పురాణాల్లోనూ భారత రామాయణాది ఇతిహాసాల్లోనూ శ్రీశైల వైభవం వర్ణించ బడింది. కృతయుగంలో హిరణ్యకశిపుడు శ్రీశైలాన్ని తన పూజా మందిరంగా చేసుకొన్నాడు. పురాణాల ప్రకారం సీతారాములు ప్రతిష్ఠించిన సహస్ర లింగాలు, పాండవులు భక్తితో స్థాపించిన సద్యోజాత లింగం, పంచపాండవ లింగాలు పూజార్హత కలిగి అలరారుతున్నాయి. సంస్కృత, ఆంధ్ర, కన్నడ, మరాఠీ గ్రంథాల్లో ఈ క్షేత్రాన్ని గురించిన వర్ణనలున్నాయి. పలు భాషల కవులు క్షేత్ర ప్రాధాన్యతను అభివర్ణించారు. స్కాంద పురాణంలోని శ్రీశైల ఖండం, ఈ క్షేత్ర మహత్తును వివరిస్తోంది. ఈ క్షేత్ర ప్రశాంతతకు ముగ్ధులైన ఆది శంకరులు కొంత కాలం ఇక్కడ తపస్సు చేసి, శివానంద లహరిని రచించి, మల్లి కార్జునుడికి సమర్పించి, భ్రమరాంబ సన్నిధిలో శ్రీ చక్రాన్ని ప్రతిష్ఠించారు. శ్రీశైల క్షేత్రాన్ని దర్శించి ఇక్కడి మఠాలలో ఉన్న సాధకులు, యోగుల వసతి కోసం క్రీస్తుపూర్వం నుంచి అనేక రాజవంశాలు ఎన్నో దానాలను గావించి నట్లు శిలాశాసనాలు, చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఇక్ష్వాకులు, శాతవాహనులు, విష్ణుకుండినులు, పల్లవులు, రాష్ట్ర కూటులు, చాళుక్యులు, కాకతీయులు, రెడ్డిరాజులు, విజయనగర సామ్రాజ్యాధీశులు, భ్రమరాంబికా సమేతులైన మల్లికార్జునుణ్ణి దర్శించి భక్తుల సౌకర్యాలకు ఎన్నో ఏర్పాట్లు, అశేష వస్తుసంపదలు సమర్పించారు.

శ్రీశైలంలో పంచ మఠాలు ప్రాచీన మైనవి. మొదటిదైన ఘంటామఠం - శ్రీశైల ఆలయానికి వాయువ్య దిశగా ఉంది. శివ సాధకుడైన ఘంటాకర్ణ సిద్దేశ్వరుడు తన శిష్యులతో కలిసి దీనిని ఏర్పాటు చేశారు. రెండోదైన విభూతి మఠం, శ్రీకృష్ణ దేవరాయల కాలపు వీరశైవుడైన శాంతి మల్లయ్య అనే వ్యక్తి పేరు మీదుగా ఏర్పడినట్లు పరిశోధనలు వివరిస్తున్నాయి. మూడోదైన రుద్రాక్ష మఠాన్ని మల్లి శంకరస్వామి అనే భక్తుడు నిర్మించాడని తెలుస్తోం ది. ఇక్కడికి వచ్చే భక్తులకు అతడు రుద్రాక్షలను పంచిపెడు తుండేవాడని స్థానికులు చెబుతుంటారు. నాలుగోదైన సారంగ మఠాన్ని సారంగేశ్వరముని నిర్మించాడని చరిత్ర చెబుతోంది. దీనికి సంబంధించిన లిఖిత ఆధారంగా క్రీ.శ.1585 నాటి శాసనం మఠంలో లభ్యమైంది. అయిదోదైన నంది మఠంలో నందికేశ్వరుడు అనే యోగి సుదీర్ఘకాలం జీవించాడు. ఇది ఘంటా మఠానికి వైపు ఉండేది. ఇవే కాకుండా శ్రీశైలంలో పలు మఠాలు ఉండేవి. వాటిలో వీరశైవ సిద్ధాంత భిక్షావృత్తి మఠం ప్రసిద్ధమైంది. క్రీ.శ. 1518లో దీనిని సిద్ధ భిక్షావృత్తి భార్య, శిష్యుడు పర్వతయ్యలు ఏర్పాటు చేసినట్టుగా తెలుస్తోంది. దీనికి చాలాకాలం ముందే 3వ కుళోత్తుంగ చోళుడు ఒక మఠాన్ని క్రీ.శ. 1178-1216 మధ్య కాలంలో ఏర్పాటు చేసినట్టుగా చరిత్ర చెబుతోంది. వటసిద్ధి మఠం, చంద్రమఠం, కమరీ మఠం అనే మఠాలు భక్తులకు అన్నవసతి ఏర్పాటు చేసినట్టుగా తెలుస్తోంది. ఇంకా అనేక మఠాలు పదహారో శతాబ్దికి పూర్వం నుంచే ఇక్కడ ఉన్నాయి.



ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న శ్రీశైల క్షేత్రంలో ఫిబ్రవరి 8తేదీ నుండి నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా 8న ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీశైలం క్షేత్ర మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామి, అమ్మవార్లకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు అందజేస్తారు. 15వ తేదీన మహా శివరాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు. ప్రభోత్సవం, నంది వాహన సేవ. లింగోద్భవ కాలంలో మహారుద్రాభిషేకం, కళ్యాణోత్సవం నిర్వహించ నున్నారు. ఈ ఉత్సవాల్లో స్వామి వారు వివిధ వాహనాలను అధిరోహించి, తిరు వీధుల్లో ఊరేగుతూ భక్తులకు అనుగ్రహం కలిగిస్తారు. ప్రత్యేకించి మహాశివరాత్రి నాడు స్వామి వారికి ప్రభోత్సవం, నందివాహన సేవలతో పాటు అనేక విశేష కార్యక్రమాలను నిర్వహిస్తారు. భక్తుల రద్దీ కారణంగా స్వామి వారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఉంటుంది. జ్యోతిర్ముడి కలిగిన శివ స్వాములకు మాత్రమే నిర్దిష్ట వేళల్లో ఉచిత స్పర్శ దర్శనానికి అవకాశం ఉంటుంది.

**ఫిబ్రవరి 8తేదీ నుండి 18 వరకు**

**- రామ కిష్టయ్య సంగన భట్ల**
9440595495

# మున్సిపాలిటీల్లో ఎన్నికల కోలాహలం

- ప్రధాన పార్టీల వ్యూహాలు
- అభ్యర్థుల గెలుపు కోసం ముమ్మర ప్రచారం
- సాంప్రదాయ పద్ధతులతో పాటు కొత్త టెక్నాలజీలో ప్రచారం
- ఓటర్లను ఆకర్షించడానికి భారీ హామీలు






**హుజురాబాద్, ఫిబ్రవరి 7 (మనం న్యూస్):** హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో ఎక్కడ చూసిన ఎన్నికల కోలాహలంతో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ప్రస్తుతం తారస్థాయికి చేరుకుంటుంది. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయం మరింత వేడెక్కుతుంది. అభ్యర్థులు ఓటర్లను ఆకర్షించడానికి సాంప్రదాయ పద్ధతులతో పాటు కొత్త టెక్నాలజీని కూడా ఉపయోగిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచార గడువు సోమవారం సాయంత్రంతో ముగియనుండడంతో వాతావరణం మరింత వేడెక్కి పోటీలో ఉన్న అభ్యర్థులు నువ్వా నేనా అన్నట్లు పోటాపోటీగా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇంటింటికి తిరుగుతూ, మైకుల్లో ప్రచారం చేస్తూ, పోస్టర్లు అతికిస్తూ ఓటర్లను వ్యక్తిగతంగా కలుస్తున్నారు. ఈ ప్రత్యక్ష ప్రచారం ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ హామీలు ఇస్తున్నారు. ఈ సారి ఎన్నికల్లో అభ్యర్థులు సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. వాట్సాప్ గ్రూపులు, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ ద్వారా తమ సందేశాలను, హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. కొందరు అభ్యర్థులు ఓటర్లను ఆకర్షించడానికి భారీ హామీలను సైతం ఇస్తున్నారు. ప్రధాన పార్టీల వ్యూహాలు... మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ లు తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి ప్రత్యేక వ్యూహాలతో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నాయి. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. ఆ దిశలో గత నాలుగు రోజుల క్రితం జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలలో కార్నర్ సమావేశాలు ఏర్పాటు చేసి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. తమ పార్టీ అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించి జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలను తమకు అప్పగిస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సైతం తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రత్యేక కార్యచరణతో ముందుకు సాగుతున్నారు. జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీల పరిధిలలోని వార్డులలో ర్యాలీలు తీస్తూ, కార్నర్ సమావేశాలు నిర్వహిస్తూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్లలో రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడాన్ని ఆయా వార్డుల ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ మాత్రం తమ పార్టీ అభ్యర్థులను గెలిపించి హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలంటూ వార్డులలో ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు.ప్రస్తుతం ఎన్నికల సంఘం ఖర్చుల పర్యవేక్షణతో సహా కఠినమైన నిబంధనలను అమలు చేస్తుండడంతో నిబంధనలు ఉల్లంఘిస్తే అనర్హత వేటు పడే అవకాశం ఉంది. మొత్తం మీద జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రచారం హోరాహోరీగా, విభిన్న పద్ధతులలో జరుగుతోంది.

**అభ్యర్థుల గెలుపు ఓటమిలలో కీలకంగా మారనున్న స్వతంత్ర అభ్యర్థులు**

మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని గత కొంతకాలంగా కలలుగన్న ప్రధాన పార్టీల నాయకులకు ఈసారి జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో టిక్కెట్టు దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికలలో ఒక్కో ఓటే కీలకం కానున్న నేపథ్యంలో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నవారు కొన్ని ఓట్లను చీల్చే అవకాశం ఉండడంతో ఆ ఓట్లు ఎవరికి నష్టం చేకూరుస్తాయో అర్థం కాని పరిస్థితి నెలకొంది. కొన్ని వార్డులలో స్వతంత్ర అభ్యర్థులు గెలిచే అవకాశం ఉండడంతో మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో స్వతంత్ర అభ్యర్థుల మద్దతు కీలకంగా మారనుంది.

# బీసీ స్టడీ సర్కిల్ కరీంనగర్ ఐఈఎల్ టీఎస్ అవగాహన

- జిల్లా వెనుకబడిన తరగతులు అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి

పెద్దపల్లి, ఫిబ్రవరి 07 (మనం ప్రతినిధి): ఈనెల 9న బీసీ స్టడీ సర్కిల్ కరీంనగర్ ఐ ఈ ఎల్ టీ ఎస్ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని వెనుకబడిన తరగతులు అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ స్టడీ సర్కిల్ కరీంనగర్ లో ఐ ఈ ఎల్ టీ ఎస్ ఉచిత కోచింగ్ పై ఓరియంటేషన్ ప్రోగ్రామ్ డిగ్రీ పాసైన విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు కీలకమైన ఐ ఈ ఎల్ టీ ఎస్ (ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టెస్టింగ్ సిస్టమ్) ఉచిత కోచింగ్ పై ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ఈనెల 9వ తేదీన సోమవారం బీసీస్టడీ సర్కిల్ కరీంనగర్ లో ఈ శిక్షణకు నిర్వహిస్తున్న మనీ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తప్పక హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విదేశాలలో విద్య, ఉద్యోగం ఆంగ్ల భాష నైపుణ్యాలను అంచనా వేసే అంతర్జాతీయ పరీక్ష పై విదేశాలలో ఉన్న అత్యున్నత విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు గల అవకాశాలను, వాటికి కావాల్సిన స్కిల్స్ పై అవగాహన కార్యక్రమం ఉంటుందని, జిల్లాలోని డిగ్రీ పాసైన విద్యార్థులు, ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు ఐ ఈ ఎల్ టీ ఎస్ ఉచిత కోచింగ్ కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు నేరుగా తమ దరఖాస్తులను బిసి స్టడీ సర్కిల్ కరీంనగర్ లో టెన్త్, ఇంటర్, డిగ్రీ, కులం, ఆదాయం సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, పాస్పోర్టు సైజ్ ఫోటోస్ రెండు సంబందిత ధ్రువపత్రాలతో నేరుగా అందజేయాలని, మరిన్ని వివరాలకు 040- 24071178, 0878- 2268686 నెంబర్లు యందు సంప్రదించాలని వెనుకబడిన తరగతులు అభివృద్ధి శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ఫిబ్రవరి 07 (మనం ప్రతినిధి):** విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రంగంపల్లి లోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్ లో ప్రాథమిక తరగతి ఉపాధ్యాయులతో ఎఫ్.ఎల్.ఎన్ అమలు పై జిల్లాలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, జిల్లా, మండల విద్యాధికారులు తో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పిల్లలకు చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ వంటి కనీస విద్యా ప్రమాణాలు ప్రతి విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. జిల్లాలో మిడ్ లైన్ పరీక్షా ఫలితాలతో పిల్లలు చదువుతున్నప్పటికి చదివింది అర్థం చేసుకోవడంలో కొంత వెనుకబడి ఉన్నట్లు గమనించామని, పిల్లలకు చదివింది అర్థమయ్యే గ్రహణ శక్తి అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి రోజూ ప్రత్యేకంగా రీడింగ్ కోసం సమయం కేటాయించినప్పటికి కొంత వెనుకబడి ఉన్నామని, ప్రత్యామ్నాయ ప్రణాళికలు అమలు చేస్తూ మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రాథమిక విద్యార్థులో సరైన విద్యా ప్రమాణాలు ఉన్న విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉందని, ఇది చాలా ఆందోళనకర పరిస్థితులను సూచిస్తుందని కలెక్టర్ తెలిపారు.ఒకటిన్నర నెల తర్వాత జరిగే తుది పరీక్షల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాల వివరాలను సరిగ్గా నమోదు చేయాలని అన్నారు. మనం ఎక్కడ వెనుకబడి ఉన్నామో గమనించి అక్కడ మన పిల్లలు ఇంప్రూవ్ అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.

పాఠశాల తరగతి గదిలో ఉన్న విద్యార్థులలో కనీసం 80 శాతం పిల్లలకు చదవడం , 60 శాతం రాయడం, 90 శాతం నెంబర్ ల గుర్తింపు , 80 శాతం బేసిక్ మ్యాథ్స్ ప్రమాణాలు అందేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు ఏ రంగంలో వెనుకబడి ఉన్నారో గమనించి అక్కడ అధిక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. ఎం.ఈ.ఓ లు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు క్రమం తప్పకుండా పాఠశాలలను సందర్శించి, ఎఫ్.ఎల్.ఎన్ (తొలిమెట్టు) కార్యక్రమం అమలవుతున్న తీరును నిరంతర పర్యవేక్షించాలని, పాఠశాల విద్య లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా వారి సామర్థ్యాలు మేరుగుపడతాయని కలెక్టర్ అన్నారు. విద్యార్థులకు బోధనా ఉపకరణాలు సులభంగా అర్థమయ్యేలా టి.ఎల్.ఎమ్ ను విద్యార్థులు వినియోగించుకోవాలని ,పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయుల చర్యలు తీసుకోవాలి కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ నరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి శారద, ప్లానింగ్ సెక్టోరియల్ ఆఫీసర్ మల్లేష్ గౌడ్ ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ఫిబ్రవరి 7 (మనం ప్రతినిధి):** సమాచార ,పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026-28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల గడువు 28-02-2026 తో ముగియనున్నందున, అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం సమాచార, ప్రజాసంబంధాల కమిషనర్, హైదరాబాద్ వారికి పంపించాలని సూచించారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి సమర్పించాలన్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార ,పౌర సంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జిల్లా స్థాయిల జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డు కోసం ఆన్ లైన్ దరఖాస్తుల సమర్పణ తేదీ 09-02-2026 నుంచి ప్రారంభం అవుతుందని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న దుద్దిల్ల



**మంథని ఫిబ్రవరి 7 (మనంన్యూస్)** మంథని మున్సిపాలిటీ పరిధిలోని కూచిరాజ్పల్లిలో శనివారం మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు బలపరిచిన 5వ వార్డు అభ్యర్థి ముస్కుల సయేందర్ రెడ్డిని చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కూచిరాజ్పల్లి ప్రజలను కోరారు. అనంతరం 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వేముల లక్ష్మి సమ్మయ్య చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమం,అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుందని,మంథని పట్టణ అభివృద్ధి చేసుకుంటూ ముందుకెళ్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు, పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్
- సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రం పరిశీలన



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 7(మనం ప్రతినిధి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విధులకు హాజరయ్యే వారు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ కోసం సిద్ధం చేసిన ఫారాలను పరిశీలించారు. అక్కడ ఉన్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని, 8వ తేదీ ఆదివారం కూడా ఓటు హక్కు వినియోగించుకో వచ్చని స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించు కునేవారు సంబంధిత ఫారాలు అన్ని జత చేసి తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు. పరిశీలనలో నోడల్ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలి



**జగిత్యాల ఫిబ్రవరి 07(మనం ప్రతినిధి):** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కోరుట్ల మున్సిపల్లో పోలింగ్ మెటీరియల్ను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలకు పంపించాల్సిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్లు తదితర సామగ్రిని తనిఖీ చేశారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని అధికారులకు సూచించారు. పోలింగ్ రోజున ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ మెటీరియల్ భద్రత, రవాణాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది శిక్షణ పూర్తిగా జరిగిందా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. మాక్ పోలింగ్ ప్రక్రియను సరిగా నిర్వహించాలని తెలిపారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా జరగాలని ఆకాంక్షించారు. అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, ఎన్నికల అధికారులు, ఎన్నికల సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించాలి



**జగిత్యాల, ఫిబ్రవరి 07(మనం ప్రతినిధి):** భీమారం మండల తహసీల్దార్ కార్యాలయం ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో దరఖాస్తు లను పెండింగ్ లేకుండా వెంటవెంటనే పరిశీలించేలా జిపిఓ లకు మార్గదర్శకం చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ అన్ని గ్రామాల్లో సవ్యంగా జరిగేలా చూసే విధంగా బి ఎల్ వో లకు తగు సూచనలు జారీ చేయాలని ఆదేశించారు. భీమారం తహసీల్దార్ రవి కిరణ్, రెవెన్యూ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు
# పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ



**పెద్దపల్లి, ఫిబ్రవరి 07 (మనం ప్రతినిధి):** ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం నగరపాలక సంస్థ ఓటర్ జాబితాలో ఓటరు నమోదు కాబడి మున్సిపల్ ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఫిబ్రవరి 7, 8 తేదీలలో అవకాశం కల్పించడం జరిగిందని, ఎన్టిపిసి టిటిఎస్లోని ఎంప్లాయ్ డెవలప్మెంట్ సెంటర్ మిలీనియం హాల్లో పోస్టల్ బ్యాలెట్, ఓటు హక్కు వినియోగించుకోవడానికి ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. ఫిబ్రవరి 7,8 తేదీలలో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం పని చేస్తుందని, పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకునే వారు నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తు పూరించి ఓటరు గుర్తింపు కార్డు ఎంప్లాయ్ గుర్తింపు కార్డు ఎన్నికల విధుల కేటాయింపు ఉత్తర్వులు జత పరిచి సమర్పించాలని, ఈ అవకాశాన్ని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# లగిశెట్టి రాజయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

- మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ



**మంచిర్యాల,ఫిబ్రవరి07(మనంన్యూస్):**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఉధృతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా 17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లగిశెట్టి రాజయ్యకు మద్దతుగా కాంగ్రెస్ నాయకురాలు మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సురేఖమ్మ మాట్లాడుతూ.. రాజయ్య గెలుపుతో 17వ డివిజన్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో మంచిర్యాల నియోజకవర్గం గత 10 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందుతోందని ఆమె పేర్కొన్నారు. మార్కెట్ ఏరియాలో విశాలమైన రోడ్ల నిర్మాణం చేపట్టడంతో పాటు లక్సెట్టిపేటలో అత్యాధునిక ఆసుపత్రి, పాఠశాలల నిర్మాణం చేపట్టారని తెలిపారు. అలాగే మంచిర్యాలలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేలా కొత్త ఆసుపత్రి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు.నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి కోసమే మున్సిపాలిటీని కార్పొరేషన్గా మార్చారని, ఆరోగ్యం సహకరించని పరిస్థితుల్లో కూడా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు స్వయంగా అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్నారని సురేఖమ్మ కొనియాడారు. 17వ డివిజన్ అభ్యర్థి అయినా రాజయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, 17వ డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మెల్యే విస్తృత ప్రచారం

- ఏడు, ఎనిమిది వార్డుల కౌన్సిల్ అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధికి బాటలువేస్తా...ఎమ్మెల్యే
- అధికారం మనదే, ప్రజా పాలనలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- ఏడో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అనంత అలివేలమ్మ గోపాల్ రెడ్డి,
- ఎనిమిదో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బాదం పరమేష్ లను అత్యధిక మెజార్టీతో గెలిపించండి
- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి





ఉమ్మడి మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 7 (మనం బ్యూరో): ఉయ్యాలవాడలో కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ అభ్యర్థులుగా 7వ. వార్డు నుండి అనంత అలివేలమ్మ గోపాల్ రెడ్డి, 8వ. వార్డు నుండి బాదం పరమేశ్వరులను అత్యధిక మెజార్టీతో గెలిపించి మీ ఉయ్యాలవాడ నుండి కానుకగా పంపించాలని ఎమ్మెల్యే డ్యాక్టర్ కూర్చుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. శుక్ర, శనివారంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి 7, 8వ. వార్డులలో ప్రచారంలో పాల్గొన్నారు. ముందుగా ఆయా వార్డులను ఎమ్మెల్యే ప్రతి ఇంటింటిని తట్టి ఓటర్ మహాశయుల దగ్గరికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఓటర్ మహాశయులకు వివరించారు. అభివృద్ధి మరింత అద్భుతంగా జరగాలంటే మీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు అభ్యర్థులుగా నిలబడ్డ అనంత అలివేలమ్మ గోపాల్ రెడ్డి, బాదం పరమేశ్వరులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుచూపుతో వెళ్తున్నారన్నారు. గడిచిన రెండేళ్లలో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్లు, ఉచిత విద్యుత్, రైతు భరోసా, మహాలక్ష్మి, గృహలక్ష్మి తదితర పథకాలు ప్రజలకు చేరవేస్తుందని గుర్తు చేశారు. మన ఉయ్యాలవాడ మరింత అభివృద్ధి చెందాలంటే మీ కౌన్సిలర్స్ అభ్యర్థులుగా నిలబడ్డ 7, 8 వార్డులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మన పైన ఎంతైనా ఉందన్నారు. ప్రజలు ఆశీర్వదించి వారిని గెలిపించండి అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడానికి నేను ముందుంటానని ఆయా అవార్డు ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజా పాలనలో మరింత అభివృద్ధి చెందే విధంగా ముందుకు వెళ్దాం అన్నారు. ప్రతిపక్ష పార్టీల మాటలకు నమ్మి మీ అమూల్యమైన ఓటు వేసి మోసపోవద్దని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ముఖ్య నాయకులు, పట్టణ నాయకులతో పాటు కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు,పెద్దలు తండోప ఎతండాలుగా అధిక సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు.

# జగ్గారెడ్డి మాటంటే మాటే




- సంగారెడ్డిలో అన్ని వార్డులు గెలిపిస్తే 300 కోట్ల తీసుకువస్తా.

సంగారెడ్డి, ఫిబ్రవరి 7 మనంప్రతినిధిః సంగారెడ్డి మున్సిపాలిటీలో 38 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించినట్లయితే ప్రతి వార్డు 8 కోట్ల రూపాయలు 300 కోట్లతో సంగారెడ్డి పట్టణాన్ని సుందరీకరిస్తానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు శనివారం నాడు స్థానిక సంగారెడ్డి గంజి మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి వార్డుకు 8 కోట్ల చొప్పున 300 కోట్లతో సంగారెడ్డి పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని నేను ఎమ్మెల్యే లేకున్నా పనులు చేయిస్తానని ఇకముందు కూడా చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు గతంలో 5500 మందికి ఇళ్ల స్థలాలు సర్టిఫికెట్లు ఇచ్చిన స్థలాలు లేనివారికి కూడా 80 గజాల చొప్పున ఇస్తానని హామీ ఇచ్చారు ఈ విషయమై సీఎం రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడానని అన్నారు రాహుల్ గాంధీ నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి పథకాలని అమలు చేస్తున్నారని తెలిపారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఫ్రీ బస్సులో మహిళలు ప్రయాణం చేస్తున్నారని . 60 మంది ఎక్కే బస్సులో వందమంది మహిళలు ఎక్కితే గొడవలు కావా? అని ప్రశ్నించారు ప్రతిపక్షాలు దీనిని కావాలని రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు . ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా అంచలంచెలుగా అన్ని పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు ఉచిత విద్యుత్ ఆరోగ్యశ్రీ ఇందిరమ్మ ఇల్లు ఇలా సంక్షేమ పథకాలు ఎన్నో అమలు అవుతున్నాయని తెలిపారు. నేను మళ్ళీ చెప్తున్నా నిర్మల జగ్గారెడ్డి సంగారెడ్డి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తుందని నేను తెలంగాణ మొత్తం తిరుగుతా కానీ సంగారెడ్డి లో మాత్రం ప్రచార చేయబోనని మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.

## చికిత్సపొందుతూ వ్యక్తి మృతి



ములుగు, ఫిబ్రవరి 7(మనంన్యూస్)ః చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన ములుగు పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం... వర్గల్ మండలం శాకారం గ్రామానికి చెందిన మల్లయ్య శుక్రవారం తన సొంత ట్రాక్టర్ మీద వ్యవసాయ పనుల నిమిత్తం బొమ్మరాజుపేటకు వెళ్లాడు. తిరిగి సాయంత్రం ఏడున్నర గంటలకు బొమ్మరాజ్ పేట నుండి తన గ్రామానికి వస్తుండగా మార్గ తునికి బొల్లారం గ్రామ శివారులో రమేష్ ట్రాక్టర్ ను అతివేగంగా అ జాగ్రత్తగా నడుపుతూ అదుపుతప్పి ట్రాక్టర్ పై నుండి కిందపడ్డాడు. తీవ్ర గాయాలు అయినాయని తెలువక వెంటనే కుటుంబ సభ్యులు వచ్చి ఆర్ వి ఎం ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందాడు. మృతుడి కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ తెలిపారు.

# శ్రీకాంతన్న గెలుపు కోసమే మా ఎండబెట్ల గ్రామ ప్రజల ప్రయాణం

- ప్రజల హృదయాలను గెలుచుకుంటున్న బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి
- ఒకటో వార్డు బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వంగ శ్రీనాథ్ గౌడ్







ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఫిబ్రవరి 7 (మనం బ్యూరో)ః ప్రజా సేవకుడు, ఆపదలో ఉంటే అక్కున చేర్చుకునే మంచి మనసున్న యువ నేత, పిలిస్తే పలికే గడుసున్న యువ నాయకుడు ఎండబెట్ల గ్రామ ఒకటో వార్డు బిజెపి పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థిగా వంగ శ్రీనాథ్ గౌడ్ కేటాయించడం పట్ల వార్డు ప్రజలు పెద్ద ఎత్తున బ్రహ్మరథం పలుకుతూ, ప్రచారంలో గ్రామస్తులు ఆయన గెలుపు కోసం ముందుకు వెళ్తున్నారు. వంగ శ్రీనాథ్ గౌడ్ గెలుపే లక్ష్యంగా బిజెపి పార్టీ ముఖ్య నాయకులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. శనివారం 1వ. వార్డులో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలకు దీటుగా ప్రచారం కొనసాగిస్తూ ప్రతి కడప గడప తిరుగుతూ బిజెపి పార్టీ కమలం గుర్తుపైన ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. బిజెపి పార్టీకి రోజురోజుకు ప్రజాధరణ పెరగడంతో అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు సవాల్ గా మారుతూ ప్రచారంలో ముందు వరుసలో దుసుకువెళ్తున్నారు. ప్రజలు శ్రేయస్సు కోసం పాటుపడే వ్యక్తికి మా ఓటు వేసి గెలిపిస్తామని ఒకటో వార్డు ప్రజలు ముక్తకట్టంతో అంటున్నారు. ఎండబెట్ల అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ తోనే సాధ్యమవుతుందని కౌన్సిలర్ అభ్యర్థి తెలిపారు. ఎండబెట్ల ఒకటో వార్డు లో బిజెపి పార్టీకి పట్టం కట్టండి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని ప్రజలకు ప్రచారంలో తెలుపుతూ వివరించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలతో వార్డును మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దిలీప్, జిల్లా ఇన్చార్జి సుదర్శన్, బూత్ కమిటీ సభ్యులు రాము, నాగరాజు, ఖానాపురం సర్పంచ్ ఇందిరా, జగ్గలపల్లి శ్రీశైలం, డాన్స్ మాస్టర్ పావని గౌడ్, రాము, సౌజన్య, లక్ష్మణులతో వార్డు ప్రజలు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు గజ్వేల్‌లో చేదు అనుభవం





- హరీష్ రావు పర్యటనను అడ్డుకున్న ఆర్ అండ్ ఆర్ కాలనీవాసులు
- రెండు వర్గాల మధ్య తోపులాట

సిద్ధిపేట, జనవరి 7 మనంప్రతినిధిః మల్లన్న సాగర్ ముంపు గ్రామాల్లో రాజకీయం వేడెక్కింది. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తమ కాలనీలో బిఆర్ఎస్ నాయకులు తిరగవద్దని ఆందోళన దిగారు. శనివారం హరీష్ రావు ఎన్నికల ప్రచారం సందర్భంగా కార్నర్ మీటింగ్ లో పాల్గొనవలసి ఉండగా బాధితుల నిరసనతో ప్రచార నిర్వహించకుండానే గజ్వేల్ నుండి వెళ్లిపోయారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు ఎన్నికల ప్రచార నిమిత్తం ఆర్ అండ్ ఆర్ కాలనీలోని ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామంలో శుక్రవారం కార్నర్ మీటింగ్ లో ప్రసంగించవలసి ఉండగా నిర్వాసితులు అడ్డుకొని ఆందోళనకు దిగారు. రెండు వర్గాల మధ్య పెద్ద ఎత్తున తోపులాట, చెప్పులు విసురుకోవడం జరగడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. హరీష్ రావు, బిఆర్ఎస్ కు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అప్పటికే అక్కడికి చేరుకున్న ప్రతాపరెడ్డి మాదాసు శ్రీనివాస్ తదితర బిఆర్ఎస్ నాయకుల వైపు దూసుకురావడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఒక సమయంలో ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు చేయి చేసుకోవడం కనిపించింది. అప్పటికే కార్నర్ మీటింగ్ కోసం హాజరైన ప్రజలనుద్దేశించి బిఆర్ఎస్ నాయకులు మాట్లాడారు.

### బిఆర్ఎస్ ఫ్లెక్సీ చించివేత...

ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చిన ఎన్నికల వాహనానికి ఉన్న ఫ్లెక్సీలను నిర్వాసిత బాధిత గ్రామాల మహిళలు చించి వేశారు. మహిళలు వాహనం వెంట పరిగెత్తి ఫ్లెక్సీ లను చించి చేయడం జరిగింది. పరిస్థితి తీవ్ర ఉద్రిక్తతకు దారి తీయడంతో పోలీసులు లాఠీ ఛార్జ్ నిర్వహించారు.

## ప్రజలు దీవించి గెలిపించండి



- 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి స్వాతి శ్రీకాంత్ రెడ్డి

చేవేళ్ల, ఫిబ్రవరి 07 (మనం న్యూస్) : జరగనున్న ఎన్నికల్లో ప్రజలు దీవించి గెలిపిస్తే వార్డును అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి స్వాతి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ గుర్తు చేయి గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి అధికార పార్టీ కాంగ్రెస్తోనే సాధ్యమని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మాటల గారడితో ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలు గమనించి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశమివ్వండి... మీ సేవకునిగా పనిచేస్తా

- 10 వ వార్డు భాజపా కౌన్సిలర్ అభ్యర్థి పెద్దోళ్ల దయాకర్



చేవెళ్ల, ఫిబ్రవరి 08(మనం న్యూస్) : స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో 10 వ వార్డు కౌన్సిలర్గా వార్డు ప్రజలంతా ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే మీసేవకునిగా పని చేస్తానని బాజాపా కౌన్సిలర్ 10వ వార్డు అభ్యర్థి పెద్దోళ్ల దయాకర్ ప్రజలను కోరారు. శనివారం 10వ వార్డులో బిజేపీ కార్యకర్తలతో కలిసి ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తూ తనకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ప్రజలందరూ పెద్దోళ్ల దయాకర్ కి బ్రహ్మరథం పట్టారు. ఈ ప్రచారంలో అయన వెంట బాజాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా 11న పబ్లిక్ హాలిడే

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య



సంగారెడ్డి, ఫిబ్రవరి 07 మనం ప్రతినిధిః రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు - 2026 సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు, జిల్లాలో ఎన్నికలు నిర్వహించనున్న మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11 (బుధవారం) నాడు ప్రభుత్వ సెలవుగా ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11న ఎన్నికలు జరగనున్న సంగారెడ్డి, సదాశివపేట, కోహీర్, జహీరాబాద్, నారాయణఖేడ్, జిన్నారం, ఆందోల్-జోగిపేట, ఇస్నాపూర్, ఇంద్రేశం, గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపాలిటీల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ-ప్రైవేటు సంస్థలు, వ్యాపార సంస్థలకు పబ్లిక్ హాలిడే వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలు జరగనున్న సంబంధిత మున్సిపాలిటీల పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు మరియు వ్యాపార సంస్థల (ఫర్మ్‌లు)లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్, 1881 ప్రకారం వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని సంబంధిత యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల పోలింగ్ నిర్వహణకు వినియోగించే అన్ని ప్రభుత్వ భవనాలు, విద్యా సంస్థలకు ఫిబ్రవరి 10 (మంగళవారం) నాడు కూడా సెలవు ప్రకటించినట్లు తెలిపారు. అదేవిధంగా, ఓట్ల లెక్కింపు కోసం వినియోగించే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల భవనాలకు లెక్కింపుకు ముందు రోజు అయిన ఫిబ్రవరి 12 (గురువారం) మరియు లెక్కింపు రోజు ఫిబ్రవరి 13 (శుక్రవారం) రెండు రోజుల పాటు లోకల్ హాలిడే వర్తిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోరారు.

# గజ్వేల్ అభివృద్ధి కెసిఆర్‌తోనే సాధ్యం

- కాంగ్రెస్ పథకాలాన్ని అట్టర్ ఫ్లాప్
- భార్యకు ఫ్రీ భర్తకు బస్సు టికెట్ చార్జ్ డబుల్
- గజ్వేల్‌లో బిజెపి ఓ గుడి కట్టిందా, బడి కట్టిందా
- హరీష్ రావు మాజీ మంత్రి



సిద్దిపేట, ఫిబ్రవరి 6(మనంప్రతినిధి)ః గజ్వేల్ ఎట్లున్నది ఎట్లైయింది. ఉమ్మడి రాష్ట్రంలో సమస్యలకు నిలయంగా ఉండేది.. కేసీఆర్ పాలనలో మిగతా ప్రాంతాలకు ఆదర్శంగా మారింది.. గిప్పుడు కాంగ్రెస్ అధికారంలో నిర్లక్ష్యానికి గురవుతుందని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. గజ్వేల్ అభివృద్ధి కెసిఆర్ తోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం గజ్వేల్ లో పలు కార్నర్ మీటింగ్ లలో పాల్గొని ప్రసంగించారు. కెసిఆర్ చేసిన అభివృద్ధిని గుర్తుపెట్టుకుని ఆయనకు అండగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గజ్వేల్ లో అన్ని వర్గాలకు అనుకూలంగ అభివృద్ధి పనులు జరిగాయి అన్నారు. ముదిరాజులకు, వైశ్యులకు, గొల్ల కురుమలకు మిగాతా అన్ని వర్గాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు. ముస్లింలకు షాదిఖాన, మసీదు, వద్ద దుకాణ సముదాయం లాంటి పనులు జరిగాయన్నారు. క్రిస్టియన్లకు ఫంక్షన్ హాల్ కుల మతాలకు అతీతంగా అభివృద్ధిని అందించినట్లు పేర్కొన్నారు. గజ్వేల్ లో అనేక అభివృద్ధి పనులు జరిగాయని వాటి అన్నింటిలో నిత్యం స్థానిక ప్రజలకు కెసిఆర్ కనిపిస్తారని పేర్కొన్నారు.

### ఆరోపణలకు అంతే లేదా

బిఆర్ఎస్ పై కాంగ్రెస్, బిజెపి చేస్తున్న ఆరోపణలకు అంతూ పొంతూ లేకుండా పోయిందని హరీష్ రావు పేర్కొన్నారు. బిజెపి ఎంపీ మాటల్లో ఎంతవరకు నిజం ఉందో ప్రజలు గుర్తించాలన్నారు. మిషన్ కాకతీయ రూ 5000 కోట్లతో పనులు జరిగితే 50 వేల కోట్లు అవినీతి జరిగినట్లు పేర్కొనడంలో అర్థం ఏమిటో చెప్పాలన్నారు. కాళేశ్వరం రూ 84 వేల కోట్లతో పనులు జరిగితే లక్ష కోట్ల కుంభకోణం ఎలా అవుతుందని ప్రజలు గుర్తించాలన్నారు.

### కాంగ్రెస్ అన్ని విధాల విఫలం

కాంగ్రెస్ హామీలన్నీ నీరుగారి పోయాయని హరీష్ రావు పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అంటూనే పురుషులకు డబుల్ చార్జ్ పెంచినట్లు పేర్కొన్నారు. హామీలన్నీ ఏ ఒక్కటి పూర్తికాలేదని గుర్తు చేశారు. కేసీఆర్ చేసిన వాటికి కనీసం సున్నం కూడా వేయడం లేదని వేసిన రోడ్లపై ఏర్పడిన గుంతలలో మట్టి కూడా పోయడం లేదని ఆరోపించారు. గజ్వేల్ లో నిర్మించిన ఆస్పత్రులను నిర్వీర్యం చేస్తూ ఇక్కడ పనిచేస్తున్న వైద్యులను హుస్నాబాద్ కు తీసుకుపోయినట్లు ఆరోపించారు. గజ్వేల్ పై కక్షగట్టి పనిచేస్తున్న కాంగ్రెస్ కు ఓట్లు ఎందుకు వేయాలని ప్రశ్నించారు.

### బిజెపి గుడి కట్టిందా.. బడి కట్టిందా

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత 12 సంవత్సరాలుగా గజ్వేల్ లో బిజెపి ప్రభుత్వం ఒక రూపాయి పని కూడా చేసిందా అని హరీష్ రావు ప్రశ్నించారు. గజ్వేల్ లో ఒక్క గుడి కట్టలేదని బడి కట్టలేదని పేర్కొన్నారు. ఇలాంటి పార్టీకి ఓట్లు ఎందుకు వేయాలని బిజెపికి వేసిన ఓట్లు పనికిరాకుండా పోతాయని స్థానికులకు సూచించారు. గజ్వేల్ గౌరవం ప్రతిష్ట పెరగాలంటే కెసిఆర్ కు స్థానిక ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమాలు ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి వంటేరు ప్రతాపరెడ్డి లతో పాటు వార్డు అభ్యర్థులు కళ్యాణ్కర్ పద్మాబాయి, అరిఫా బేగం, కప్ప మమత, చందన, వంటేరు గోపాల్ రెడ్డి, గొంటుకు శిరీష తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ హవా నడుస్తుంది



- ఏఐసీసీ సెక్రెటరీ సచిన్ సావంత్

సంగారెడ్డి, ఫిబ్రవరి 7 మనం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర లో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ స్విఫ్ట్ చేయడం పక్కా అని ఏఐసీసీ సెక్రెటరీ సచిన్ సావంత్ అన్నారు శనివారం నాడు సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ వ్యాప్తంగా పర్యటించడం జరిగిందని ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ పేరు వినపడుతుందని అన్నారు అన్ని మున్సిపాలిటీలు కార్పొరేషన్లు కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని ఇందులో నాకు ఎలాంటి సందేహం లేదని పేర్కొన్నారు గత బిఆర్ఎస్ పాలనలో అంతులేని అవినీతితో తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల రుణమాఫీ 200 యూనిట్ల ఉచిత కరెంటు సన్న బియ్యం ఉచిత బస్సు రేషన్ కార్డులు జారీ ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలతో పేదలకు లబ్ధి జరుగుతుందని అన్నారు బిజెపి ఎక్కడైతే పోటీ చేస్తుందో అక్కడ అభివృద్ధి కంటే హిందూ ముస్లింల మధ్య గొడవలు పెట్టే లబ్ధి పొందుతున్నారని విమర్శించారు పటాన్చెరువు నియోజకవర్గం తెల్లాపూర్ లో బిజెపి వాళ్లు జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేశారని అన్నారు. శివాజీ పేరు చెప్పుకొని రా రాజకీయాలు చేస్తున్న బిజెపి శివాజీ చరిత్రను వెలికి తీసిన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేస్తారని ప్రశ్నించారు దేశవ్యాప్తంగా బిజెపి ఇలా కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందుతుందని విమర్శించారు రాముడు పేరు చెప్పుకొని రాజకీయాలు చేసే బిజెపి నాయకులు రాముడు స్ఫూర్తిని మాత్రం వదిలేస్తున్నారని అన్నారు టిఆర్ఎస్ నుండి బిఆర్ఎస్ గా పార్టీ పేరు మార్చుకున్న ఆ పార్టీకి కలిసి రావడంలేదని అన్నారు దేశవ్యాప్తంగా ఎక్కడ అంబాసిడర్లు వాడటం లేదు ఇక్కడ తెలంగాణలో సైతం ప్రజలు అంబాసిడర్ గా గుర్తును పక్కన పెట్టేసారని రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ స్విఫ్ చేయడం పక్కా అని అన్నారు.

# కాంగ్రెస్ రోడ్ షోకు అపూర్వ స్పందన

## భట్టి విక్రమార్క రాకతో జనసంద్రంగా మారిన మధిర పట్టణం





**మధిర, ఫిబ్రవరి 7(మనం న్యూస్):** మధిర మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పాల్గొన్న రోడ్ షోకు పట్టణ ప్రజల నుండి అపూర్వమైన స్పందన లభించింది. భట్టి రాకతో మధిర పట్టణం మొత్తం జనసంద్రంగా మారి పండుగ వాతావరణాన్ని తలపించింది. రోడ్ షో ప్రారంభమైన క్షణం నుంచే ప్రధాన రహదారులు ప్రజలతో కిటకిటలాడాయి. ప్రధాన జంక్షన్లు జనజాతరను తలపిస్తూ కాంగ్రెస్ అనుకూల నినాదాలతో మార్మోగాయి. ఎటు చూసినా ఉత్సాహం, భావోద్వేగాలు వెల్లివిరిశాయి. కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై రోడ్ షోకు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ జెండాలు రెపరెపలాడుతూ మధిర ప్రధాన రహదారులకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. మహిళలు హారతులతో స్వాగతం పలుకగా, ఆడబిడ్డలు కోలాటాలతో ఆనందాన్ని పంచుకున్నారు. డప్పుల మోతలు, జనజేజేలు పట్టణాన్ని మార్మోగించాయి. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రోడ్ షో వెంట ప్రజలు బారులు తీరగా, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తామని ప్రజలు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. ఈ రోడ్ షోతో మధిర మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జోరు స్పష్టంగా కనిపిస్తోందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# కమ్యూనిస్టుల గెలుపు -అభివృద్ధికి మలుపు

- సిపిఐ అభ్యర్థులను గెలిపించడి
- సిపిఐ జాతీయ నేత డా.కె. నారాయణ



**కొత్తగూడెం, ఫిబ్రవరి 7(మనం న్యూస్):** కొత్తగూడెం కార్పోరేషన్ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా కార్పోరేషన్ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని, సిపిఐ జాతీయ కమీషన్ చైర్మన్ డా.కె. నారాయణ తెలిపారు. కొత్తగూడెం కార్పోరేషన్ ఎన్నికల్లో భాగంగా రామవరంలోని 6 డివిజన్లు, బర్మాక్యాంపు, వ్యాన్సస్టీ, పాత కొత్తగూడెం ఏరియాల్లోని డివిజన్లలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషాతో కలిసి రోడ్లు, బస్తీ కార్నర్ మీటింగ్లలో పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఎర్రజెండాలతో ఎదురేగి పెద్ద ఎత్తున హారతులు పట్టారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ 2023వ సం.లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించడం ద్వారానేపాల్వంచతో కలిపి కార్పోరేషన్ను ఏర్పాటు చేయడం జరిగిందనే విషయాన్ని ఓటర్లకు గుర్తు చేశారు. మూడు దశాబ్దాలుగా ఎన్నికలు జరగని, పాల్వంచకు ఎన్నికలు జరిపించడమే కాకుండా కొత్తగూడెంను కార్పోరేషన్గా మార్చిన ఘనత సిపిఐదే అన్నారు. కార్పోరేషన్ ఎన్నికల వేళ ఊరు పేరు, అడ్రస్ లేని గుంట నక్కలు ఓట్ల కోసం వస్తున్నాయని, అలాంటి వారి వట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ ఎన్నికలు ఆత్మగౌరవానికి, అహంకారానికి నడుమ సాగుతున్నాయని, ఓట్ల కోసం కల్లబొల్లి మాటలు చెప్పి ఎన్నికలు పూర్తయిన తర్వాత ముఖం చాటేస్తారని, కానీ నిత్యం ప్రజలతో ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాల్పంపులు చేసుకునే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే అన్ని విధాలా బాగుంటుందన్నారు. స్థానిక సిపిఐ నేతలే కార్పోరేషన్ ఎన్నికల్లో నిలబడ్డారని, మన వారు, మనతో నిత్యం ఉండే వారిని గెలిపించుకోవడం అంటే మనల్ని మనం గెలిపించుకున్నట్లే అన్నారు. అధికారం ఎటుంటే ఆ పార్టీ కండువాలు కప్పుకునే వారికి ప్రజల ఓట్లు అడిగే నైతిక విలువ లేదని, అధికారం లేని రోజుల్లో ఈ నాయకులుగా చెప్పుకునే వారు ఏ నాడైనా ప్రజలతో మమేకమయ్యారా అని ప్రశ్నించారు. కమ్యూనిస్టులు అధికారం ఉన్నా లేకున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు, కార్మికులు, కర్షకుల వెంట ఉంటూ వారి సమస్యల కోసం పోరాటాలు చేస్తారని గుర్తు చేశారు. ఎంఎల్గా కూనంనేని సాంబశివరావు గెలిచిన నాటి నుండి ఈ ప్రాంతాలు ఎంతో అభివృద్ధికి నోచుకున్నాయని, ప్రజా అవసరాలు, సమస్యలపై అవగాహన ఉన్న నాయకులు కాబట్టి ఆయా ప్రాంతాల్లో మౌళిక సదుపాయలను కల్పిస్తూ, భవిష్యత్ అవసరాలకు ప్రణాళికలు రచిస్తూ ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తూ నిధులురాబడుతున్నారని తెలిపారు. నూతనంగా జరగబోయే కార్పోరేషన్ పాలనలో పారదర్శకత ఉండాలంటే ఎర్రజెండా అభ్యర్థుల విజయం అవసరమని, తద్వారా అవినీతి రహిత పాలన ప్రజలకు అందుతుందన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ, టిడిపి ప్రజా సంఘాల పోరాటం సత్ఫలితం దిశగా దూసుకుపోతుందని, ఈ కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ ఘన విజయం సాధించి ఎర్ర జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. మనం వేసే ఓటు మన ప్రాంత అభివృద్ధికి ఆధారం కానుందని, ఆ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాలని, సిపిఐ అభ్యర్థుల ఎన్నికల గుర్తు కంకికొడవలికి ఓటు వేయడం ద్వారా అవినీతిని తావులేకుండా చేసిన వారవుతారని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, నలిగంటి శ్రీనివాసరావు, దుర్గరాశి వెంకటేశ్వర్లు, ఎస్కే ఫహీమ్, జీ వీరస్వామి, వాసిరెడ్డి మురళీ,వై ఉదయ్ భాస్కర్, కందుల భాస్కర్, జిల్లా సమితి సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శాంతి శ్రీ, నాయకులు వాకపల్లి హరినాథ్, గోపి కృష్ణ, జహీర్, ఉల్లోజు వెంకట్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, జక్కుల గట్టయ్య, కిరణ్, భవాని, నగేష్, కిలార్ ప్రసాద్ పాటు అభ్యర్థులు భూక్య శ్రీనివాస్, మునిగడవ పద్మ, కంచర్ల హిమశ్రీ, ఎర్రబెల్లి శంకర్, కనుకుంట్ల సాహితి, కూరపాటి సుధాకర్, పోలమూరి ధనలక్ష్మీ, పి ఇందిరా ప్రియదర్శిని, వడాల ఆకాంక్ష, మండ నాగలక్ష్మీ, కోలావూరి ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## ఘనంగా శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్ 31వ వార్షికోత్సవం



**ఖమ్మం, ఫిబ్రవరి 7(మనం న్యూస్):** ప్రతి విద్యార్థి ఉత్తమ విధ్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జెడ్పీ సిఇఓ దీక్ష రైనా పేర్కొన్నారు. శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాల 31వ వార్షికోత్సవం శుక్రవారం రాత్రి ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించారు. ముందుగా జెడ్పీ సిఇఓ దీక్ష రైనా, స్కూల్ చైర్ పర్సన్ నిషిత శర్మ జ్యోతిప్రజ్వాలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సాంప్రదాయ దుస్తులు ధరించి జానపద కళా రూపాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. అనంతరం దీక్ష రైనా మాట్లాడుతూ ఉత్తమ విద్య విద్యార్థి భవితను దిశానిర్దేశం చేస్తాయనీ, సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు.
లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమనీ, ఇష్టపడి చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. స్కూల్ చైర్ పర్సన్ నిషిత శర్మ మాట్లాడుతూ టెన్త్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించామని ముఖ్యంగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యమైయేలా వారి జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని అన్నారు. పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా జీవితంలో ఎదురయ్యే పరీక్షలను ఎదుర్కొనేలా సిద్ధం చేస్తారని అన్నారు. కార్యక్రమంలో అడిషినల్ డిసిపి ఏఆర్ కుమారస్వామి, ఆర్ఐ కామరాజు, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.



# వైదొలిగిన సిపిఐ అభ్యర్థి

- బిఆర్ఎస్ అభ్యర్థికి పెరిగిన బలం

**సుజాతనగర్ ఫిబ్రవరి 7(మనం న్యూస్):** రాబోయే కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 22వ డివిజన్లో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. సిపిఐతో పొత్తు కుదిరిన బీఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్థిగా చింతలపూడి పార్వతి బరిలోకి దిగుతున్నారు. ఈ పొత్తుతో డివిజన్ రాజకీయాలు మరింత రసవత్తరంగా మారాయి. సిపిఐకు మంచి పట్టున్న ఈ డివిజన్లో ఆ పార్టీ అభ్యర్థిగా ఉన్న తాలూరి పాపారావు ఆరోగ్య సమస్యల కారణంగా పోటీ నుంచి విరమించుకోవడంతో సమీకరణాలు మారాయి. దీనితో బీఆర్ఎస్ అభ్యర్థి చింతలపూడి పార్వతికి అనుకూల వాతావరణం ఏర్పడిందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. పొత్తు బలంతో పాటు స్థానిక సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తూ ప్రజల మద్దతు పొందేందుకు బీఆర్ఎస్ శ్రేణులు నూతన ఉత్సాహంతో ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తున్నాయి. ఈ పరిణామాల మధ్య 22వ డివిజన్లో పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారనుందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# 'మహేష్ అనే నేను' హామీ ఇస్తున్నాను

## 'సరిలేరు నీకెవ్వరు' అంటున్న డివిజన్ ప్రజలు

## ప్రచారంలో 53వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి 'దూకుడు'





**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 7(మనం న్యూస్):** కొత్తగూడెం పట్టణంలోని 53వ డివిజన్లో బిఆర్ఎస్ పార్టీకి మద్దతు వెలువెత్తుతోంది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ముద్దంగుల మహేష్ పట్టణ ప్రజలకు సుపరిచితుడు, ఈ క్రమంలో 53వ డివిజన్ లో ఓటర్ల ఇంటికి ప్రచారానికి వెళ్లిన క్రమంలో తనను సాదరంగా ఆహ్వానిస్తూ ఓటర్లు మద్దతు తెలుపుతున్నారని మహేష్ సంతోషం వ్యక్తం చేశారు. డివిజన్ సమస్యలను తెలుసుకుంటూ వాటి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానని మహేష్ ఓటర్లకు హామీ ఇచ్చారు. 53వ డివిజన్ ఓటర్ల ఆదరణతో ఘన విజయం సాధిస్తానని మహేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. తనకున్న అనుభవం, అవగాహన, స్థానిక బిఆర్ఎస్ నాయకుల సహకారంతో డివిజన్ ను ప్రగతి పథంలో నడిపిస్తానని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

**మహేష్ ఇస్తున్న హామీలపై సర్వత్రా ఆసక్తి**

అర్హులైన అందరికీ పెన్షన్, రేషన్ కార్డులు సకాలంలో మంజూరయ్యేలా చూస్తానని, సొంత ఖర్చులతో కోతులు, కుక్కల బెడద లేకుండా తగు చర్యలు తీసుకుంటానని, సమస్యాత్మక, వివాదాత్మక ప్రాంతాలను గుర్తించి సొంత ఖర్చులతో సీసీ కెమెరాలను ఏర్పాలు చేస్తానని మహేష్ హామీ ఇచ్చారు. జీఓ నంబర్ 76 ద్వారా అనర్హులైన అందరికీ ఇంటి పట్టాలను సకాలంలో అందేలా చేసి, ఇంటి నిర్మాణం, బోర్ పర్మీషన్లు తదితర మున్సిపల్ కార్పోరేషన్ కు సంబందించిన సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరిస్తానన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి అనుభవజ్ఞులైన డాక్టర్స్ చేత మెగా హెల్త్ క్యాంప్స్ నిర్వహణ, (డిస్టిక్ ఇండస్ట్రియల్ కార్పోరేషన్) నుండి స్వయం ఉపాధి సబ్సిడీ లోన్లు సిజిటి, ఎం ఎస్ఇ, ఎంఎస్ఎమ్ఈ సబ్సిడీతో లోన్లు అర్హులైన అందరికీ సకాలంలో అందేలా చూస్తానన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే అన్ని రకముల పథకాలు అర్హులైన అందరికీ అందేలా చూస్తానన్నారు. ఒక్క రూపాయి ఆశించకుండా 5 సంవత్సరాలపాటు కష్టపడి పనిచేసి డివిజన్ అభివృద్ధికి తోడ్పడతానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన తాటి శ్రావణి

## పరారిలో ఉన్న నిందితురాలు అరెస్ట్

## అధికారుల నిర్లక్ష్యాన్ని అనుక్షణం నిలదీసిన 'మనం న్యూస్'









**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 07 (మనం న్యూస్):** బిల్లుల విషయంలో సంతకం చేయాల్సిన అధికారి తనకు లంచం ఇవ్వాలని డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా ప్రధాన నిందితురాలిగా ఉన్న అటవీ అధికారి తాటి శ్రావణి ఎట్టకేలకు ఏసీబీ అధికారులకు చిక్కారు. సుమారు నెల రోజుల పైగా పరారీలో ఉన్న ఆమెను గుర్తించి చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. సంబంధిత అధికారులు పెద్ద తిమింగలాన్ని వదిలేసి చిన్న చేపల పై ప్రతాపం చూపడం ఏంటని, సస్పెన్షన్ తోనే సరిపెట్టుకుంటారా అంటూ అధికారుల తీరును ఎప్పటికప్పుడు నిలదీస్తూ'మనం న్యూస్' పత్రిక ఫాలో అప్ కథనాలు రాస్తూనే ఉంది. అధికారులను నిలదీస్తుండడంతో మరింత పట్టుదలతో పనిచేస్తూ సదరు అధికారిని రిమాండ్ చేయడం జరిగినట్లు తెలుస్తోంది.

కొత్తగూడెం ఫారెస్టు డెవలప్మెంట్ కార్పొరేషన్ డివిజనల్ మేనేజేర్ తాటి శ్రావణి ని ఏసీబీ డిఎస్పీ వై.రమేష్ ఆధ్వర్యంలో ఏసీబీ టీమ్ విశాఖపట్నంలో అదుపులోకి తీసుకున్నారు. రూ.28 లక్షలు డిమాండ్ చేసి, రేంజర్ రాజేందర్, మధ్యవర్తి గోపాలకృష్ణ ద్వారా 3.50 లక్షలు తీసుకుంటున్న సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండలం సీతాయిగూడెంలో ఏసీబీ జనవరి 3న పట్టుకున్నారు. టన్నుకు రూ 90 చొప్పున మొత్తం రూ 28 లక్షలు డిమాండ్ చేశారు. రేంజర్ ను ఏసీబీ అధికారులు హైదరాబాద్ లో అదుపులోకి తీసుకున్నారు. అప్పటినుండి డివిజనల్ అధికారిణి శ్రావణి పరారిలో ఉన్నారు. నిఘా పెట్టిన ఏసిబి అధికారులు విశాఖపట్నంలో ఆమె ఉన్నట్టు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు రాష్ట్ర స్థాయిలో అటవీ అభివృద్ధి సంస్థ లో సంచలనం సృష్టించింది.

# ఘనంగా టిఎన్జిఓ మున్సిపల్ ఉద్యోగుల ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ



**ఖమ్మం, ఫిబ్రవరి 7(మనం న్యూస్):** ఖమ్మం నగరంలోని భవనంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మున్సిపల్ ఉద్యోగుల ఫోరం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను టీఎన్జీఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుంటుపల్లి మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. మున్సిపల్ శాఖలో పని చేస్తున్న ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా ఫోరం పని చేస్తుందని, ప్రభుత్వం నుండి పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఉద్యోగులు విధుల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి ఈ ఫోరం ఒక వేదికగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలని వారు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్ మున్సిపల్ ఉద్యోగుల ఫోరం అధ్యక్షులు సుధాకర్ కార్యదర్శి శ్రీనివాసరావు మున్సిపల్ శాఖ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బుర్రి వెంకటేశ్వర్లు మున్సిపల్ ఫోరం జిల్లా కార్యవర్గం వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు రాంచందర్, నాగరాజు, రవీందర్, శ్రీను, ప్రేమ్ రెడ్డి, అనురాధ, సుజిత, కవిత, రజని, వసంత, ప్రత్యూష, అర్చన మరియు ఫోరం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జోరుగా హుషారుగా సైకిల్పై మంత్రి జూపల్లి ప్రచారం

## శారీరక శ్రమ అవసరం, ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన



**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఫిబ్రవరి 7 (మనం బ్యూరో):** కొల్లాపూర్, ఫిబ్రవరి గు7: కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రా పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం వినూత్నాగా సైకిల్ తొక్కుతూ ప్రజల దృష్టిని ఆకర్షించారు. సైక్పి పట్టణ పూరవీధుల వెంట తిరుగుతూ శారీరక శ్రమ, మానసిక ఉల్లాసం, ఆరోగ్యకర జీవనశైలి ప్రాధాన్యతను గురించి ప్రజలకు సందేశాన్ని ఇస్తూ ప్రచార స్పీడులో భాగస్వాములయ్యారు.

నేటి ఆధునిక జీవనశైలిలో వాహనాలపై ప్రతి ఒక్కరూ ఆధారపడటం వల్ల శారీరక శ్రమ తగ్గి, అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. శారీరక శ్రమ ఉండే విధంగా అప్పుడప్పుడు సైకిల్ ప్రయాణం, వ్యాయామం, వంటి సాధారణ అలవాట్లు శరీర దృఢత్వంతో పాటు మనసుకు ఆనందాన్ని అందిస్తాయని మంత్రి పేర్కొన్నారు. సైకిల్ వినియోగం ఆరోగ్యానికి మేలు చేయడమే కాకుండా, కాలుష్య నియంత్రణకు, పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని మంత్రి అన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో సాధ్యమైనంతవరకు సైకిల్ను వినియోగించినట్లైతే ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, యువత, రైతులు తమ దైనందిన జీవితంలో సైకిల్ వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. మంత్రి చేపట్టిన ఈ వినూత్న ప్రచారానికి పట్టణ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. మంత్రితో పాటు అధిక సంఖ్యలో పార్టీ నేతలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# టీఆర్టీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**చేవెళ్ల, ఫిబ్రవరి 07(మనం న్యూస్);** తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) చేవెళ్ల మండల కార్యవర్గం శనివారం ఎన్నికైంది. మండల అధ్యక్షులుగా లక్ష్మణ శాస్త్రీ, ప్రధాన కార్యదర్శిగా టి. రాజేందర్, గౌరవ అధ్యక్షులుగా షేక్ సాహిదా, ఉపాధ్యక్షులు ఎం. వెంకటేష్,మహిళా అధ్యక్షులుగా పి. నవనీతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు ఎ. రమేష్ ఆద్వర్యంలో పీఆర్టీఎప్ మండల నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అశాస్త్రీయంగా ఉన్న జీవో నెంబర్ 25ని సవరించి, గ్రామాల్లో ఉన్నటువంటి పాఠశాలలను ప్రారంభించాలన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున ఐదుగురు ఉపాధ్యాయులు ఒక ప్రధానోపాధ్యాయులు కచ్చితంగా ఉండాలన్నారు. 2008 డీఎస్సీ ద్వారా కాంటాక్ట్ పద్ధతిలో నియమించినటువంటి ఉపాధ్యాయులను రెగ్యులర్ ఉపాధ్యాయులుగా పరిగణించి వారిని రెగ్యులరైజ్ చేయాలన్నారు. కొత్తగా ఏర్పడినటువంటి జిహెచ్ఎం పోస్టులను , పి .ఈ. టి పోస్టులని ప్రభుత్వం ద్వారా అనుమతి పొంది నియామకం జరపాలన్నారు. పెండింగ్ లో ఉన్న డీఎ లను ప్రకటించాలని, పిఆర్సిని వెంటనే అమలు చేయాలి ఉపాధ్యాయులకు రావాల్సిన జిపిఎఫ్ , సరెండర్ లీవ్ ల అమౌంట్ ని చెల్లించి, పెన్షనర్లకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫోన్ దొంగల అరెస్టు



**ములుగు, ఫిబ్రవరి 7(మనంన్యూస్):** సెల్ఫోన్ దొంగలను ములుగు పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బండ మైలారం గ్రామ శివారులో అనుమానాస్పదంగా దేవసోత్ చరణ్ నాయక్, మాలోత్ సంతోష్ నాయక్, గుగులోత్ శ్రీధర్లు తిరుగుతున్నారని సమాచారం రాగా వెంటనే ఎస్ఐ, సిబ్బంది వెళ్లి అతి వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించారు. వరికీ అనుమానం రాకుండా దొంగతనంగా 54 సెల్ ఫోన్లను దొంగలించినారని అందులో నుండి కొన్ని ఫోన్లను వారికి తెలిసిన ఇతర రాష్ట్రాల వారికి అమ్మి అచ్చిన డబ్బులను వారి జలసాలకు వాడుకున్నారు. మిగిలిన ఫోన్లను అమ్ముకుందామని రాగా పోలీసులు పట్టుకున్నారు వారి వద్ద నుండి 1.23లక్షలవిలువల23 సెల్ ఫోన్లనుస్వాధీనం చేసుకోని రిమాండ్కు తరలించారు.

# మనం పత్రిక పేరుతో దందాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

- మనం పత్రికకు పశ్చిమగోదావరి జిల్లా పోలవరం మండలంలో విలేకరిగా ఎవరూ లేరు
- పోలవరం మండలంలో డమ్మీ విలేకర్ల మోసాలపై చట్టపరమైన హెచ్చరిక




**పోలవరం, ఫిబ్రవరి 7 మనం ప్రతినిధిః** పశ్చిమగోదావరి జిల్లా పోలవరం మండలంలో మనం పత్రికకు అధికారికంగా నియమితులైన విలేకర్లు ఎవరూ లేని పరిస్థితిని ఆసరాగా చేసుకుని, కొందరు వ్యక్తులు తమను మనం పత్రిక విలేకరులమని చెప్పుకుంటూ ఇసుక ర్యాంపులు, ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్స్ బ్లాక్మెల్ చేస్తూ డబ్బులు వసూలు చేసే అక్రమ దందాలకు పాల్పడుతున్నట్లు మనం యాజమాన్యానికి సమాచారం అందుతోంది.ఈ క్రమంలో ప్రజలను, వ్యాపారస్తులను, ప్రభుత్వ కార్యాలయాలను మోసం చేస్తూ మనం పత్రిక పేరు ప్రతిష్ఠలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సంబంధిత వర్గాలు స్పష్టం చేశాయి. పత్రిక అధికార అనుమతి లేకుండా, గుర్తింపు కార్డు, నియామక ఉత్తర్వులు లేకుండా విలేకరులమని చెప్పుకోవడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై భారతీయ శిక్షా సంహిత ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు ఎవరు అయినా తమను విలేకరులమని చెప్పుకుని డబ్బులు అడిగినట్లయితే 9676843716 నంబర్ ద్వారా ఫోన్లో సంప్రదించి సమాచారం అందించాలని మనం యాజమాన్యం తెలియజేశారు.అలాగే వారి గుర్తింపు పత్రాలు పరిశీలించాలి, అనుమానం వచ్చిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు లేదా అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పత్రిక పేరుతో జరుగుతున్న ఈ తరహా మోసాలకు ఎటువంటి సంబంధం లేదని, ప్రజలు మోసపోవద్దని పత్రిక యాజమాన్యం స్పష్టం చేసింది.

# ఓపిఎస్ పునరుద్ధరణ చేయాలి

- మంత్రి నిమ్మలను కోరిన ఉద్యోగుల సంఘం
- పరిష్కార దిశగా పనిచేస్తానని హామీ



**పాలకొల్లు, ఫిబ్రవరి 7,మనం ప్రతినిధి :** ఉద్యోగుల సంఘం జిల్లా ప్రతినిధి బృందం రానున్న బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో పాలకొల్లు క్యాంప్ కార్యాలయంలో జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం అందజేసింది. ఉద్యోగుల పెండింగ్ బకాయిలు, ఐఆర్ , వేతన సవరణ కమిషన్ ఏర్పాటు, సీపీఎస్ రద్దు - ఓపీఎస్ పునరుద్ధరణ వంటి ముఖ్య అంశాలను ఈ బడ్జెట్లో పరిష్కరించాలని కోరా రు .మంత్రి నిమ్మల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వై మోహనరావు, జిల్లా అసోసియట్ ప్రెసిడెంట్ ఉమర్ అలీషా, జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా, రాహుల్, జిల్లా విమెన్స్ వింగ్ జనరల్ సెక్రటరీ రాజ్యలక్ష్మి, పాలకొల్లు తాలూకా యూనిట్ ప్రెసిడెంట్ సునీల్, వైస్ ప్రెసిడెంట్ నారాయణ రాజు, జనరల్ సెక్రటరీ బి రామకృష్ణ, నరేంద్ర పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ ను కలిసిన కొల్లు



**నరసాపురం, ఫిబ్రవరి 7 (మనం న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్య లను పరిష్కరించి మత్స్యకారుల కుటుంబాలలో వెలుగులు నింపే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు కోరారు. శనివారం అమరావతిలో మంత్రి నారా లోకేష్ ను కొల్లు పెద్దిరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారంపై సుదీర్ఘంగా చర్చించారు. మత్స్యకార వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం నుండి అందాల్సిన సహకారంపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు కొల్లు పెద్దిరాజు తెలిపారు.

# రైతులు, కార్మిక సంఘాల సమ్మె పోస్టర్ ఆవిష్కరణ



**భీమవరం, ఫిబ్రవరి 7 (మనం న్యూస్):** దేశ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న రైతులు కార్మికుల పొట్ట కొడుతున్న కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు దోచి పెడుతోందని పలువురు ప్రజా సఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. భీమవరం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ఈనెల12 న జరగనున్న కార్మిక, రైతు సంఘాల అఖిల భారత సమ్మె పోస్టరును శనివారం వారు ఆవిష్కరించారు. ఈసందర్భంగా కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు, కౌలురైతు సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శులు బి.వాసుదేవరావు, జె.సత్యనారాయణ, ఎ.హరేరాం, ఎం.రామాంజనేయులు మాట్లాడుతూ దేశంలో కోట్లాది మంది గ్రామీణ ప్రజలకు పట్టెడన్నం పెడుతున్న ఉపాధి హామీ పథకం విధి విధానాలను కేంద్ర ప్రభుత్వం మార్చేసి దెబ్బతీయడం దారుణమన్నారు. 2005 ఉపాధిహామీ చట్టాన్ని దెబ్బతీసి కార్మిక చట్టాలను రద్దు చేసి గతంలో రైతాంగానికి ఇచ్చిన హామీలు పంటలకు మద్దత్తు ధర కల్పించకపోడం, కొత్త విత్తనచట్టం.తెచ్చి రైతులను మోసం చేయడం వంటి విషయాలతో పాటు ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ ప్రజలపై అధిక ధరల బారాలు వేస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రజలంతా వ్యతిరేకించాలని కోరారు. ఈనెల 12 న సమ్మె సందర్భంగా మండల కేద్రాల్లో జరిగే నిరసన ప్రదర్శనల్లో ఉపాధి కూలీలు, రైతులు, కౌలురైతులు, కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

# విలువ జోడింపు ఉత్పత్తులపై రైస్ మిల్లర్లు దృష్టి సారించాలి

- పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి
- బియ్యం మిల్లింగ్లో వచ్చే ఉప ఉత్పత్తుల సక్రమ వినియోగంతో ఆర్థిక వృద్ధి
- వినూత్న ఆలోచనతోనే వ్యాపార విస్తరణ
- పారిశ్రామిక అభివృద్ధి ద్వారా ఉద్యోగ కల్పన



**భీమవరం ఫిబ్రవరి 7 మనం న్యూస్ :** రైస్ మిల్లింగ్లో లభించే ఉప ఉత్పత్తులను సమర్థవంతంగా వినియోగిస్తే లాభాలు పెరగడంతో పాటు ఉపాధి అవకాశాలు, పారిశ్రామిక అభివృద్ధి కూడా సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. రైస్ మిల్లర్లు సంప్రదాయ మిల్లింగ్కు పరిమితం కాకుండా విలువ జోడింపు ఉత్పత్తులపై దృష్టి సారించాలని ఆమె సూచించారు. కాళ్ల మండలం పెద్దఅమీరంలోని నిర్మలాదేవి ఫంక్షన్ హాల్లో జిల్లా పరిశ్రమల కేంద్రం, జిల్లా పౌర సరఫరాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైస్ మిల్లుల వైవిధ్యీకరణ, విలువ జోడింపు అవకాశాలపై నిర్వహించిన ఎంఎస్ఎంఈ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రంలో రైస్ మిల్లింగ్కు మంచి గుర్తింపు పొందినప్పటికీ, అనుబంధ పరిశ్రమల లేమి వల్ల ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదన్నారు. మిల్లులు సంవత్సరంలో కొన్ని నెలలే పనిచేయడం బాధాకరమని పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, వినూత్న ఉత్పత్తుల వైపు మిల్లర్లు ముందడుగు వేయాలన్నారు. జిల్లా యంత్రాంగం రైస్ మిల్లర్లకు అవసరమైన సహకారం అందిస్తుందని, సందేహాల నివృత్తికి జిల్లా కలెక్టరేట్లో హెల్ప్డెస్క్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధిపై అవగాహన కోసం తరచూ వర్క్షాప్లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైస్ బ్రాన్ ద్వారా ఆయిల్, పశువుల ఆహారం, సబ్బులు, కాస్మెటిక్స్, నూకతో పిండి, స్నాక్స్, పాపడ్స్, బీర్, ఆల్కహాల్ తయారీకి ముడి పదార్థంగా వినియోగించవచ్చని తెలిపారు. అలాగే బియ్యం తొక్క ద్వారా బయోమాస్ ఎనర్జీ, సిలికా, వరి గడ్డి ద్వారా బయోగ్యాస్, పేపర్ ఉత్పత్తులు తయారు చేయవచ్చన్నారు. రైస్ బ్రాన్ ఆయిల్కు అంతర్జాతీయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లాలో సిలికా క్లస్టర్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సుమారు 207 రైస్ మిల్లులు ఉన్నాయని, వాటిని క్లస్టర్లుగా ఏర్పాటు చేసి బై-ప్రొడక్ట్ ఆధారిత యూనిట్లు నెలకొల్పితే జిల్లా జిడిపి పెరుగుతుందన్నారు. రైస్ మిల్లర్లు నూతన సాంకేతికతను స్వీకరించి పారిశ్రామిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సామంతపూడి శ్రీరామరాజు, అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సూరిబాబు, ఎన్ ఆర్ డి ఎన్ ఆర్ డి సి ప్రతినిధి శాంతన్, క్లస్టర్ కన్సల్టెంట్ ఫణి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు, సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ ఎం.డి ఇబ్రహీం, డీఎస్ఓ ఎన్ సరోజ, లీడ్ బ్యాంకు మేనేజర్ ఎ.నాగేంద్రప్రసాద్, విశాఖపట్నం ఎన్ఆర్డిసి జూనియర్ సైంటిఫిక్ మేనేజర్ జి.శంతను కుమార్, క్లస్టర్ కన్సల్టెంట్ ఫణి, లలిత ఇండస్ట్రీస్ శ్రీనివాస్, ఈస్ట్ గోదావరి ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, ఏఎస్ఓ రవిశంకర్, రైస్ మిల్లుల యజమానులు, ఎం ఆర్ ఎం ఎస్ ఎం ఈ ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విష్ణు రాజుకు ఎమ్మెల్యే నాయకర్ పరామర్శ



**నరసాపురం, ఫిబ్రవరి 7 (మనం న్యూస్):** భీమవరం శ్రీ విష్ణు విద్యాసంస్థల చైర్మన్ కె.వి. విష్ణురాజు పితృమూర్తి డాక్టర్ కె.ఎస్.ఎన్ రాజు ఇటీవల దివంగతులయ్యారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ హైదరాబాద్ లోని విష్ణురాజు నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కె.ఎస్.ఎన్ రాజు చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. విష్ణు రాజు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రధానోపాధ్యాయులతో 65 మంది విద్యాంజలి శిక్షణ విజయవంతం



**కుక్కునూరు, ఫిబ్రవరి 7 ( మనం న్యూస్ ):** కుకునూరు మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యాంజలి కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం విద్యాంజలి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని కోర్స్ డైరెక్టర్ మరియు మండల విద్యాశాఖ-2 అధికారి టీ. గిరి భగవన్ దాస్ తెలిపారు. కుకునూరు ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమానికి మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల నుండి మొత్తం 65 మంది ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-1 కె. ధనలక్ష్మి మాట్లాడుతూ, పాఠశాల-సమాజ సమన్వయాన్ని పెంపొందించడమే విద్యాంజలి కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విద్యాంజలి యాప్ ద్వారా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సమాజంలోని వ్యక్తులు వాలంటీర్లుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఆసక్తి కలిగిన వాలంటీర్లు అవసరం ఉన్న పాఠశాలల్లో తమ ఆసక్తికి అనుగుణంగా విద్యాబోధన చేయవచ్చని వివరించారు. అలాగే పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలను దాతలు ఏర్పాటు చేయవచ్చని, విద్యాంజలిలో రిజిస్ట్రేషన్ చేసుకుంటే దేశ విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు తమ పాఠశాలల అభివృద్ధికి అవసరమైన ఉపకరణాలు అందించడంతో పాటు సహాయ సహకారాలు అందించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం ఇప్పటికే పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తోందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్గా వి. నాగేశ్వర రావు, చీరవల్లి విద్యా కమిటీ చైర్మన్ లావణ్య, క్లస్టర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బి. సూర్యారావు, కే. సాంబశివ రావు పాల్గొన్నారు. అలాగే మండలంలోని 65 పాఠశాలల ఉపాధ్యాయులు ఈ శిక్షణలో పాల్గొన్నార

# ఘనంగా పాలకొల్లు మాంటిస్సోరెల్లో ఫేర్వెల్ డే




**పాలకొల్లు, ఫిబ్రవరి 7,మనం ప్రతినిధి :** పాలకొల్లు మాంటిసోరి స్కూల్ అండ్ జూనియర్ కళాశాల విద్యార్థుల్లో సీనియర్ సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు అత్యంత ఉత్సాహభరిత వాతావరణ మధ్య ఫేర్వెల్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భీమవరం అన్ అకాడమీ ప్రిన్సిపాల్ ఎస్ సుభాష్ మాట్లాడుతూ విద్యార్థులు సుమారు ఆరు ఏడు సంవత్సరాలు పాటు టెన్త్ నుంచి ఇంజనీరింగ్ వరకు లేదా మరేదన్న డిగ్రీ కంప్లీట్ అయ్యేవరకు ఎంత కష్టపడి చదువు పూర్తి చేస్తారో దాని మీదే ఆ వ్యక్తి తాలూకా 60, 70 సంవత్సరాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, విద్యార్థులు అందరూ కూడా ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని తమ విద్యని కొనసాగించాలని అన్నారు. ఉన్నతమైనటువంటి లక్ష్యాలు ఏర్పరచుకుని, లక్ష్యాల సాధన కోసం ఇష్టపూర్వకంగా పనిచేస్తూ ముందుకు సాగినప్పుడు జీవితాంతం సంతోషకరంగా జీవన ప్రయాణం కొనసాగుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ అక్కడికి మీరు డైరెక్టర్ కెవి కృష్ణ వర్మ డైరెక్టర్ చిలుకూరి కుమార్ ప్రిన్సిపల్ కిషోర్, రామారావు, షణ్ముఖ సాయి అధ్యాపక సిబ్బంది పలువురు అతిథులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పి.లక్ష్మివాడ ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి సస్పెన్షన్

- గతంలో హెచ్ఎం గా పనిచేసిన సమయంలో నిధులు పక్క దారి



**కాట్రేనికోన, ఫిబ్రవరి 7,మనం ప్రతినిధిః** కాట్రేనికోన మండలం పి.లక్ష్మివాడలోని జిల్లా పరిషత్ హైస్కూలులో ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న యస్.రాజేశ్వరీదేవిని విద్యాశాఖ అధికారులు విధుల నుంచి సస్పెండ్ చేశారు. ఈ చర్యకు సంబంధించి అధికారికంగా వెల్లడించిన వివరాల ప్రకారం, ఆమె గతంలో అమలాపురం బాలుర హైస్కూలులో విధులు నిర్వహిస్తున్న సమయంలో పాఠశాలకు సంబంధించిన నిధులను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఎదురయ్యాయి. ఈ ఆరోపణలపై విద్యాశాఖ అధికారులు ప్రాథమికంగా విచారణ చేపట్టగా, పలు ఆర్థిక లావాదేవీల్లో జరిగిన అవకతవకలను గుర్తించినట్లు సమాచారం. తదనంతరం పూర్తి స్థాయి శాఖాపరమైన విచారణ నిర్వహించగా, నిధుల వినియోగంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు నిర్ధారణకు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శాఖా నియమావళి ప్రకారం క్రమశిక్షణాత్మక చర్యగా రాజేశ్వరీదేవిని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. సంబంధిత అధికారులు తెలిపారు. పాఠశాల నిధులు విద్యార్థుల అభివృద్ధి, పాఠశాల అవసరాల కోసం మాత్రమే వినియోగించాల్సి ఉండగా, వాటి వినియోగంపై వచ్చిన ఫిర్యాదులను అత్యంత ప్రాముఖ్యతతో తీసుకొని విచారణ జరిపినట్లు చెప్పారు. విచారణలో బయటపడిన అంశాల ఆధారంగా ఆమెపై నమోదైన ఆరోపణలు నిజమని తేలడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. సస్పెన్షన్ అనంతరం ఆమెపై మరిన్ని శాఖాపరమైన చర్యలు కొనసాగనున్నాయని, అవసరమైతే తదుపరి చట్టపరమైన చర్యలు కూడా తీసుకునే అవకాశముందని అధికారులు సూచించారు. ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖలో చర్చనీయాంశంగా మారింది.

# బాండెడ్ లేబర్ వ్యవస్థ రద్దు చట్టం-1976పై అవగాహన




**కాట్రేనికోన, ఫిబ్రవరి, మనం ప్రతినిధిః** బాండెడ్ లేబర్ వ్యవస్థ రద్దు చట్టం-1976 అమలులోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా, కాట్రేనికోన మండలంలోని పంచాయతీ ఆవరణలో ఆక్వా రంగ యజమానులు, వ్యాపారస్తులు మరియు వివిధ రంగాలకు చెందిన యజమానుల కోసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం పంచాయతీ సర్పంచ్ జి. సుధాకర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ శ్రీమతి టి. నాగలక్ష్మి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాండెడ్ లేబర్ వ్యవస్థ రద్దు చట్టం-1976 ప్రకారం ఏ యజమానీ కూడా తన వద్ద పనిచేసే కార్మికులను నిర్బంధించడానికి అవకాశం లేదని, ప్రతి కార్మికుడికి స్వేచ్ఛగా పనిచేసుకునే హక్కు ఉన్నదని తెలిపారు. ఎవరు అయినా ఈ చట్టాన్ని ఉల్లంఘించి కార్మికులను బానిసత్వంలో ఉంచితే, సంబంధిత యజమానులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, కార్మికుల హక్కులను కాపాడటం యజమానుల బాధ్యత అని, చట్టాలపై సరైన అవగాహన కలిగి ఉండటం ద్వారా సమస్యలను నివారించవచ్చని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు, అలర్ట్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మాధవి, అలాగే వివిధ శాఖలకు చెందిన అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ అవగాహన కార్యక్రమం ద్వారా యజమానులు బాండెడ్ లేబర్ చట్టంపై స్పష్టమైన అవగాహన పొందారని నిర్వాహకులు తెలిపారు.

# పథకాలు పొందటానికి రైతు ఐడీ నమోదు తప్పనిసరి



**కుక్కునూరు, ఫిబ్రవరి 07 ( మనం న్యూస్):** స్థానిక మండలం లో గల తొండిపాక గ్రామ పంచాయతీ రైతు సేవా కేంద్రం ను సహాయ వ్యవసాయ సంచాలకులు (కే ఆర్ పురం) పీ.జీ. బుజ్జిబాబుతో, కుక్కునూరు మండల వ్యవసాయ అధికారి ఆర్. బాలాజీ సందర్శించి ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడీ ఆవశ్యకత గురించి రైతులకు అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట ప్రభుత్వ పథకాలు పీఎం కిసాన్, పంటల భీమా, అన్నదాత సుఖీభవ మరియు ఇతర పథకాలు కు అర్హత కలిగి ఉన్న రైతులు తప్పని సరిగా ఈ రైతు ఐడీ ను నమోదు చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా సాధారణ తనిఖీలో భాగంగా తొండిపాక మరియు పెద రావిగూడెం లో గల ఎరువుల దుకాణంలో ఎరువులు, పురుగుమందులు రికార్డు లు తనిఖీ చేసి రైతులుకు తప్పని సరిగా దుకాణ దారుడు ఖచ్చితంగా బిల్లు రసీదు ఇవ్వాలని అదే విధంగా రైతులు ఖచ్చితంగా ఎరువుల బస్తా మీద ఉన్న రేట్లు, సబ్సిడీ తో పాటు, పురుగుమందుల బ్యాచ్ నెంబర్, ముగింపు తేదీ తదితర వివరాలు చూసుకొని కొనుక్కోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో లో గ్రామ ఉద్యాన శాఖ సహాయకురాలు రూప, రైతులు పాల్గొన్నారు.

# ‘హౌడీ మోదీ’ కంటే.. నమస్తే ట్రంప్‌దే పైచేయి

## ట్రేడ్ డీల్‌పై కాంగ్రెస్ విమర్శలు



**ఢిల్లీ, ఫిబ్రవరి 7:** భారత్- అమెరికా మధ్య ఖరారైన మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. ట్రేడ్ డీల్లోని వివరాల ప్రస్తావన సరిగ్గా లేవని పేర్కొంది. ఈ సందర్భంగా ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌లను ఉద్దేశిస్తూ వ్యంగ్యాస్త్రాలు విసిరింది.

కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ‘ట్రేడ్ డీల్ గురించి భారత్- అమెరికా చేసిన సంయుక్త ప్రకటనలో వివరాలను సరిగ్గా ప్రస్తావించలేదు. కానీ, భారత్ ఇక రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోదని తెలుస్తుంది. ఒకవేళ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా గాని ఆ దేశం నుంచి చమురు కొనుగోలు చేస్తే మన వస్తువులపై 25శాతం సుంకాలు తిరిగి విధించవచ్చని అగ్రరాజ్యం ప్రకటించింది. దేశంలోని రైతుల ప్రయోజనాలను దెబ్బతీసి మరీ.. అమెరికన్ రైతులకు సాయం చేకూరేలా భారత్ దిగుమతులపై సుంకాలు తగ్గించనుంది. యూఎస్ దిగుమతులు మూడు రెట్లు ఎక్కువవడంతో మన వాణిజ్య మిగులు తుడిచిపెట్టుకుపోతుంది. మనకు చెందిన ఐటీ, ఇతర సేవల ఎగుమతులపై ఇంకా అనిశ్చితి కొనసాగుతోంది. ఈ క్రమంలో మన ఎగుమతుల్లోని కొన్ని వస్తువులు గతంలోకన్నా ఎక్కువ సుంకాలు ఎదుర్కోవాల్సి వస్తుంది’ అని రాసుకొచ్చారు.

ఈ సందర్భంగా ‘హౌడీ మోదీ’ కంటే.. ‘నమస్తే ట్రంప్’ పైచేయి సాధించారంటూ జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు. స్నేహితుడు ఎన్నటికీ స్నేహితుడిగానే కొనసాగబోడంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఇక, మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై భారత్- అమెరికా శనివారం సంయుక్త ప్రకటన చేశాయి. దీనిలో భాగంగా భారత దిగుమతులపై ఉన్న 50 శాతం సుంకాలను 18 శాతానికి తగ్గించనున్నట్లు అమెరికా తెలిపింది. ఈ ఒప్పందంతో భారతీయ ఎగుమతిదారులకు 30 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ తెరుస్తుందని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు.

# నడి సంద్రంలో చమురు స్మగ్లింగ్..

- పట్టుకున్న కోస్ట్‌గార్డ్

**ముంబయి, ఫిబ్రవరి 7:** నడి సముద్రంలో చమురు స్మగ్లింగ్ చేస్తున్న ఓ ముఠాను భారత కోస్ట్‌గార్డ్ సిబ్బంది సమర్థవంతంగా అడ్డుకున్నారు. ముంబయికి 100 నాటికల్ మైళ్ల దూరంలో నిర్వహించిన ఆపరేషన్‌లో మూడు నౌకలను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భారత ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్‌లో అనుమానస్పద కదలికలను కోస్ట్‌గార్డ్ అధికారులు గుర్తించారు. దీంతో సమీపంలోని ఓడల రాకపోకలపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో మూడు నౌకలను అడ్డుకుని తనిఖీ నిర్వహించారు. సిబ్బందిని విచారించారు. ఈ క్రమంలో చమురు స్మగ్లింగ్ బండారం బయటపడింది. ప్రస్తుతం ఘర్షణలు జరుగుతున్న వివిధ దేశాల నుంచి తక్కువ ధరకు చమురును సేకరించి పెద్దమొత్తంలో దానిని అక్రమంగా రవాణా చేసేందుకు ఈ ముఠా కొత్త విధానాన్ని రూపొందించిందని కోస్ట్‌గార్డ్ అధికారులు పేర్కొన్నారు. ఈ చమురును అంతర్జాతీయ జలాల్లో నుంచి మోటార్ ట్యాంకర్ల ద్వారా తరలిస్తున్నట్లు తెలిపారు. ఇలా చేస్తూ భారత్‌తోసహా తీర ప్రాంత రాష్ట్రాలకు చెల్లించాల్సిన కస్టమ్స్ సుంకాలను ఎగ్గొడుతున్నట్లు అధికారులు గుర్తించారు. వివిధ దేశాల్లో పనిచేసే హ్యాండ్లర్ల నెట్‌వర్క్ ద్వారా ఈ ముఠా నడుస్తుందని గుర్తించినట్లు తెలిపారు. ఎవరికీ పట్టుబడకుండా ఉండేందుకు తరచూ ఓడల గుర్తింపులను మారుస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందన్నారు. ఇక, నౌకలను అదుపులోకి తీసుకొని.. తదుపరి దర్యాప్తు కోసం ముంబయికి తీసుకెళ్లే అవకాశం ఉందని తెలిపారు. ముఠా సభ్యులను స్థానిక పోలీసులకు అప్పగించనున్నట్లు వెల్లడించారు. పట్టుబడిన నౌకల యజమానులు విదేశాల్లో ఉన్నట్లు పేర్కొన్నారు.



# భారత సంతతి ఉన్నరెండో అతిపెద్ద దేశం మలేషియా

- ప్రధాని నరేంద్ర మోడీ



**కౌలాలంపూర్, ఫిబ్రవరి 7:** భారత సంతతి కమ్యూనిటీ ఉన్న రెండో అతిపెద్ద దేశం మలేషియా అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఇరు దేశాలను కలిపే అంశాలు చాలా ఉన్నాయని పేర్కొన్నారు. రెండురోజుల పర్యటనలో భాగంగా మలేషియా వెళ్లిన ప్రధానికి రాజధాని నగరం కౌలాలంపూర్‌లో ఘన స్వాగతం లభించింది. ఆ దేశ ప్రధాని అన్వర్ ఇబ్రహీం ఆహ్వానం మేరకు ఈ పర్యటన కొనసాగుతోంది. ఇద్దరూ కలిసి ఒకే కారులో కమ్యూనిటీ ప్రోగ్రామ్ నిర్వహించిన వేదిక వద్దకు చేరుకున్నారు. సెలామత్ దటాంగ్ మోడీజీ (మోదీజీకి స్వాగతం) అంటూ ప్రవాస భారతీయులు మన ప్రధానిని ఆహ్వానించారు.

‘‘రోటీ కనై-మలబార్ పరోటా, కొబ్బరి, సుగంధ ద్రవ్యాలు, తెహ్ టారిక్.. మనం కొచ్చిలో ఉన్నా, కౌలాలంపూర్‌లో ఉన్నా వీటి రుచులు ఇరు దేశాల ప్రజలకు సుపరిచితమే. మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, నేను ఎప్పటినుంచో స్నేహితులం. ఆయన ప్రధాని కాకముందునుంచే పరిచయం ఉంది’’ అని అన్నారు. ఆయన మంచి సింగర్ అని గుర్తుచేశారు. ఇటీవల ఆయన పాడిన ఓ భారతీయ పాట వీడియో వైరల్ అయింది. దానిని ఉద్దేశించి సరదాగా స్పందించారు. ఆయనకు ప్రముఖ తమిళనటుడు ఎంజీఆర్ పాటలు ఇష్టమని వెల్లడించారు. ‘‘2026లో ఇది నా తొలి విదేశీ పర్యటన. మీరంతా సంక్రాంతి పండగ చేసుకున్నారని అనుకుంటున్నాను. తమిళ సంతతికి చెందిన వారు ఇక్కడ శతాబ్దాలుగా నివసిస్తున్నారు. వివిధ రంగాల్లో వారు సేవ చేస్తుండటం గర్వకారణం. ప్రస్తుత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు ఎస్. జైశంకర్, నిర్మలా సీతారామన్, ఎల్.మురుగన్ తమిళనాడుకు చెందినవారే’’ అని గుర్తుచేశారు. ప్రపంచంలోని పలు దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకున్న అంశాన్ని మోడీ ప్రస్తావించారు. గతంలో భారత్‌ను పెద్ద మార్కెట్‌గా చూసేవారని, ఇప్పుడు పెట్టుబడులు, వాణిజ్యానికి హబ్‌గా మారిందన్నారు. వృద్ధి విషయంలో భారత్‌ను విశ్వసనీయ భాగస్వామిగా చూస్తున్నారని పేర్కొన్నారు.

# ఎంపీ తొలి ప్రసంగాన్ని అభినందిస్తూ మోడీ లేఖ



**ఢిల్లీ, ఫిబ్రవరి 7:** రాజ్యసభలో కేరళకు చెందిన బీజేపీ ఎంపీ సి. సదానందన్ మాస్టర్ తొలి ప్రసంగాన్ని ప్రధాని మోడీ ప్రశంసించారు. ఆయన మాటల్లో ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధత కనిపిస్తోందని కొనియాడారు. ఈ మేరకు ఎంపీని అభినందిస్తూ మోడీ స్వయంగా లేఖ రాశారు.

‘‘రాజ్యసభలో మొదటిసారి చేసిన మీ ప్రసంగాన్ని విన్నాను. మీరు లేవనెత్తిన అంశాలు బాగున్నాయి. ప్రజా సంక్షేమం, ప్రజాస్వామ్య విలువల పట్ల మీకు ఉన్న నిబద్ధత కనిపిస్తోంది. మీ మాటలు ఎంతో స్ఫూర్తినిచ్చాయి. దేశ సేవకు మీ కృషిని ఇలానే కొనసాగించాలి’’అని మోడీ పేర్కొన్నారు. కాగా, ఇటీవల రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సదానందన్ మాట్లాడుతూ.. ఏదైనా విషయంలో కేంద్రాన్ని గుడ్డిగా వ్యతిరేకించొద్దని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే 31 ఏళ్ల క్రితం.. ఓ రాజకీయ పార్టీకి చెందిన కార్యకర్తలు తనపై దాడి చేశారని, పథకం ప్రకారమే రెండు కాళ్లను నరికివేశారని గుర్తుచేశారు. తన రెండు కృత్రిమ కాళ్లను తీసి టేబుల్‌పై పెట్టి.. ఆయన విపక్షాలను నిలదీయడం చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే.

# ఉక్రెయిన్- రష్యా యుద్ధం..

## డెడ్‌లైన్ విధించిన అమెరికా



**కీవ్, ఫిబ్రవరి 7 :** ఉక్రెయిన్- రష్యా యుద్ధం ముగింపునకు అమెరికా తనవంతు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. వాషింగ్టన్ మధ్యవర్తిత్వంలో అబుధాబీ వేదికగా ఇరుదేశాల ప్రతినిధులు చర్చలు నిర్వహించారు. ఈ క్రమంలోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది జూన్‌లోగా యుద్ధం ముగింపుపై ఓ ఒప్పందానికి రావాలంటూ ఇరుపక్షాలకు అమెరికా డెడ్‌లైన్ విధించిందని తెలిపారు. ఒకవేళ గడువులోగా లక్ష్యం నెరవేరకపోతే.. దాన్ని సాధించేందుకు ట్రంప్ యంత్రాంగం ఇరుపక్షాలపై ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉందని చెప్పారు.

‘‘ఈ వేసవి ప్రారంభంలోగా యుద్ధాన్ని ముగించాలని అమెరికన్లు సూచించారు. జూన్ నాటికి అన్ని వ్యవహారాలను కొలిక్కి తీసుకురావాలని చెప్పారు. యుద్ధానికి తెరదించేందుకు అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో అన్ని కార్యక్రమాలకు సంబంధించి ఒక స్పష్టమైన షెడ్యూల్ కావాలన్నారు. దీని ప్రకారం సంబంధిత పక్షాలపై అమెరికా ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉంది’’ అని జెలెన్స్కీ మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మూడో విడత చర్చలు అమెరికాలో నిర్వహించేందుకు ఆ దేశం ముందుకొచ్చిందని, దీనికి తమ తరఫున అంగీకారం తెలిపినట్లు చెప్పారు. దాదాపు నాలుగేళ్లుగా సాగుతున్న యుద్ధానికి తెరదించే ప్రయత్నాల్లో భాగంగా ఉక్రెయిన్, రష్యా ప్రతినిధులు ఇప్పటికే రెండుసార్లు సమావేశమయ్యారు. అబుదాబీ వేదికగా నిర్వహించిన రెండో విడత భేటీలో అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ తదితరులు పాల్గొన్నారు. అయితే, ఇరుపక్షాలూ పరస్పరం ప్రత్యేకమైన డిమాండ్లను వీడకపోవడంతో ఎటువంటి పురోగతి లభించలేదు. డాన్‌బాస్ నుంచి వైదొలగాలని కీవ్‌పై మాస్కో ఒత్తిడి తెస్తోంది. ఈ షరతును ఎప్పటికీ అంగీకరించబోమని ఉక్రెయిన్ స్పష్టం చేస్తోంది.

# ఇది గ్రేట్ న్యూస్.. ట్రంప్నకు థాంక్స్: మోదీ



**ఢిల్లీ, ఫిబ్రవరి 7:** భారత్- అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారైంది. ఇరుదేశాలు చేసిన సంయుక్త ప్రకటనపై భారత ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. ఇది ఇరుదేశాలకు గుడ్ న్యూస్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

‘‘భారత్, అమెరికాలకు ఇది మంచి శుభవార్త. ఇరుదేశాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందానికి ఫ్రేమ్‌వర్క్‌ను ఖరారు చేశాం. మన దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం, వ్యక్తిగత నిబద్ధతతో కృషి చేసిన ట్రంప్‌నకు కృతజ్ఞతలు. ఇది మన భాగస్వామ్యం, పెరుగుతున్న నమ్మకం, చైతన్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది భారత్‌లోని రైతులు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్ ఆవిష్కర్తలు, మత్స్యకారులకు కొత్త అవకాశాలు సృష్టిస్తుంది. ఇది ‘మేక్ ఇన్ ఇండియా’ లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. దీనిద్వారా మహిళలు, యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి’’ అని మోడీ ఎక్స్‌లో రాసుకొచ్చారు. తాజా ఒప్పందం నేపథ్యంలో భారత ఉత్పత్తులపై ఉన్న 50శాతం సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నట్లు అమెరికా పేర్కొంది. తమ దేశం నుంచి 500 బిలియన్ డాలర్ల విలువైన దిగుమతులకు భారత్ అంగీకరించిందని తెలిపింది.

# వందే భారత్ రైళ్లలో బాంబు కలకలం

### బెదిరింపులు..ఉగ్ర కుట్రగా అనుమానం

### రంగంలోకి దిగిన డాగ్,బాంబ్ స్క్వాడ్



**హైదరాబాద్,ఫిబ్రవరి 7(మనం,ప్రత్యేక ప్రతినిధి):** వందే భారత్ రైళ్లకు బాంబు కలకలం చోటుచేసుకుంది. ఈక్రమంలో వందే భారత్ రైళ్లను పేల్చేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తి నుంచి దక్షిణ మధ్య రైల్వే అధికారులకు బెదిరింపు లేఖ అందాయి. దీంతో భద్రతా దళాలు హై అలర్ట్ ప్రకటించాయి. వివరాల్లోకి వెళితే..ఈ నెల 3న పోస్టు ద్వారా రైల్వే జనరల్ మేనేజర్ కార్యాలయానికి బాంబు బెదిరింపు ఒక లేఖ అందింది. ఆ లేఖలో హైదరాబాద్‌లో మకాం వేసిన నలుగురు సభ్యుల జిహాదీ బృందం వందే భారత్ రైళ్లను టార్గెట్గా చేసుకుని బాంబులు అమర్చి, సుమారు 250 మందిని హతమార్చనున్నట్లు గుర్తు తెలియని ఆగంతకుడు హెచ్చరించాడు. ఈ నేపథ్యంలో లేఖ అందిన వెంటనే అప్రమత్తమైన రైల్వే రక్షణ దళం , ప్రభుత్వ రైల్వే పోలీస్ , ఇంటెలిజెన్స్ విభాగాలు ముమ్మర తనిఖీలు చేపట్టాయి. ముఖ్యంగా సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ వంటి కీలక స్టేషన్లలో వందే భారత్ రైళ్లలో డాగ్,బాంబ్ స్క్వాడ్‌లతో పాటు జీఆర్పీ పోలీసులు పలు రైళ్లలో ఆకస్మిక తనికీలు చేపట్టారు. అదేవిధంగా రైల్వే ట్రాక్లను, కోచ్‌లను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయి. ముఖ్యంగా పలు రైల్వే స్టేషన్‌లలో సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించడంతో పాటు అనుమానితుల కదలికలపై నిఘా పెంచారు. ప్రయాణీకులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పద వస్తువు లేదా వ్యక్తి కనిపిస్తే వెంటనే 139 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు.

# రాహుల్ ఆరాటమంతా హెడ్‌లైన్‌ల కోసమే

- కేంద్ర మంత్రి రిజిజు విమర్శలు



**పాట్నా, ఫిబ్రవరి 7:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు విమర్శలు చేశారు. హెడ్‌లైన్లలో నిలిచేందుకు ఆయన ఆరాటపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ మేరకు బీహార్ రాజధాని పాట్నాలో శనివారం మీడియాతో మాట్లాడారు.

‘‘ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం ఎంతో పురోగతి సాధించింది. తమ 60 ఏళ్ల పాలనలో దేశాన్ని బలహీనపరిచిన కాంగ్రెస్‌ను ప్రజలు ఇక విశ్వసించరు. వార్తల్లో నిలవాలన్న తాపత్రయంతోనే రాహుల్ గాంధీ అసంబద్ధ వాదనలు చేస్తున్నారు. అయితే ఇవన్నీ ఎలాంటి ఫలితాలను ఇవ్వవు’’ అని రిజిజు విమర్శించారు.

రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగం లేకుండానే లోక్‌సభలో ఆమోదం తెలిపిన సంగతి తెలిసింది. ఆ పరిణామంపై రిజిజు మాట్లాడారు. ‘‘ఆ రోజు 40-50 మంది విపక్ష ఎంపీలు స్పీకర్ చాంబర్లోకి దూసుకెళ్లారు. సరైన పద్ధతిలో మాట్లాడలేదు. అప్పుడు నేను కూడా చాంబర్‌లోనే ఉన్నాను. అప్పటికే లోక్‌సభలో ప్రధాని మాట్లాడేందుకు షెడ్యూల్ ఖరారైంది. వారి తీరు చూసిన తర్వాత ప్రధాని సభకు రాకపోవడమే మంచిదనే నిర్ణయం తీసుకున్నాం.

మేం అధికారంలో ఉన్నాం. మేం మార్షల్స్‌ను ఉపయోగించొచ్చు. కానీ మేం అలా చేయాలనుకోలేదు. అందుకే ప్రధాని మాట్లాడకుండానే తీర్మానానికి ఆమోదం లభించింది’’ అని మంత్రి మాట్లాడారు.

# అటు చర్చలు.. ఇటు ఆంక్షలు

## ఇరాన్‌పై ట్రంప్ భిన్న వైఖరి



**వాషింగ్టన్, ఫిబ్రవరి 7:** అమెరికా, ఇరాన్ మధ్య ఒమన్లో చర్చలు మొదలైన సంగతి తెలిసిందే. అదే సమయంలో ఇరాన్ చమురుపై అగ్రరాజ్యం ఆంక్షలు విధించడం గమనార్హం. ఆ దేశంతో ముడిచమురు వ్యాపారం సాగిస్తున్న 15 సంస్థలు, 14 రహస్య నౌకలపై ఈ ఆంక్షలు విధించినట్లు అమెరికా విదేశాంగశాఖ వెల్లడించింది.

‘‘ఈ చమురు వ్యాపారం నుంచి వస్తున్న ఆదాయాన్ని విదేశాల్లో ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడానికి, తమ పౌరులను అణచివేయడానికి ఇరాన్ ఉపయోగిస్తోంది. అందుకే వారి ఆదాయ మార్గాలను అడ్డుకునేందుకు ఆంక్షలు విధిస్తున్నాం’’ అని విదేశాంగ శాఖ ప్రకటించింది. ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు, పెట్రోకెమికల్ ఉత్పత్తులకు సంబంధించిన వ్యాపార నెట్‌వర్క్‌పై అమెరికా తన చర్యలు కొనసాగిస్తుందని పేర్కొంది. ఇదిలాఉంటే.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నవేళ ఒమన్ వేదికగా అమెరికా ప్రతినిధులతో మొదలైన చర్చలను ‘చాలా మంచి ఆరంభం’గా ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ అభివర్ణించారు. అణు కార్యక్రమంపై భవిష్యత్ సంప్రదింపులకు బాటలు పరచడం పైనే ప్రాథమికంగా తాము దృష్టిసారించినట్లు చెప్పారు.

తమతో అణుఒప్పందం కుదుర్చుకునేలా ఇరాన్‌పై అమెరికా ఒత్తిడి కొనసాగుతోంది. ఒకవేళ డీల్ కుదరకపోతే.. పరిణామాలు ఎలా ఉంటాయో ఆ దేశానికి తెలుసని అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. ఒప్పందం కుదుర్చుకోవడానికి టెహ్రాన్ ఆసక్తిగా ఉందన్నారు. ఆ దేశం వైపు తమ నౌకాదళం కదులుతుందని, అది అక్కడికి చేరుకున్న తర్వాత ఎలా పనిచేస్తుందో చూద్దామంటూ పరస్పర భిన్నమైన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేసుకోవడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయకూడదనే షరతును పునరుద్ఘాటించారు.

# కర్ణాటకలో సీఎం ఎవరనేది కాలమే సమాధానం చెబుతుంది

## ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్



**బెంగళూరు, ఫిబ్రవరి 7 :** కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశం మరోసారి చర్చకు వచ్చింది. ఈ విషయంపై డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం మార్పుపై కాంగ్రెస్ హైకమాండ్ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానని, తాను సీఎం కావడంపై కాలమే సమాధానం చెబుతుందని తెలిపారు. ఈ మేరకు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

మార్చిలో ప్రవేశపెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ తర్వాత సీఎం పదవి స్వీకరిస్తారా? అని డీకేను మీడియా ప్రశ్నించగా.. సీఎం మార్పుపై కాంగ్రెస్ అధిష్ఠానందే తుది నిర్ణయమని, తాను ఎప్పుడు సీఎం పదవి చేపట్టేదీ కాలమే నిర్ణయిస్తుందన్నారు. మరోవైపు, ఇటీవల తన తండ్రి ఐదేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేసుకుంటారని, దీనిపై కాంగ్రెస్ అధిష్ఠానం స్పష్టత ఇచ్చిందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలపైనా డీకే స్పందించారు. ఎమ్మెల్సీ యతీంద్ర తమ హైకమాండ్ అని, ఆయన చెప్పిన విషయాన్ని గౌరవిస్తామంటూ వ్యంగ్యంగా బదులిచ్చా

# ప్రజా సేవకు 45 ఏళ్ల జీవితం అంకితం

- జన సమస్యలపై ఆ దంపతుల కృషి మరవలేని
- వార్డును అభివృద్ధి ప్రజలకు సంక్షేమ అందించేందుకు ముందుకు
- మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి తండ్రి రామచంద్ర రెడ్డి





**సూర్యాపేట, ఫిబ్రవరి 07 (మనం ప్రతినిధి):** ప్రజలకు తాను ఉన్నానంటూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం గత 45 ఏళ్లుగా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూ వస్తున్న కొండపల్లి భద్రమ్మ సాగర్ రెడ్డి 45 ఏళ్ల రాజకీయ ప్రస్థానం - ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతూ వస్తున్నారు. అంతేకాకుండా ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్థానిక శాసనసభ్యులు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సహకారంతో తాను గతంలో ప్రాతినిధ్యం వహించిన వార్డులను ఎంత అభివృద్ధి చేసిన ఘనత సాగర్ రెడ్డికి దక్కుతుందని చెప్పక తప్పదు. మౌలిక వసతుల కోసం తాను ప్రాతినిధ్యం వహించిన పలు వార్డుల్లో ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు తెప్పించి వార్డు అభివృద్ధి చేసిన తీరును అక్కడి స్థానిక ప్రజలు ఇప్పటికీ చర్చించుకుంటున్నారు. వార్డు మారిన ప్రజా సేవలు మాత్రం మార్పు ఉండదని నిరూపించిన ఈ దంపతులు సూర్యాపేట మున్సిపాలిటీ రాజకీయాల్లో కొండపల్లి కుటుంబం 1981 నుండి నిరంతరంగా ప్రజల మధ్య నిలిచి 2026లో 7వసారి ఎన్నికల బరిలో నిలిచారు. సుధీర్ గా రాజకీయం ప్రస్థానం కలిగి1981 - 11వ వార్డు - సాగర్ రెడ్డి, 1995 - 5వ వార్డు - భద్రమ్మ, 1999 - 11వ వార్డు - భద్రమ్మ, 2005 - 6వ వార్డు - సాగర్ రెడ్డి, 2014 - 9వ వార్డు - భద్రమ్మ, 2019 - 33వ వార్డు - భద్రమ్మ,2026 - 31వ వార్డు - సాగర్ రెడ్డి, సేవే సిద్ధాంతం అభివృద్ధే లక్ష్యం వార్డు ప్రజల దీవెనలతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోనే రికార్డు స్థాయిలో నిలిచారు అంటంలో ఎటువంటి సందేహం లేదు.నమ్మకం అనుభవం అంకితభావం ఇవే మా బలం అంటూ మరింత అభివృద్ధి కోసం మళ్లీ 31 వ వార్డు ప్రజల ముందుకు వచ్చి ఇక్కడ కూడా తన సత్తా చాటి ఈ వార్డు ప్రజల సమస్యలను శాశ్వత పరిష్కారం చూపించే దిశగా అడుగులు వేస్తున్నట్లు ఇందులో భాగంగానే ప్రతి అంశాన్ని ఓటర్లకు వివరిస్తూ విజయం కట్టబెట్టాలని ఓటర్లను అభ్యర్థించారు.

**మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తండ్రి ప్రచారం**

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంట తండా జగదీశ్వర్ రెడ్డి తండ్రి నాగారం సర్పంచ్ గుంతకండ్ల రామచంద్రారెడ్డి గులాబీ పార్టీ 31 వార్డు అభ్యర్థి కొండపల్లి సాగర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ఇంటింటికి వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించొద్దు



- మైనార్టీ గురుకుల పాఠశాల అధికారులకు వినతి అందజేసిన అఖిలపక్షం నాయకులు

**తుంగతుర్తి, ఫిబ్రవరి 7,(మనం న్యూస్):** మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించొద్దని డిమాండ్ చేస్తూ శనివారం అఖిలపక్షల ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీ సంక్షేమ సంఘం అసిస్టెంట్ సెక్రెటరీ కయూమ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా మాట్లాడుతూ... తుంగతుర్తి ప్రాంతంలో సరైన వసతులు లేవనే సాకుతో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను వేరే ప్రాంతానికి తరలిస్తామంటే ఊరుకునేలేదని హెచ్చరించారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మరియు స్థానిక ఎమ్మెల్యే స్పందించి పాఠశాలకు నూతన ప్రభుత్వ భవనాన్ని మంజూరు చేయాలని సరైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తడకమళ్ళ రవికుమార్, గొపగాని రమేష్, నారాయణదాసు నాగరాజు, ఉప్పుల నాగమల్లు బొజ్జ సాయికిరణ్, సాయి కృష్ణ , మహేష్, గణేష్ పాల్గొన్నారు.

## లక్ష్మీ తిరుపతమ్మ తిరునాళ కమిటీ నియామకం



**చింతలపాలెం, ఫిబ్రవరి 7 (మనం న్యూస్):** మండల పరిధిలోని దొండపాడు గ్రామం లో వేం చేసిఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి జాతర ఉత్సవాలను ఘనంగా జరుపుటకు శుక్రవారం నాడు ఆలయ చైర్మన్ గున్నం రమాదేవి నాగిరెడ్డి, వారి కుమారుడు విజయ భాస్కర్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు, భక్తుల ఆధ్వర్యంలో నూతన ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. మార్చి 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు 5 రోజులపాటు జరుగు జాతరలో 9 మంది కమిటీ సభ్యులు మరియు 18 మంది కార్యవర్గ సభ్యులచే కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో చైర్మన్గా కలగట్ల కోటిరెడ్డి, వైస్ చైర్మన్ గా చెన్నకేశ వెంకయ్య యాదవ్, సెక్రటరీగా చిలకల నాగార్జున్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఆవులూరు శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ మధిర శంకర్ రెడ్డి గౌరవ సలహాదారులుగా గోపిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఎర్రబాటి సీతారామయ్య, చిన్నబోయిన వీర్రాజు, సాలె శివ లను ఎంపిక చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెన్నకేశవ వెంకయ్య, వైస్ సర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మరియు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## కోర్టు ప్రాంగణంలో ప్రథమ చికిత్స కేంద్రం

**సూర్యాపేట, ఫిబ్రవరి 07(మనం ప్రతినిధి):** కోర్టుకు వివిధ కేసుల కోసం హజరయ్యే కక్షిదారులతో పాటు న్యాయవాదుల కొరకు జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రథమ చికిత్స కేంద్రం డిస్పెన్సరీని ఏర్పాటు చేసినట్లు సూర్యాపేట జిల్లా పోర్ట్ పోలియో జడ్జి జస్టిస్ టి. మాధవి దేవి తెలిపారు. శనివారం కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రం. మెడికల్ డిస్పెన్సరీని జస్టిస్ టి. మాధవి దేవి వర్చువల్ గా ప్రారంభించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ టి. మాధవి దేవి మాట్లాడుతూ... జిల్లా కోర్టులో వివిధ కేసులలో హాజరయ్యే కక్షిదారుల తోపాటు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కొరకు కోర్టు ప్రాంగణంలో ప్రథమ చికిత్స కేంద్రాన్ని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఈ కేంద్రంలో ఒక డ్యూటీ డాక్టర్, ఒక స్టాఫ్ నర్స్ అందుబాటులో ఉంటారని, అత్యవసర చికిత్సతో పాటు దీనిలో 105 రకాల రక్త పరీక్షలు



నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి శనివారం ఫిజియోథెరపీ డాక్టర్ కూడా అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి పర్వీన్ కౌసల్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గోపు రజిత, మొదటి జూనియర్ సివిల్ జడ్జి ఎన్. అపూర్వ రవళి, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మంచాల మమతా, కోదాడ, తుంగతుర్తి, హుజూర్ నగర్ న్యాయమూర్తిలతో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొంపల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరబోయిన రాజు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## పులి సంచరిస్తున్నదన్న భయంతో ప్రజలు



**తిరుమలగిరి ఫిబ్రవరి 07 (మనం న్యూస్):** తిరుమలగిరి ,నాగారం మండలాల్లో పులి సంచరిస్తుందన్న సమాచారంతో ఈ రెండు మండలాలకు సంబంధించిన ప్రజలు, రైతులు భయాందోళన చెందుతున్నారు. శనివారం తిరుమలగిరి మండలం రాజా నాయక్ తండ పరిసర ప్రాంతాల్లో పులి సంచరించినట్లు సమాచారంతో ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలు భయాందోళన చెందుతున్నారు.ఇదే సమయంలో నాగారం మండలం వస్తాల సమీపంలో పులి అన వాళ్ల కనిపించాయని ఆ ప్రాంత ప్రజలను రైతులు భయాందోళన గుర. విషయం తెలుసుకున్న రెవెన్యూ, అటవీ శాఖఅధికారులు తక్షణమే స్పందించి ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించారు.

## సంఘ బంధం భవన నిర్మాణానికి శంకుస్థాపన



**పెన్ పహాడ్, ఫిబ్రవరి 07 (మనం న్యూస్):** మండలంలోని చీదెళ్ల గ్రామంలో సంఘ బంధం-2 భవన నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి పది లక్షల రూపాయలు మంజూరు కాగా శనివారం స్థానిక సర్పంచ్ వరికల్లు పద్మ శ్రీనివాస్ మార్కింగ్ చేసి శంకుస్థాపన నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంఘ బంధం భవనాల ద్వారా పొదుపు సంఘాలు బలోపేతం అవుతాయని ప్రతి నెల గ్రామంలో నిర్వహించే పొదుపు మహిళ సంఘాల సమావేశాలకు ఈ భవనాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ శ్రీకాంత్ రెడ్డి, సిసి పద్మావతి, ఉప సర్పంచ్ దేవవరం ప్రభాకర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి దారవత్ రమేష్ నాయక్, సంఘబంధం అధ్యక్షురాలు మర్రిపల్లి ప్రమీల, వివోఏ కొండమీది విజయ, గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఎన్నికల సంబంధిత ఫిర్యాదులకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు,ఫిబ్రవరి7, మనం ప్రతినిధి:** 2వ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికలు-2026 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు మున్సిపాలిటీకి 1వ సాధారణ ఎన్నికల లో మొత్తం 20 కౌన్సిల్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, ఎం సి ఎం సి, ఎం సి సి, ఇతర ఎన్నికల సంబంధిత పర్యవేక్షణ బృందాలను, ఎన్నికల అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నేపథ్యం లో ప్రజలను ప్రలోభ పెట్టే నగదు, మద్యం, కానుకల పంపిణీ, ప్రచారం, అక్రమ నగదు రవాణా, ఇతర ప్రభావిత అంశాలపై నిఘా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అంశాలు ఎవరి దృష్టిలోకైనా వచ్చినట్లయితే కంట్రోల్ రూమ్ నం.18004257109 లో ఫిర్యాదు చేయవచ్చని, ఇతర ఎన్నికల సంబంధిత సమాచారం కోసం సంప్రదించవచ్చని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పోలింగ్ సిబ్బంది రెండో విడత రాండమైజేషన్ పూర్తి

- అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు



**ములుగు,ఫిబ్రవరి 7మనం ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జనరల్ అబ్జర్వర్ గంగాధర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా అనుసరిస్తూ ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టగా, అదనపు కలెక్టర్, జనరల్ అబ్జర్వర్లు దానిని నిశితంగా పరిశీలించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పకడ్బందీగా అమలు చేస్తూ టి-పోల్ పోర్టల్ ద్వారా ఎన్నికల విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు 24 మంది, ఏపిఓలు 24, ఓపిఓలు 72 మందికి రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు సంబంధించి 20 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు అదనపు కలెక్టర్ వివరించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, ఈడీఎం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కులాంతర వివాహం ఆగ్రహంతో ఇల్లు దగ్ధం



- నిందుతులను అదుపులోకి తీసుకున్న ఏసీపీ, ఎస్ ఐ

**భీమారం పిబ్రవరి 7(మనం న్యూస్)** మండలంలోని ధాంపూర్ గ్రామంలో ఎస్.సి మాదిగ సామజికానికి చెందిన అబ్బాయి,బీసీ మంగలి సామజికానికి చెందినటువంటి అమ్మాయి ఇద్దరు కలిసి కులాంతర వివాహం చేసుకున్నారు.అయితే ఈ తరుణంలో, అమ్మాయి కుటింబికులు, ఆగ్రహంతో, అబ్బాయి ఇంటిపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టడంతో, పూర్తిగా కాలి బూడిదైంది.వివరాలోకి వెళ్ళితే ధాంపూర్ గ్రామానికి చెందిన జంగపల్లి సులేమాన్,తండ్రి పెద్ద పోషం, వయస్సు (28) కులం ఎస్ సి -మాదిగ. అదే గ్రామానికి చెందిన బీసీ -మంగళి కులానికి చెందిన చెరుకు.లచ్చయ్య కూతురు అయిన చెరుకు అంజలి,( 20)అనే అమ్మాయిని ప్రేమించి 06.02.2026 న కరీంనగర్ లో పెళ్లి చేసుకున్నాడు.ఈ విషయం తెలిసి ఆ అమ్మాయి అన్నయ్యలు అయిన 1.చెరుకు అంజి.(30) కులం మంగళి, 2.చెరుకు సంపత్,(30) 3.చెరుకు లక్ష్మణ్ లు ముగ్గురు కలిసి గొడ్డళ్లు,పెట్రోల్ పట్టుకోని జంగపల్లి.పెద్ద పోషం ఇంటి వద్దకు వెళ్ళి మాదిగ కులానికి చెందిన వాడు మా అమ్మాయినే తీసుకెళ్ళి పెళ్లిచేసుకుంటాడా అని అరుస్తూ వాళ్ళని ఈరోజు చంపుడే అని సులేమాన్ ఇంటి వద్దకి వెళ్ళగా ఆ సమయంలో,ఇంటివద్ద ఎవరు లేకపోవడంతో, వారు ముగ్గురు ఇంటి తలుపులు పగలగొట్టి ఇంట్లోకి వెళ్ళి,ఇంట్లో ఉన్న వస్తువులని గొడ్డళ్లతో పగలగొట్టి,వెంట తెచ్చిన ప్లాస్టిక్ బాటిల్ లోని, పెట్రోల్ ని ఇంట్లో వస్తువులపై పోసి నిప్పు పెట్టడంతో,దింతో ఇంట్లో మంటలు లేచి,ఇల్లంతా మంటల్లో కాలిపోయింది. దీనివల్ల ఇంటి యజమాని జంగపల్లి.పెద్దపోషం కి ఆస్తి నష్టం జరిగి నిలువ నీడ లేకుండా పోయింది.ఈ విషయంపై జంగపల్లి. పెద్ద పోషం భీమారం పోలీస్ స్టేషన్ లో,శనివారం 07.02.2026 న పిర్యాదు చేయడంతో,కేసు నమోదు అయింది. ఈ యొక్క కేసుని జైపూర్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్,ఏ.వేంకటేశ్వర్ దర్యాప్తు చేసి, నిందితులని భీమారం మండల కేంద్రములోని,అవుడం ఎక్స్ రోడ్డు వద్ద అదుపులోకి తీసుకుని, అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో,హాజరు పరుస్తామని, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ తెలిపారు.ఈ సందర్భంగా భీమారం ఎస్ ఐ ఏ.రాజేందర్ ఉన్నారు.

## కాంగ్రెస్‌వి మోసపూరిత మాటలే




- రెండేళ్లలో ఏం చేసిండ్లో ఆలోచన చేయాలి.
- మంథని సమగ్రాభివృద్ధి కోసమే తమ ఆరాటాం
- బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి
- మంథని మాజీఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని, ఫిబ్రవరి07 (మనంన్యూస్):** అధికారం,పదవుల కోసం కాంగ్రెస్ అబద్దాలు, మోసపూరిత మాటలతో మోసం చేస్తారని,నమ్మి మోసపోతే గోసపడుతామని మంథని మాజీఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బాగంగా శనివారం మంథని పట్టణంలోని గాంధీ చౌక్ ఏరియా,7,8,9వ వార్డుల్లో ఆయా వార్డుల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస పార్టీ నాయకులేనని గమనించాలన్నారు. అనేక మార్లు ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని ఆయన గుర్తు చేశారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో అనేక హమీలు ఇచ్చి అభివృద్ధి చేస్తామంటూ ప్రగల్బాలు పలికిన నాయకులు ఈ రెండేళ్ల కాలంలో ఏం చేశారని ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఎన్నికలు, ఓట్లు వస్తేనే ప్రజలు గుర్తుకు వస్తారని ఆయన విమర్శించారు. ఆనాడు మున్సిపల్ ఎన్నికల సమయంలో మంథని ఎమ్మెల్యే మంథని అభివృద్ధికి మానీఫెస్టో తయారు చేసి మర్చిపోయాడని, మంథని ప్రజలతో పాటు యావత్ తెలంగాణ ప్రజలను మానీఫెస్టో పేరుతో మోసం చేశాడని అన్నారు.ఇచ్చిన హమీలను అమలు చేయాలని కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని,ఓట్ల కోసం వచ్చే నాయకులకు కాంగ్రెస్ బాకీ కార్డులను చూపించాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్ల కాలంలో మంథని ఎంత అభివృద్ధి చెందిందో బేరీజు వేసుకోవాలని,పట్టణ సమగ్రాభివృద్ధి కోసమే ఆరాటపడుతున్నామని ఆయన అన్నారు. కాంగ్రెస్కు అవకాశం కల్పిస్తే ఇండ్ల కూల్చివేతలను, పర్మిషన్లకు కమీషన్లు తప్ప అభివృద్ధి అనేది ఉండదన్నారు. ఆనాడు ప్రతి గల్లీకి సీసీ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీలకు శ్రీకారం చుట్టిన విషయాన్ని మర్చిపోవద్దన్నారు. మంథని మున్సిపాలిటీ లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగిరితేనే ప్రజలకు ప్రయోజనం ఉంటుందని, అవినీతిరహిత పాలనను అందిస్తామని ఆయన ఈ సందర్భంగా హమీ ఇచ్చారు.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుని పట్టణ అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.

## జనని ట్రస్టు ద్వారా ఇంటి వద్దకే రేషన్

- వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టిన సర్పంచ్
- వృద్ధులు, దివ్యాంగులకు తీపి కబురు



**గంగాధర, ఫిబ్రవరి 07, (మనం న్యూస్) :** తమ కోసమే ఏదైనా పని చేస్తే అది స్వార్థం. అదే సమాజం కోసం చేస్తే సేవ. మానవసేవయే.. మాధవసేవ అని నమ్మిన ఓ సర్పంచ్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వివరాల్లోకి వెళితే గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామ సర్పంచ్ దాసరి శంకరయ్య 'జనని ట్రస్టు' అనే సంస్థను వ్యవస్థాపించి వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు ఆసరగా నిలుస్తున్నారు. రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వము అందిస్తున్న రేషన్ సరుకులు, సన్న బియ్యంను వృద్ధులు, దివ్యాంగుల ఇళ్ల వద్దకు జనని ట్రస్టు ద్వారా ప్రత్యేకమైన వాహనము ఏర్పాటు చేసి సరుకులను అందజేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో రేషన్ సరుకుల కొరకు వికలాంగులు, వృద్ధులు క్యూ లైన్ లో నిలబడలేక అవస్థలు పడుతున్న పరిస్థితిని గమనించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఇకనుండి వృద్ధులు, దివ్యాంగులకు రేషన్ డీలర్లు ఇంటి వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని, వీరందరికీ జననీ ట్రస్టు ద్వారా నేరుగా వారి ఇళ్లకే రేషన్ సరుకులు పంపిణీ జరిగే విధంగా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ శంకరయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి ద్యావ బహదూర్ రెడ్డి, వార్డు సభ్యులు బండ అంజయ్య, బోనాల లావణ్య, న్యాతరి లింగయ్య, గాలి లక్ష్మి, గాలి వర్షిత, జక్కుల ప్రశాంత్, దుమాల అరుణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అడిగిన అన్ని పనులు ఇవ్వకుంటే నిలదీయండి

- కోట్ల రూపాయలతో మున్సిపల్ ను అద్భుతంగా మలుస్తున్న
- మున్సిపల్ ను అద్భుత పట్టణంగా తీర్చి దిద్దినందుకు కృషి చేస్తా
- గత పాలకులు పట్టణాన్ని పట్టించుకున్నపాపాన పోలేదు
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించండి
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు





సుల్తానాబాద్, ఫిబ్రవరి 07 (మనం న్యూస్): సుల్తానాబాద్ మున్సిపల్ ను కోట్లాది రూపాయలతో అద్భుత నగరంగా తీర్చిదిదెందుకు కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు అభ్యర్థి అంతటి పుష్పలత 5 వార్డ్ అభ్యర్థి జరిగే శోభారాణి శ్రీనివాస్ 9వ వార్డు తొర్రికొండ ప్రభాకర్, 8 వార్డు అభ్యర్థి చింతల రాజు , 6 వార్డు పాకం సాయికిరణ్ యాదవ్ 1 వార్డు ఈర్ల స్వరూప సదానందం , లా కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన రెండు సంవత్సరాల కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అద్భుత పాలనను అందిస్తున్నారని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ 5 లక్షల ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచారని రైతు రుణమాఫీ సన్నబడ్లకు బోనస్, ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డులు, ఉచిత కరెంటు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసింది శూన్యమని పెద్దపల్లి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో భ్రష్టు పట్టించారని సుల్తానాబాద్ మండలం పై సమితి తల్లి ప్రేమను చూపారని గత పాలకులు కేవలం ఆస్తులు సంపాదించుకునేందుకే అధికారంలోకి వచ్చారని. తాను అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే ప్రజల కోరిక మేరకు నియోజకవర్గంలో 1000 కోట్లతో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న తెలిపారు. సిసి రోడ్లు డ్రైనేజీలు తోపాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నానని కుల సంఘాల భవనాలను అందిస్తూ ప్రతి కులానికి ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. బోర్లు లేని ప్రదేశాలలో బోర్లను వేపించడం జరుగుతుందన్నారు. సుల్తానాబాద్ చెరువు తోపాటు గాంధీనగర్ లోని బ్రాహ్మణుల కుంట తొమ్మిదవ వార్డు లోని కుంటాలను బతుకమ్మ ఘాటుగా తీర్చిదిద్దామని హామీ ఇచ్చారు. లో చెరువును అద్భుతంగా మరచి సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసి ప్రజలు సాయంత్రం వేళల్లో ఉల్లాసంగా గడిపే విధంగా అద్భుతంగా నగరంగా మారుస్తామని అన్నారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియగా ముందుకు సాగుతామని . సుల్తానాబాద్ పట్టణం నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని . ఇప్పటికే సుల్తానాబాద్ పట్టణాన్ని రెండు సంవత్సరాల కాలంలో 20 కోట్లతో అభివృద్ధి చేశామని 15 కోట్లు టెండర్లు పిలిచి పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. పెద్ద చెరువును ఎనిమిది కోట్ల 50 లక్షలతో మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తామని ఐబి పాత భవనాన్ని కూల్చివేసి నాలుగు కోట్లతో నూతన భవనాన్ని నిర్మాణం చేస్తామని ప్రకటించారు. తెలంగాణ చౌరస్తా నుండి గట్టపల్లి క్రాసింగ్ వరకు 7 కోట్ల 50 లక్షలు తో సెంట్రల్ లైటింగ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఇసుకను 900 రూపాయలకు అందిస్తున్నామన్నారు.సుల్తానాబాద్ పట్టణంలో దాదాపు 220 కి పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిరుపేదలను ఆదుకున్నామని తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 15 వార్డ్ కౌన్సిలర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు. ఉచిత కరెంటును అందించిన ఘనత తమదేనన్నారు. భవిష్యత్తులో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని ఒక్క ఇల్లు ఉన్న అక్కడి వరకు సిసి రోడ్డు వేసి తీరుతామని కమ్యూనిటీ కాళ్లతోపాటు కుల సంఘ భవనాలకు ప్రహరీ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికలు అయినా అనంతరం ఎక్కడెక్కడ మంచినీటి సమస్య ఉందో అక్కడక్కడ బోర్లు వేయించి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ మార్కెట్ చైర్మన్ ప్రకాశరావు, ఆయిల రమేష్, శ్రీగిరి శ్రీనివాస్, , పెగడ పరుష రాములు, కల్లెపెల్లి జానీ, లతోపాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో మైనార్టీలు కీలకపాత్ర పోషించాలి



- అభివృద్ధి కోసం కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి
- మైనార్టీల సంక్షేమానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తా
- రాష్ట్ర మంత్రి అజారుద్దీన్

గజ్వేల్ ఫిబ్రవరి 7 మనం న్యూస్ః గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల్లో మైనార్టీలు కీలకపాత్ర పోషించాలని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే తన వంతు పూర్తి సహకారం ఉంటుందని రాష్ట్ర మంత్రి అజారుద్దీన్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు జంగం నవ్యశ్రీ,, షహనాజ్ సమీర్, నక్క సంతోషి రాములు గౌడ్, సయ్యద్ మథిన్, మునవర్ అలీలకు మద్దతుగా ఆయన మాజీ ఎమ్మెల్యేలు కూన శ్రీశైలం గౌడ్, తూంకుంట నర్సారెడ్డి, డిసిసి అధ్యక్షులు తూంకుంట అంక్షారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ లతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. గజ్వేల్ పట్టణంలో అధిక సంఖ్యలో ఉన్న మైనార్టీలు తమ కుటుంబాల అభ్యున్నతి కోసం ఐక్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా రంజక పాలన చేస్తున్నట్లు చెప్పారు. ఖజానాపై భారం పడుతున్నప్పటికీ ఇచ్చిన ప్రతి హామీ అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే నిధులు సులభంగా సాధించవచ్చని తెలిపారు. ముఖ్యంగా గ్రూపులకు అవకాశం ఇవ్వకుండా కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన అభ్యర్థిలకు పార్టీ శ్రేణులు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని తెలిపారు. అంతేకాకుండా ప్రతినిత్యం ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నేతృత్వంలో గజ్వేల్ మున్సిపల్ ను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. అయితే గజ్వేల్ మైనార్టీలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల మంజూరి తదితర వాటితో పాటు ప్రభుత్వ పథకాల వర్తింపుకు తనను నేరుగా సంప్రదించవచ్చని వివరించారు.

# డిగ్రీ పట్టాతో పాటే ఉద్యోగం



- కొత్త కోర్సును ఆఫర్ చేస్తున్న ఓపెన్ వర్సిటీ

హైదరాబాద్, మనం ప్రతినిధి : డిగ్రీ పూర్తయిన వెంటనే ఉద్యోగం సంపాదించడం ప్రతి విద్యార్థి కల. ఆ కలను సాకారం చేస్తూ డా. బీ.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌తో కలిసి వినూత్నమైన 'జాబ్ అచీవర్ - బిజినెస్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్' ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఇది విద్యార్థులకు బంగారు బాట వేయనుందని వైస్ ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి పేర్కొన్నారు. ఈ ప్రోగ్రాంలో అడ్మిషన్స్ జరుగుతున్నాయని, వర్సిటీలో ఇప్పటికే మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఇందులో చేరడానికి మార్చ్ 15 చివరి తేదీగా పేర్కొన్నారు. ప్రొ. చక్రపాణి శనివారం క్యాంపస్‌లో టీసీఎస్ ప్రోగ్రాం డైరెక్టర్ లీనా టిప్రే, ప్రతినిధి నరేందర్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎల్‌వీకే రెడ్డి, ఓఎస్‌డీ ప్రొ. రాబింద్రనాథ్ సోలమన్, ప్లేస్ మెంట్ అధికారి డా. పి. వేణుగోపాల్ రెడ్డిలతో కలిసి పోస్టర్‌ను విడుదల చేశారు. ఆసక్తి గల విద్యార్థులందరూ వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం యూనివర్సిటి వెబ్‌సైట్ లేదా 040 23680555లో లేదా టోల్-ఫ్రీ నంబర్: 1800-599-0101లో సంప్రదించాలని వారు సూచించారు.

# అధికారంలేని బీఆర్ఎస్, నిధుల్లేని కాంగ్రెస్

- అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం
- రైతుల భూములు లాక్కున్న టీఆర్ఎస్కు గజ్వేల్‌లో శిక్ష ఖాయం
- మోదీని ఒప్పించి అమృత్ సిటీ తీసుకొచ్చి గజ్వేల్‌ను అభివృద్ధి చేస్తా
- ఈటల రాజేందర్, మల్కాజ్గిరి ఎంపీ



గజ్వేల్ ఫిబ్రవరి 7 మనం న్యూస్ ః గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గజ్వేల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు. అధికారం లేని బీఆర్ఎస్, నిధుల్లేని కాంగ్రెస్తో పట్టణాల అభివృద్ధి అసాధ్యమని స్పష్టం చేశారు. ప్రజలకు నిజమైన అభివృద్ధి కావాలంటే బీజేపీకే ఓటు వేయాలని ఈటల పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో లేదని, అలాంటి పార్టీకి ఓటేస్తే తెలంగాణకు ఒరిగేదేమీ ఉండదన్నారు. కాంగ్రెస్ పరిస్థితి మరింత దయనీయంగా ఉందని, గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలకే ఒక్క రూపాయి నిధులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో మున్సిపాలిటీలకు కాంగ్రెస్ ఏం చేస్తుందని ప్రశ్నించిన ఈటల, కాంగ్రెస్కు ఓటేస్తే మున్సిపాలిటీలు అభివృద్ధి కేంద్రాలుగా కాకుండా పాలకుల స్వార్థ ప్రయోజనాల కేంద్రాలుగా మారుతాయన్నారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లు గెలిస్తే ప్రస్తుత ప్రభుత్వ సహకారం ఉండదని, దాని భారం నేరుగా పట్టణ ప్రజలపై పడుతుందని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలు అన్నీ కేవలం 15వ, 16వ ఫైనాన్స్ నిధుల కోసమే ప్రభుత్వం నిర్వహిస్తోందని విమర్శించారు. మీడియాను అడ్డుపెట్టుకుని ఆర్భాటం చేస్తూ ప్రజలను మభ్యపెడుతోందని మండిపడ్డారు. మున్సిపాలిటీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ పూర్తి సహకారం ఉంటుందని పేర్కొన్న ఈటల, తాను మోదీని ఒప్పించి గజ్వేల్కు అమృత్ సిటీ తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణకు ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి ఎలా చేయాలో చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మల్లన్నసాగర్, కొండా పోచమ్మ సాగర్ ప్రాజెక్టుల కారణంగా వేలాది రైతులు భూములు కోల్పోయారని, పరిశ్రమల పేరిట ప్రభుత్వం అనేక ఎకరాల భూములను గుంజుకుందని ఆరోపించారు. భూములు తీసుకునే సమయంలో ఇచ్చిన హామీలు నేటికీ నెరవేర్చలేదని, ముంపు బాధిత రైతుల పరిస్థితి చేపను నీటిలో నుంచి బయటకు తీసినట్లుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలు గత పాలనలో జరిగిన విధ్వంసానికి సజీవ సాక్ష్యాలని, పదేళ్లు గడిచినా బాధితులు బీఆర్ఎస్ వైపు చూడరని స్పష్టం చేశారు. రైతుల భూములు లాక్కున్న టీఆర్ఎస్కు గజ్వేల్లో శిక్ష తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కప్పర ప్రసాద్ రావు, గజ్వేల్ ఎన్నికల ఇంచార్జ్ ఆకుల విజయ్, సీనియర్ నాయకులు ఎల్లూర్ రామిరెడ్డి, నలగామ శ్రీనివాస్, సింగం సత్తయ్య, బండారు మహేష్, పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్తో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన ఉండాలి

గోదావరిఖని, ఫిబ్రవరి 07 (మనం న్యూస్)ః ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన ఉండాలని గోదావరిఖని అడిషనల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి శ్రీనివాస్ రావు అన్నారు. ఈ మేరకు రామగుండంలోని ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో విద్యార్థులకు లీగల్ అవేర్నెస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాజరై మాట్లాడారు. మహిళల చట్టాలు, న్యాయం, హక్కులు, రక్షణపై అవగాహన అవసరమని అన్నారు. అలాగే రాజ్యాంగ పరిరక్షణకు సంబంధించిన విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జీవన్ గ్లోరీ, పన్నాల్ లాయర్ గుడికందుల భూమయ్య, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, ఐటిఐ ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన కుంజా సూర్య



ములుగు, ఫిబ్రవరి 7మనం ప్రతినిధిః మండలంలోని అంకన్నగూడెం గ్రామంలో ఇటీవల బాలకుమారస్వామి జాతర సందర్భంగా నిర్వహించిన వాలీ బాల్ టోర్నమెంట్లో విజేతలైన వారికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య బహుమతులను అందజేశారు. ఈ మేరకు మొదటి బహుమతి ములుగు మండలం కన్నాయిగూడెం జట్టుకు షీల్ మరియు ప్రైజ్ మని, రెండవ బహుమతి మూడవ బహుమతి అంకన్నగూడెం జట్టుకు కుంజా సూర్య అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ నాయకులు ఆయా గ్రామ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ముందుచూపు ఎందరికో ఉపాధినిచ్చింది : కేటీఆర్



హైదరాబాద్, మనం ప్రతినిధి : యావత్ దేశంలోనే వలస కార్మికులకు ఉపాధి కల్పించే ప్రధాన వ్యవసాయ కేంద్రంగా తెలంగాణ రూపుదిద్దుకొందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఒకప్పుడు కరువుతో,ఉపాధి లేక తెలంగాణ నుంచి ప్రజలు వలస వెళ్లారని,.. కానీ అదే తెలంగాణ ఈరోజు దేశం నలుమూలల నుంచి వచ్చే వలసలను ఆదుకుంటున్నదన్నారు. ఈ మార్పు యాదృచ్ఛికం కాదు.. ఇది కేసీఆర్ వ్యవసాయ విప్లవమని ఆయన కొనియాడారు. నీళ్ల లేక పొలాలు ఎండిపోయిన రోజుల్లో వ్యవసాయం అంటే నష్టం అనే భావన ఉండేదని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ, కేసీఆర్ నీళ్లే జీవనాడి అని గుర్తించి కాళేశ్వరం వంటి చారిత్రక ప్రాజెక్టులతో రైతు పొలానికి శాశ్వత భరోసా ఇచ్చారని ఆయన తెలిపారు. నీళ్లు వచ్చాయి.. పంట వచ్చిందన్నారు. ఒక పంట కాదు - రెండు, మూడు పంటల సాగు జరుగుతుందని. సాగు విస్తరించిందని.. భూమి పని కోరింది. పంట పెరిగితే పని వచ్చిందని తెలిపారు. పని పెరిగితే వ్యవసాయ కార్మికులకు ఏడాది పొడవునా ఉపాధి లభించిందని తెలిపారు. అందుకే ఈరోజు తెలంగాణ బిహార్, ఒడిశా, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి వచ్చే వలస కార్మికులకు ఉపాధి కల్పించే దేశంలోని ప్రధాన వ్యవసాయ కేంద్రంగా మారిందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా రైతుబంధు ద్వారా రైతుకు ముందే పెట్టుబడి ఇచ్చిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. అదే పెట్టుబడి సాగును పెంచిందన్నారు. సాగు పెరిగితే రైతు నిలబడ్డాడు.. రైతు నిలబడితే కార్మికుడు బతికాడు.. గ్రామ ఆర్థిక వ్యవస్థ బలపడిందని అన్నారు. రైతుకు భరోసా ఇచ్చిన నాయకుడే, కార్మికుడికి ఉపాధి ఇచ్చిన నాయకుడు.. అతనే కేసీఆర్ అని అన్నారు. ఇది పార్టీ మాట కాదు.. ఇది పత్రికలు రాస్తున్న నిజమని స్పష్టం చేశారు. పొలాల్లో పండుతున్న పంటలు.. పనిలో ఉన్న వలస కార్మికులే సాక్ష్యమని అన్నారు. వ్యవసాయం నిలబడితేనే గ్రామం నిలబడుతుందని, గ్రామం నిలబడితేనే రాష్ట్రం నిలబడుతుందని కేసీఆర్ మాటలతో కాదు? భూమి మీద ఫలితాలతో నిరూపించారని కేటీఆర్ పేర్కొన్నారు.

# అగ్నిప్రమాదంపై అనుమానాలు

- బుడిదగా మారిన కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలు, డాక్యుమెంట్లు
- నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో ప్రమాదంపై కేటీఆర్ ద్వజం అనుమానం వ్యక్తం
- ఓటుకు నోటు కేసు వాయిస్ రికార్డింగులు..నాశనం చేసే ప్రయత్నంగా కనిపిస్తోంది?
- షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు అంచనా
- ఫోన్ ట్యాపింగ్ కేసుని కప్పిపుచ్చేందుకు చేసిన ప్రయత్నంగా కనిపిస్తోంది : కేటీఆర్

హైదరాబాద్, మనం ప్రతినిధి : హైదరాబాద్ నాంపల్లిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అయితే, ఈ ప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ... ఓటుకు నోటు కేసుకు సంబంధించిన వాయిస్ రికార్డింగులను, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆధారాలు లేకపోవడాన్ని కప్పిపుచ్చేందుకు చేసిన ప్రయత్నంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. అయితే, ప్రమాదం జరిగిన తీరుపై పూర్తి వివరాల్లోకి వెళితే... ల్యాబ్‌లోని తొలి అంతస్తులో ఉన్న కంప్యూటర్ ల్యాబ్‌లో తొలుత మంటలు చెలరేగాయి. అది కొన్ని నిమిషాల వ్యవధిలోనే భవనంలోని ఇతర ప్రాంతాలకు మంటలు వ్యాపించాయి. అగ్నిప్రమాదం కారణంగా ల్యాబ్‌లోని కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. కార్యాలయ సిబ్బంది ప్రాణ భయంతో బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది 5 ఫైరింజన్లతో అక్కడకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఇక, ఈ ప్రమాదంపై పలు అనుమానాలున్నటికి షార్ట్ సర్క్యూట్ కారణంగానే చోటుచేసుకుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు దెబ్బతిన్నాయా? అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. ఇదే అంశంపై బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ స్పందిస్తూ... ల్యాబ్ మొత్తం కాలిపోతోందని, ఏయే ఆధారాలు నాశనం చేశావు అంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ప్రశ్నించారు.

# ఆటల్లో గెలుపు ఓటమి సహజం



ములుగు,ఫిబ్రవరి 7మనం ప్రతినిధిః మంగపేట మండలానికి చెందిన గంపొనిగూడెం యువత రెండు జిల్లాల కబడ్డీ టోర్ని నిర్వహించగా ముఖ్య అతిధిగా మంత్రి సీతక్క తనయుడు కుంజ సూర్య రామ్ ఆహ్వానించారు కొన్ని అనివార్య కారణాల చేత సూర్య హాజరు కాలేక కాంగ్రెస్ నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గొండిగూడెం గ్రామానికి మొదటి బహుమతుల ప్రధానం చేశారు ద్వితీయ బహుమతి పదివేల రూపాయలు మసిరెడ్డి వెంకట రెడ్డి తాడ్వాయి మండలమ్ కి గంపొనిగుడెమ్ కి త్రుతీయ బహుమతి మండవ రామక్రుష్ణ ఐదు వెల రూపాయలు అందించారు. ఈ తెలంగాణ ప్రజా ప్రభుత్వం యువకులకు క్రీడాకారులకు అత్యున్నత స్థానం కల్పించి వివిధ రంగాల్లో అవకాశలు కల్పిస్తున్నారని అన్నారు యువకులకు ఎప్పుడు ఎక్కడ ఏ అవకాశం అవసరం ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులుగా మమ్మల్ని సంప్రదించండి అన్ని వేళలా ముందుంటాంఅని అన్నారు

# ఆదరించండి అభివృద్ధి చేస్తా

- సంగారెడ్డి 28వ వార్డు ఆర్ ఎస్ అభ్యర్థి కాశీపురం లక్ష్మి



సంగారెడ్డి ఫిబ్రవరి 7 మనంప్రతినిధి: సంగారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల్లో 28 వ వార్డు టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కాశీపురం లక్ష్మి ఆదరించండి అభివృద్ధిలో 28వ వార్డు ముందు వరుసలో ఉంచుతానని శనివారం నాడు 28వ వార్డులో కార్యకర్తలు నాయకులు తో కలిసి ఇంటింటా ప్రచారంలో భాగంగా ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు. అభివృద్ధిలో భాగంగా వార్డుల్లో నెలకొన్న సమస్యలు సిసి రోడ్స్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రధాన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు అభివృద్ధి అంటే టిఆర్ఎస్ తోని సాధ్యమవుతుందని గడిచిన రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎలాంటి అభివృద్ధి చెందలేదని అభివృద్ధి కావాలంటే టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 28వ వార్డు అభ్యర్థిగా గెలిపించాలని ప్రజలకు ఆమె కోరారు.

# దీవించండి... గెలిపించండి

- అభివృద్ధి చేసి చూపిస్తా
- సంగారెడ్డి మున్సిపాలిటీ 2వ వార్డ్ స్వతంత్ర అభ్యర్థి గౌడి చెర్ల మంజుల




సంగారెడ్డి ఫిబ్రవరి 7 మనంప్రతినిధి: సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో రెండో వార్డ్ స్వతంత్ర అభ్యర్థి గౌడి చెర్ల మంజుల దీవించి గెలిపించాలని శనివారం నాడు రెండో వార్డులు జోరుగా ప్రచారం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నన్ను దీవించి గెలిపించినట్లయితే రెండో వార్డ్ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని అన్నారు నమ్ముకున్న పార్టీలను తమను మోసం చేశాయని ప్రజాసేవ కోసం తన భర్త సాయి భాష సహాయ సహకారాలతో రెండో వార్డులు ప్రధాన సమస్యలుగా ఉన్న త్రాగునీటి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కమ్యూనిటీ హాల్స్ ఓపెన్ జిమ్ ఒంటరి మహిళలకు పెన్షన్ వితంతు పెన్షన్ తదితర ప్రభుత్వ పథకాలను వాడు ప్రజలకు అందచేస్తానని ఆమె అన్నారు.

## నెదర్లాండ్స్ పై అతికష్టం మీద గెలిచిన పాక్

పాకిస్థాన్.. పసికూన నెదర్లాండ్స్ పై అతికష్టంమీ్మద మూడు వికెట్ల తేడాతో గెలిచింది. 19.3 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 148 పరుగులు చేసింది. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 147 పరుగులకు ఆలౌటైన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ లో నెదర్లాండ్స్ దాదాపు పాకిస్థాన్ ను ఓడించినంత పనిచేసింది. పాకిస్థాన్ ఒకానొక దశలో 100 పరుగులకు అయిదు వికెట్లు కోల్పోయింది. కానీ చివర్లో ఫహీమ్ అష్రఫ్ (29, 11 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సు) వేగంగా పరుగులు రాబట్టి పాకిస్థాన్ ను ఓటమి ముప్పు నుంచి గట్టెక్కించాడు. పాక్ ఓపెనర్ ఫర్హాన్ (47; 31 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్ లు) టాప్‌స్కోరర్ గా నిలిచాడు. ఆయుబ్ (24) ఫర్వాలేదనిపించాడు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. నెదర్లాండ్స్ బౌలర్లలో ఆర్యన్ దత్, పాల్ వాన్ మీకెరెన్ తలో రెండు, లోగాన్ వాన్ బీక్, కైల్ క్లైన్, రోలోఫ్ వాన్ డెర్ మెర్వే తలో వికెట్ తీసుకున్నారు. మ్యాచ్అంతా కట్టుదిట్టంగా బంతులేసిన నెదర్లాండ్స్ బౌలర్లు అనుభవలేమితో చివరి ఓవర్లలో ఎక్కువగా పరుగులిచ్చారు. ముఖ్యంగా 19వ ఓవర్లో లోగాన్ వాన్ బీక్ 24 పరుగులిచ్చాడు.







## స్కాట్లాండ్ పై వెస్టిండీస్ విజయం

టీ20 ప్రపంచకప్ లో భాగంగా స్కాట్లాండ్ తో జరిగిన మ్యాచ్ లో వెస్టిండీస్ 35 పరుగుల తేడాతో విజయం సాధించింది. 183 పరుగుల లక్ష్యఛేదనలో స్కాట్లాండ్ తడబడి 147 (18.5 ఓవర్లు) పరుగులకు ఆలౌటైంది. బెర్రింగ్ టన్ (42), బ్రూస్(35) ఫర్వాలేదనిపించారు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. వెస్టిండీస్ బౌలర్లలో షెఫర్డ్ హ్యాట్రిక్ సహా 5 వికెట్లు తీశాడు. హోల్డర్ 2 వికెట్లు పడగొట్టగా.. జోసెఫ్, మోటీ తలో వికెట్ తీశారు.

అంతకు ముందు వెస్టిండీస్ బ్యాటర్లు సమష్టిగా కృషి చేయడంతో ఆ జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. హెట్ మయెర్ (64) అర్ధశతకంతో రాణించాడు. బ్రాండన్ కింగ్ (35), రూథర్ ఫోర్డ్ (26), పావెల్ (24), హోప్ (19), షెఫర్డ్(6₹), మ్యాథ్యూ(1₹) పరుగులు చేశారు. స్కాట్లాండ్ బౌలర్లలో బ్రాడ్ 2 వికెట్లు తీయగా.. షరీఫ్, డేవిడ్సన్, లీస్క్ తలో వికెట్ పడగొట్టారు.

## యువ భారత్‌కు బీసీసీఐ భారీ నజరానా



అండర్-19 వరల్డ్ కప్ 2026 సొంతం చేసుకున్న యువ భారత్కు బీసీసీఐ రూ.7.50 కోట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు. శుక్రవారం ఇంగ్లాండ్ తో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో టీమ్ఇండియా 100 పరుగుల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. వైభవ్ సూర్యవంశీ ఈ మ్యాచ్లో 175 పరుగులతో భారత విజయంలో కీలకపాత్ర పోషించాడు. 'అండర్-19 వరల్డ్ కప్ లో యువ భారత్ విజయం సాధించడంపై యావత్ దేశం, బీసీసీఐ గర్వంగా ఉంది. ఫైనల్లో వారు ఇంగ్లాండ్ జట్టును ఓడించారు. ఒక్క మ్యాచ్ లో కూడా ఓడిపోకుండా వరల్డ్ కప్ ను సొంతం చేసుకున్న విధానం అద్భుతం. బీసీసీఐ భారత జట్టుకు రూ.7.50 కోట్లు నగదు బహుమతి ప్రకటిస్తోంది' అని దేవ్జిత్ సైకియా ఓ వార్తసంస్థతో అన్నారు.

## ఆ విషయంలో కొత్త ట్రెండ్ సెట్ చేసిన అల్లు అర్జున్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం వరుసగా సినిమాలు చేస్తూ ఇండియాలో బిజీ హీరోగా మారాడు. ఆయన ప్రస్తుతం తమిళ దర్శకుడు అట్లీ డైరెక్షన్ లో అఅ22 అనే ప్రాజెక్టులో



నటిస్తున్నాడు. ఈ సినిమాను సన్ పిక్చర్స్ బ్యానర్ అత్యంత భారీ బడ్జెట్ తో రూపొందిస్తున్నారు. ఇక ఈ సినిమా తర్వాత మరో డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తో బన్నీ సినిమా చేయబోతున్నాడు. అయితే, రెమ్యునరేషన్ విషయంలో ఇండియాలోనే సరికొత్త ట్రెండ్ సెట్ చేశాడు ఈ స్టార్ హీరో. 'పుష్ప-2' చిత్రం కోసం అల్లు అర్జున్ సినిమాకు జరిగిన టోటల్ బిజినెస్ లో 27 శాతం వాటా తీసుకున్నాడు. ఇక ఆ సినిమాకు ఏకంగా రూ.1000 కోట్ల మేర బిజినెస్ జరగడంతో బన్నీ రూ.270 కోట్లు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు తన నెక్స్ట్ చిత్రాలకు కూడా ఇదే విధంగా 27-30 శాతం బిజినెస్ లో వాటాను తన రెమ్యునరేషన్ గా తీసుకుంటున్నాడట. ఇలా ఓ సినిమాకు జరిగే బిజినెస్ నుంచి వాటా తీసుకోవడం ఇండియన్ సినిమాలో బన్నీతో మొదలైందని చెప్పాలి. మొత్తానికి అల్లు అర్జున్ రికార్డులు క్రియేట్ చేయడంతో పాటు రెమ్యునరేషన్ విషయంలో కూడా వావ్ అనిపిస్తున్నాడు.



## ప్రభాస్ రేర్ ఫీట్.. తొలి ఇండియన్ యాక్టర్‌గా రికార్డు

టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ క్రేజ్ అంతర్జాతీయ స్థాయిలో మరోసారి మారుమోగిపోతుంది. తాజాగా జపాన్ కు చెందిన ప్రముఖ మ్యాగజైన్ 'అనన్' కవర్ పేజీపై ప్రభాస్ చోటు సంపాదించి అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. ఫిబ్రవరి 10న విడుదల కానున్న ఈ మ్యాగజైన్ 2483వ సంచిక బ్యాక్ కవర్ పై ప్రభాస్ మెరిశారు. ఈ ఘనత సాధించిన మొట్టమొదటి భారతీయ నటుడిగా ఆయన రికార్డు సృష్టించడం విశేషం.

గతంలో 'RRR' సినిమా సృష్టించిన సంచలనంతో ఎన్టీఆర్ మరియు రామ్ చరణ్ కలిసి ఈ మ్యాగజైన్ కవర్ పై కనిపించారు. అయితే, ఒక భారతీయ నటుడు సోలోగా ఈ మ్యాగజైన్ కవర్ పై నిలవడం మాత్రం ప్రభాస్ తోనే మొదలైంది. ఇర్రెసిస్టబుల్ ఫీలింగ్స్ అనే థీమ్తో రూపొందిన ఈ సంచికలో ప్రభాస్ను రాయల్ ఆడియన్స్ గ్రావ్యూర్ అని అభివర్ణించారు. డిసెంబర్ 2025లో తన సినిమాల ప్రమోషన్ కోసం టోక్యో పర్యటించిన సమయంలో ప్రభాస్ ఈ ఫోటో షూట్ లో పాల్గొన్నారు. ఈ వార్త తెలియడంతో ప్రభాస్ అభిమానులు సోషల్ మీడియా వేదికగా తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.



## రజినీకాంత్-కమల్ హాసన్ షూటింగ్ స్టార్ట్..?




తమిళ సినిమాలోని లెజెండరీ యాక్టర్స్ రజినీకాంత్ మరియు కమల్ హాసన్ చాలా గ్యాప్ తర్వాత కలిసి నటిస్తుండటం ఇప్పుడు కోలీవుడ్లో హాట్ టాపిక్గా మారింది. 'జైలర్' చిత్ర డైరెక్టర్ నెల్సన్ దిలీప్కుమార్ ఈ సినిమాను డైరెక్ట్ చేయబోతున్నారు. అయితే, ఈ స్టార్ మల్టీస్టారర్ చిత్రానికి సంబంధించి ఓ క్రేజీ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ భారీ మల్టీస్టారర్ చిత్రం కోసం చెన్నైలోని ప్రసాద్ స్టూడియోలో ఓ భారీ సెట్ వేశారని.. ఒక చిన్న వీడియో షూటింగ్ శనివారం రోజు మొదలైందని కోలీవుడ్ వర్గాల సమాచారం. ప్రముఖ కెమెరామెన్ రాజీవ్ మీనన్ ఈ షూటింగ్ను హ్యాండిల్ చేస్తున్నారట. అందరినీ ఆశ్చర్యపరిచే విషయం ఏంటంటే.. ఈ వీడియోలో డైరెక్టర్ నెల్సన్ మరియు మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ ఇద్దరూ హీరోలకు మేకప్ వేసే వ్యక్తులుగా కనిపించబోతున్నారట.

చాలా ఏళ్ల తర్వాత ఈ ఇద్దరు సూపర్ స్టార్స్ కలిసి కనిపిస్తుండటంతో అభిమానులు పండగ చేసుకుంటున్నారు. రెడ్ జెయింట్ మూవీస్ మరియు రాజ్ కమల్ ఫిలమ్స్ కలిసి ఈ భారీ సినిమాను నిర్మిస్తున్నాయి.



## 'ఉస్తాద్ భగత్ సింగ్' సెకండ్ సాంగ్ అప్డేట్..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఉస్తాద్ భగత్ సింగ్' గురించి ఒక క్రేజీ అప్ డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమా నుండి సెకండ్ సింగిల్ సాంగ్ ను త్వరలో రిలీజ్ చేసేందుకు సిద్ధమవుతున్నారు మేకర్స్. అయితే, ఈ పాటలో వచ్చే "ఏ తరమైనా నీ తరమే.. మా గుండెలో నీ స్థానం సుస్థిరమే" అనే లిరిక్స్ పవన్ కళ్యాణ్ ఇమేజ్ ను, ఆయనకున్న మాస్ క్రేజ్ ను మరో స్థాయికి తీసుకెళ్లేలా ఉంటాయని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ పవర్ ఫుల్ లైన్స్ థియేటర్లలో ఫ్యాన్స్ కు పూనకాలు తెప్పించడం ఖాయమని, కళ్యాణ్ గారి 'ఆరా'ను ఈ పాట అద్భుతంగా ఎలివేట్ చేస్తుందని నెటిజన్లు పోస్టు పెడుతున్నారు. హరీష్ శంకర్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాపై ఈ లైన్స్ మరింత హైప్ను పెంచాయి. ఇక ఈ పాటతో పవన్ ఫ్యాన్స్ కు అదిరిపోయే ట్రీట్ ఖాయమని చిత్ర యూనిట్ చెబుతోంది.

ఇక ఈ సినిమాలో శ్రీలీల, రాశి ఖన్నా హీరోయిన్లుగా నటిస్తుండగా దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.

## నా శరీరంపై నెగెటివ్ కామెంట్స్.. అమ్మతో చెప్పుకుని..

బాలీవుడ్ నటుడు సంజయ్ కపూర్ కుమార్తె షనయా కపూర్ ఇండస్ట్రీలో అడుగుపెట్టినప్పటి నుంచి ట్రోలింగ్ బారిన పడుతూనే ఉంది. తన ఫేస్ కట్ సరిగా లేదని, దవడకు సర్జరీ చేయించుకోవాలని.. ఇలా చాలామంది నానామాటలు అన్నారు. కొన్నిసార్లు ఈ విమర్శల వల్ల బాధపడ్డప్పటికీ వీలైనన్ని సార్లు ఈ కామెంట్స్ పట్టించుకోకుండా తన పని తాను చేసుకుపోవడానికే ప్రయత్నిస్తున్నానంటోంది షనయా.

### పాజిటివ్ గా తీసుకుంటా..

జూమ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో షనయా కపూర్ మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో చాలారకాల కామెంట్లు వస్తుంటాయి. నా పని గురించి కావొచ్చు, లేదంటే నా డ్యాన్స్, యాక్టింగ్ ఎలా ఉందని చెప్తుంటారు. అయితే కొన్నిసార్లు కాస్త కఠినంగా చెప్పినప్పటికీ దాన్ని నేను పాజిటివ్ గానే తీసుకుంటాను. వాళ్ల అభిప్రాయాలు వింటాను. వాళ్ల విమర్శలు కొంత బాధపెట్టవచ్చేమో కానీ చాలా విషయాలు తెలియజేస్తాయి.

### వాటిని లెక్కచేయను

వాళ్లు ఏది కోరుకుంటున్నారో తెలుసుకునే కదా ముందడుగు వేయాలి. వాటిని పట్టించుకోకపోతే ఎలా? కానీ, నా లుక్స్ గురించి, ఫేస్ గురించి, శరీర సౌష్ఠవం గురించి కామెంట్స్ చేస్తే మాత్రం లెక్కచేయను. వాటిని లైట్ తీసుకుంటాను. ఈ ట్రోలింగ్ వల్ల కొన్నిసార్లు బాధనిపిస్తుంది. అప్పుడు అమ్మ(నటి మహీప్ కపూర్)తో నా బాధ చెప్పుకుంటాను. ఎందుకంటే తనే నా బెస్ట్ ఫ్రెండ్ అని చెప్పుకొచ్చింది.

## అనుదీప్ మార్క్ ఎంటర్టైనర్‌గా 'ఫంకీ' ట్రీట్



మన టాలీవుడ్ యువ హీరో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా కయాదు లోహర్ హీరోయిన్ గా దర్శకుడు అనుదీప్ కే వి తెరకెక్కించిన లేటెస్ట్ చిత్రమే ఫంకీ. మంచి కామెడీ ఎంటర్టైనర్ గా ప్రామిస్ చేస్తూ వచ్చిన ఈ ట్రైలర్ నుంచి ఫైనల్ గా ట్రైలర్ కట్ ఇప్పుడు బయటకి వచ్చింది. మరి ఈ ట్రైలర్ మాత్రం మంచి ఫన్నీగా అనుదీప్ మార్క్ ఎంటర్టైనర్ గా అనిపిస్తుంది.

హాస్పిటల్ లో సర్జరీ డైలాగ్ తోనే అనుదీప్ తన మార్కు స్మూత్ కామెడీ స్టార్ట్ చేసాడు. అక్కడ నుంచి నాన్ స్టాప్ ఫన్ తో ఈ ట్రైలర్ బాగా సాగింది. ఇక ఒక యువ దర్శకుడుగా విశ్వక్ సేన్ తన హీరోయిన్ గా కయాదు తమ రోల్స్ లో అనుదీప్ పాత్రల బాడీ లాంగ్వేజ్ తో కనిపిస్తున్నారు. ఇక ఇందులో భీమ్స్ స్కోర్ కూడా సినిమాలో ఫన్ టోన్ ని మ్యాచ్ చేస్తూ వినిపిస్తోంది.

మొత్తానికి అయితే ఈ రానున్న వారంలో మంచి ఫన్ ఎంటర్టైన్మెంట్ ని ఫంకీ ప్రామిస్ చేస్తుంది. సో ఈ సినిమాతో కూడా మరో ఎంటర్టైనర్ ని అందించి వరుసగా సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ వారు అనగనగా ఒక రాజు సక్సెస్ తర్వాత సక్సెస్ స్ట్రీక్ ని కొనసాగిస్తారో లేదో చూడాలి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No:19, IDA Balanagar, Medchal-Malkajgiri Dist, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.